శ్రీ పి. గున్నయ్య :— అధ్యక్షా, ఇప్పుడు rifle training జరుగుతున్నది. శాసన సభ్యులు మన మాతృ దేశ రక్షణ కొరకు ఈ rifle training నేర్చుకోవాలని చాలా ఉత్సాహంతో వున్నారు. నిన్న నేను సర్వేశ్వరరావుగారు, చంద్రచూడామణిదేవు అక్కడికి వెళ్ళి admit అయినాము - నిన్న అక్కడికి మేము వెళ్లేదానికి రు. 1-8-0 ; చ్చేదానికి రు. 1-8-0 ఖర్చు అయింది. టాక్సీ కొరకు ఇంత ఖర్చుపెట్టుకొని మేము వెళ్ళలేము. అందువల్ల శాసన సభ్యులు ఈ rifle training నేర్చుకోడానికిగాను, అక్కడికి పోవడానికి 3 గంటలకు ఒక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. ఎందుకంటె ఈ rifle training శాసనసభ్యులందరు నేర్చుకొంటె, రాష్ట్రములో ఉండె 4 కోట్ల జనము నేర్చుకొన్నట్లు అవుతుంది, అధ్యక్షా, అందుచేత ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు మా అందరికి తోడ్పడుతారని తమరు ఆదేశము ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ టి. కె. ఆర్. శర్మ :— నిన్న irrigation మంత్రిగారు చెప్పుతూ అక్కడ నుంచి మనకు రాగలిగినటువంటి నీరు కూడా రాలేనటువంటి పరిస్థితిలో ఉండిపోతుంది అనేటటువంటి ఒక అనుమానం చెప్పారు, ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చెప్పిన statement ఈ ఒప్పందం విషయం అట్లా ఉంచి, వాళ్ళు మనకు నీళ్ళు ఇవ్వలేనటువంటి పరిస్థితిలో ఉండిపోతారేమో అనేటటువంటి అనుమానం ఒకటి చెప్పారు. ఆ పరిస్థితి ఏర్పడినట్లయితే, మనకు నీళ్ళురావు, మనము ఏమో electricity కి ఇచ్చుకొనేటటువంటి పరిస్థితి, అవసరము ఏర్పడుతుంది. దాని విషయంగా ముఖ్యమంత్రిగారు ఆలోచన చేశారా. ఇప్పుడు ఈ విషయం చర్చించేటటువంటి సందర్భంలో దీనియొక్క clarification కూడా తెలిసినదాండి.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— అది నేను వారితో మాట్లాడుతాను. వారు ఏమి చెప్పారో ఏమో, మామూలుగా ఉంటె two lakhs of acres కు సరిపోతుంది తుంగభద్ర నీరు ఇప్పుడు వరాలు లేనందున water level తక్కువగా ఉన్న సందర్భములో ఇప్పుడు అది లక్ష ఎకరాలకు వస్తుందని అనుకొంటున్నాము కాబట్టి వారు ఆ సందర్భంలో చెప్పారో, ఇంకా మరీ తగ్గిపోతె, ఇంకా తగ్గిపోతుందేమోనని చెప్పారేమోగానివ్వండి, అసలు agreement కు సంబంధించి వంతవరకు, అది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—దీనికి మనం ఎంత డబ్బు ఇస్తున్నాము? డబ్బు ఇస్తున్నారా లేక పవర్ ఇవ్వడంతో సరిపోతుందా?—ఆ అగ్రిమెంటుక్రింద.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— మనం పవర్ ఇస్తాము. 25. M. W. Power కమలాపురం నుంచి మనం ఇస్తాము వారు మనకు ఉచితంగా హిందూపూర్ సైడ్ నుంచి 10. M. W. Power ఇస్తారు. Net 15 M. W. మనకు నష్టం. It may cost about thre to four lakhs of rupees.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ప్రతి సంవత్సరంవలె రెండు లక్షల ఎకరాలకు వస్తుందికదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — నాగార్జున సాగర్‌లో మనం impound చేసే నీరు 2 లక్షల ఎకరాలకు వస్తుంది. తుంగభద్ర నుంచి వచ్చే నీరు సెప్టెంబరు, అక్టోబరు నెలలలో—రెండు లక్షల ఎకరాలకు సరిపోతుందని అంచనా. కాని మనం నాగార్జున సాగర్‌లో impound చేసేనీరు 1 లక్ష ఎకరాలకంటే సరిపోక పోవచ్చు. అట్లాగే తుంగభద్ర నీరు తక్కువగాఉంది కాబట్టి అది 1 లక్ష ఎకరాలకు- ఈ రెండూ కలసి రెండు లక్షల ఎకరాలకంటే మనకు దొరకక పోవచ్చును— కృష్ణా డెల్టాలో సెకండ్ క్రాప్‌కు.

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:—నేను ప్రివిలేజిమోషన్ 19 వ తేదీన ఇచ్చాను. అయిదురోజులు అయినది ఎప్పుడువస్తుంది?

మిస్టర్ స్పీకర్ .— నావద్దకు ఇంకా రాలేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .— నేనుకూడ ఇచ్చాను—18 వ తేదీన.

Mr Speaker ,— There is no delay on my part I wanted to see the file I will pass orders as soon as it comes to me There is no delay on my part. Whatever paper that comes to me, the same day I will dispose it of,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — కొన్ని ముఖ్యమైనవి ఉంటాయి— ప్రివిలేజిమోషన్, అడ్జర్న్‌మెంట్ మోషన్ వంటివి-అవి వెంటనేరావాలి.

Mr. Speaker — The office might be examining it As soon as they examine it, they will put it for my orders. Short notice question, privilege motions, adjournment motions,- the very day they will put up only in regard to other things, they may take about 3 or 4 days time.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — నేను 18 వ తేదీన ప్రివిలేజిమోషన్ ఇచ్చాను.

శ్రీ వంకా సత్యనారాయణ ·— మేము ఒక అడ్జరన్‌మెంట్ మోషన్ ఇచ్చాము—లేవీ విధింపుగురించి.

Mr. Speaker .—I have passed orders, saying that I would hear the Members in the House and the concerned Minister and decide he matter I think that would be coming up tomorrow or so. I think t is about levy of paddy. It is coming up tomorrow.

శ్రీ ఎన్. ప్రసాదరావు :— స్టేటులో ధరలు పెరుగుతున్న దానిమీద ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను 20 వ తేదినుంచి drought conditions మీద జరిగే చర్చలో ఇది చర్చించవచ్చునుగదా అనవచ్చును. కాని ఇది వేరుగా దానితో సంబంధంలేదు. పత్రికలలో వచ్చే వార్తలనుబట్టి ఇప్పటికే 10, 12, పాయింట్సు ప్రతిదానికి కాస్ట్ పెరిగిపోతోందికాబట్టి ఇది ప్రత్యేకంగా చర్చించుటకు two hours discussion, allowచేయాలి.

Mr. Speaker.— I have disallowed it. There is going to be discussion on the drought conditions. He can bring it to the notice of the Government then.

శ్రీ ఎస్. ప్రసాదరావు — Half-hour discussion అయినా allow చేయండి.

Mr. Speaker: – I am sorry I have disallowed not only yours but also of Dr. Chalapathi Rao's. It is not a new thing; it is a continuous process: it is going on for the last 10 or 15 years. There is a steady increase in prices. It is not as though in one day prices have shot up. He can discuss it and express his views in the discussion on the drought conditions.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి:— నల్లగొండ జిల్లాలో కరువు పరిస్థితుల గురించి 74 క్రింద నోటీసు ఇచ్చారు. అనావృష్టి, కరువు పరిస్థితుల మీద డిస్కషన్ జరుగుతుందని, అప్పుడు raise చేయవచ్చునని తెలిపారు. ఆ డిస్కషన్ జరిగి నప్పుడు దానికి జవాబు ఇచ్చే మంత్రిగారు ప్రతి జిల్లాను గురించి మేము చెప్పిన విషయాలను సమాధానం చెప్పడం కష్టమవుతుంది. కరువు కాటకాలు, ఆకలి చావులు—ఇటువంటి తీవ్ర పరిస్థితులు 20 జిల్లాలకు సంబంధించి మేము చెప్పిన వాటికి వారు జిల్లావారీగా వివరాలతో చెప్పడం సాధ్యంకాదు. అందువల్ల కరువు పరిస్థితులకు సంబంధించి రూలు 74 క్రింద నోటీసు ఇచ్చినది అంగీకరించాలి.

మిస్టర్ స్పీకర్ — ఆ డిస్కషన్‌లో దానిని గురించి మాట్లాడండి, సమాధానం వచ్చేట్లు చూస్తాను.

## CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE.

*Re:* Retrenchment of employees working in the Textile Mills due to their closure.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్రంలో ఉండే textile industry లో అక్కమాంబ టెక్స్‌టైల్స్‌లో 500 మందిని ఉద్యోగంలోనుంచి తీసేశారు, 100 మందికి నోటీసు ఇచ్చారు. ఆదోని టెక్స్‌టైల్స్ రెండు మాసాలు జీతాలు ఎగగొట్టి ఆ నూలు అమ్ముకొని వారు ఎక్కడికో పరారిఅయి నారు. కోమలతా టెక్స్‌టైల్సులో నిన్న డైరెక్టర్సు బోర్డు మీటింగు అయిన దని ఫోన్ వార్త తెలిసింది closure కోసం, lay off కోసం ప్రయత్నిస్తూ డెసిషన్ తీసుకొన్నారని తెలిసింది. అదేవిధంగా ఇతర ఇండస్ట్రీస్ కూడ crises లో ఉన్నవి. Fertilizer factory-Parry company, lay off రెండు మాసాలు రెండుసార్లు continue చేశారు. రెండోసారి lay off, continue చేస్తున్నారు. జయరాం డాబ్ అండ్ సన్సు నెలపది రోజులు closure లో ఉంది. Labour Advisory Board సమా

వేళ మై Closure విషయమై central Tripartrite Conference decision reiterate చేసిన తరువాత 10 రోజులకు ఇది క్లోజరా? విజయ ట్రేడర్స్—వాటర్ మీటర్స్ ఫాక్టరీ హైదరాబాదులో foreign col'abration తో నెలకొల్పినది. ఇక్కడ మూసివేసి నెల్లూరులో తెరిచారు ఇదివరకు నెల్లూరులో మూసివేసి ఇక్కడ తెరిచారు. ఎక్కడైనా కార్మికులు డిమాండ్సు పెట్టితే ఇక్కడ మూసి ఇంకొకచోట ఫాక్టరీ తెరవడం—ఇలా చేస్తున్నారు. ఈ క్రైసెస్ వచ్చినప్పుడు ఏమిచేయాలో ప్రభుత్వం కూడ భాద్యత వహించి ఆలోచించాలి. Raw material position సరిగా లేదని అంటున్నారు కాటన్‌కు సెంట్రల్ గవర్నమెంటు సీలింగ్ ప్రైసెస్ నిర్ణయించింది కాబట్టి ఆ ప్రైసెస్‌కు దొరకడంలేదని ఎక్కువ పెట్టి కొనాలంటే చిక్కుగా ఉందని అంటున్నారు. ఇక వచ్చే సంవత్సరం ఈ అనావృష్టివల్ల అసలు (crop) పంటే వుండదని, మూసేస్తామని అట్లా చెబుతారు. యారన్ బేల్సు పడివుంటున్నాయి, మార్కెటు లేదు అంటారు. ఇప్పుడు ప్రస్తుతం హంగరీ Low count yarn కొనే అగ్రిమెంటు అయి అది డిస్పాచ్ అవుతోంది. కాని ఇటువంటి సాకులు చెప్పి మిల్సు క్లోజ్ చేస్తున్నారు. Parry Company F rtilizer Factory లో సల్ఫర్ లేదనే చెబుతున్నారు. కాని రాణీ పేటలో అది Sulphuric acid గా తయారుచేసి అమ్ముకొంటున్నారు. దానిని ఇక్కడకు divert చేయవచ్చునుగదా? U A. R. (Egypt) నుంచి 2 లక్షల టన్నులు rockphosphate దిగుమతికి అగ్రిమెంటు జరిగినట్లున్నది. ఇదివరకు మొరాకో ట్యునీసియాలతో అగ్రిమెంటు జరిగినట్లున్నది. ఒక ప్రక్కన production పెరగాలంటూ ఇలాంటి చిక్కులు తెచ్చిపెట్టుతున్నారు. ఈ మధ్య 20 % electricity cut అని కొన్ని మూసివేయడానికి ప్రయత్నంచేస్తున్నారు. ఇతర ఇబ్బందులు కూడ చెబుతున్నారు. కాటన్ మార్కెట్ లేదని అంటున్నారు. ఈ పరిస్థితులలో Tripartite meeting పిలిచారు. Discussion జరిగింది. అన్ని విషయాలు వారి దృష్టికి వచ్చాయి. ప్రభుత్వం దీనిని గురించి భాద్యతవహించి వ్యవహరించి కొన్ని steps వెంటనే తీసుకోవాలి.

( Sri P. V Sivaiah in the Chair )

దానికి వెంటనే Industrial Relations Committee వేస్తామని ప్రభుత్వంతో సంప్రదించకుండ, వారికి తెలియజేయకుండ closures చేయకూడదని lay offs యివ్వకూడదని చేస్తామన్నారు. కాని ఇక్కడ నుంచి instructions పోయినా స్టాట్యూటరీ బైండింగ్ కాదు కాబట్టి వారు ఏదైనా చేయవచ్చును—ఇట్లాంటి చిక్కులు ఉన్నాయి. మరొకటున్నది. లేబరు డిపార్టుమెంటుకు అవసరమైన information వారి దగ్గర వుండదు. Raw material position, foreign-exchange, imports విషయం ఇక్కడ information ఉండదు. Rock phosphate, Sulphur వాటి సంగతి తెలుసుకోవాలంటే Industries Department, సెంటర్‌తో కరెస్పాండెన్స్ చేయాలి. క్రైసెస్‌లో ఉన్న ఇండస్ట్రీస్‌కులోన్స్ ఇవ్వాలి, ఇతర

సౌకర్యాలు ఇచ్చి తోడ్పడడానికి Industries department కు సంబంధం ఉంటుంది, Finance department కు సంబంధం ఉంటుంది. ఇల్లాంటి విషయాల గురించి త్రైపార్టైట్ మీటింగులో జరిగిన యూనానిమస్ డిసిషన్—కేబినెట్ నుంచి మినిస్టీరియల్ సబ్ కమిటీ వేస్తే ఇలాంటి పరిస్థితుల నుంచి బయటపడేందుకు ఈ కొన్ని స్టెప్స్ తీసుకొనుటకు అవకాశం ఉంటుందని డెసిషన్ ఇవ్వడం జరిగింది. నిరుద్యోగం పెరగడం, ప్రొడక్షన్ తగ్గడం, చాల essential commodities అయిన fertilizers దెబ్బతినడం జరుగుతోంది కాబట్టి చాల un-rest పెరుగుతోంది. ఇలాంటి Closures lay offs జరుగుతున్నవి. డిమాండ్సు పెట్టడానికి కూడ కార్మికులకు ఇబ్బంది కలుగుతోంది. మద్రాసులోని same unit, same concern యిచ్చిన D.A. యివ్వమని అడిగితే refuse చేస్తూ అది కారణంగా పెట్టి close చేస్తామని బెదిరిస్తూ అదిరిస్తూ మేనేజిమెంట్ వారు ప్రయత్నం చేయడానికి అవకాశం కలుగుతోంది. ఈ emergency powers D I.R. ఇవన్నీ కార్మికులు, సామాన్య ప్రజలమీద ప్రయోగించకుండ ఆ విధంగా closures చేయకుండా ఉండేందుకు ప్రయోగించి ఆ industries సక్రమంగా నడిపించాలి ; అవసరమైతే ప్రభుత్వమే తీసుకొని నడిపించాలి. కేరళలో శ్రీరాం టెక్స్టయిల్ మిల్స్ మూసి వేస్తే ప్రభుత్వం తీసుకొనినడిపింది. లాభసాటిగా నడిపింది. కాబట్టి అవసరమయితే వాటిని స్టేట్ గవర్నమెంటు తీసుకొనినడపటానికి సిద్ధపడాలి. ఆదోని లాంటి విషయంలో స్టేట్ ఇంటర్ వీన్ కాకపోతే, యీ క్రయిసిస్ నుండి మనం బయట పడలేము. దానినుండి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే ఇంటర్ మినిస్టీరియల్ కమిటీ ఏర్పాటుచేయటానికి కేబినెట్ డెసిషన్ తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు ఆ డెసిషన్ తీసుకోవాలి. ఇండస్ట్రియల్ ఎఫిలియేషన్ కమిటీని త్వరగా ఏర్పాటుచేసి, దానికి తగినటువంటి పవర్స్ యిచ్చి ఆ రకంగా ఇంటర్ వీన్ కావటానికి ప్రయత్నంచేయాలని కోరుతున్నాను. ఈ క్రయిసెస్ నుండి బయటపడ టానికి వెంటనే స్టెప్స్ తీసుకోవాలి. ఎక్కడా క్లోజర్స్, లాప్స్ జరగకూడదు అని వెంటనే ఇన్ స్ట్రక్షన్స్ పంపించాలి. ప్రభుత్వం వెంటనే అలాంటి విషయాలలో జోక్యం కలిగించుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

కార్మిక శాఖామంత్రి (శ్రీ బి. వి. గురుమూర్తి) :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కొన్ని పరిశ్రమలలో పారిశ్రామిక అశాంతి- అత్యవసర పరిస్థితుల కారణంగా నేమి, ఇతర కారణాలవల్ల నేమి జరిగినమాట నిజము. అది దృష్టిలో ఉంచుకొని ఏ యూనిట్ లో ఏ ఇబ్బంది ఏ కారణంవల్ల అటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయో తెలుసుకొనటానికి యీ మధ్య ఒక ట్రయిపార్టైట్ కాన్ఫరెన్స్ జరపటం జరిగింది. అందులో చాలామంది- సభ్యులు ప్రాతినిధ్యం వహించి వారికి సంబంధించిన కష్టనిష్ఠూరాలు [illegible] వర్ణించుకోవటం జరిగినది. వారు చెప్పినట్లుగా తీవ్రంగా [illegible] ఆలోచించటం జరిగింది. వారు కొన్ని స్పెసిఫిక్ కేసెస్ గురించి చెప్పారు. అక్కడకూడా టెక్స్టయిల్స్ గురించి చెప్పారు. దానికి మేము లే ఆఫ్ మొట్టమొదట చేసిన తర్వాత, [illegible]

ఆ స్టాక్ ఏదైతే ఎక్యూమలేట్ అయినదో అదంతా క్లియర్ అయ్యే పొజిషన్‌కు ప్రయత్నంచేయాలి, ఏదైనా రిట్రెంచ్‌మెంట్ గురించి తర్వాత ఆలోచించాలి కాని మొదటే రిట్రెంచ్‌మెంట్ చేయకూడదు అనే సలహా కమీషనర్ ఇస్తే, ఆ సలహా పాటించలేదు. రెట్రెంచ్‌మెంట్ జరిగింది 522 మందిని రెట్రెంచ్ చేయటం జరిగింది. అది న్యాయంకాదనిచెబితే వినకపోవటంవల్ల అది జస్టిఫైడా, కాడా అన్న ఇష్యూలను లేబర్ ట్రిబ్యునల్‌కు రిఫర్‌చేయటం జరిగింది. అదే విధంగా ఆదోని టెక్స్‌టయిల్స్‌లో ఉంది. కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనేకాదు, మొత్తం దేశంలోనే యీ టెక్స్‌టైయిల్ ఇండస్ట్రీ క్రయిసెస్‌లో ఉన్నదనే విషయం మనం పత్రికలలో చదువుతున్నాము, బొంబాయిలో, అహమ్మదాబాద్‌లో— టెక్స్‌టయిల్ ఇండస్ట్రీస్ ఉన్నచోట్ల అనేక కారణాలవల్ల అట్టి పరిస్థితిలు ఉన్నవి. దానికి కారణాలు ప్రతివారు ఒక్కొక్క తీరుగాచెప్పారు. ఆ కారణాలు ఏమైనప్పటికీ క్రయిసెస్ ఏర్పండింది అన్నది ఒప్పుకోకతప్పదు. వారు ఆదోని టెక్స్‌టయిల్స్‌గురించి చెప్పారు. సామాన్యంగా సొసైటీని ఎకనమికల్‌గా, ఇండస్ట్రియల్‌గా లిఫ్ట్‌చేయాలి అని బాధ్యతాయుతంగా వ్యవహరించే ఎంటర్‌ప్రినోర్స్ ఉన్నట్లయితే కొంతవరకు ఇబ్బంది జరగకపోయేదేమో. కాని అటువంటి బాధ్యతకలిగిన వ్యక్తి ఆదోని కాటన్‌మిల్స్‌లో లేరు. ఇంకా ఏవో గందరగోళాలుచేశారనిచెప్పారు. నేనుకూడ పేపర్లోచదివాను. కాని, వారిని ఇది ఎందుకు ఆపివేశారని అడిగితే కారణం చెప్పకుండా రెండు నెలల జీతం ఇవ్వలేదు. ఆ జీతాలు ఇవ్వాలి, ఇవ్వకపోతే సత్వర చర్యలు తీసుకోబడతాయి అని చెబితే వారికి 10 రోజులలోగా జీతాలు ఇస్తామని అన్నారు. వారు వారి మాట నిలబెట్టుకోకపోతే, పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్టు క్రింద ఇతరత్రా చట్టరీత్యా వారిపైన వత్తిడి తీసుకువచ్చి వారికి జీతభత్యాలు ఇప్పించటానికి - ప్రభుత్వ ఇండస్ట్రియల్ రిలేషన్‌కు సంబంధించినంతవరకు, నా డిపార్టుమెంటుకు సంబంధించినంతవరకు — తప్పనిసరిగా చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను. హేమలతా టెక్స్‌టయిల్స్ గురించి వారు చెప్పారు. హేమలతా టెక్స్‌టయిల్స్ గురించి భోగట్టా ఇంతవరకు మా దగ్గరకు రాలేదు. ఇండస్ట్రియల్ రిలేషన్‌కు, ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్‌కు సంబంధించినటువంటి వ్యవహారం ఏదైనా వుంటే నా మినిస్ట్రీకి వస్తుంది. అప్పుడు నేను ప్రత్యేకంగా చెప్పటానికి వీలుంటుంది. ఇతర కారణాలవల్ల ఏమైనా ఆగితే, దానికి నేనుమాత్రం సమాధానం వ్యక్తిగతంగా ఇవ్వటానికి వీలులేదు పారీ కంపెనీ గురించి వారు చెప్పారు. అక్కడ రాక్‌ఫాస్పేట్, సల్ఫర్ లేకపోవటంవల్ల, ఇంపోర్ట్ కాకపోవటంవల్ల, తక్కువ రావటంచేత, అదికూడ పార్షియల్‌గా క్లోజ్ చేసిన మాట వారు అన్నారు. అది నిజమే. ఇప్పుడే వారు చెప్పారు. ఇప్పుడు యు. ఎ. ఆర్. నుండి కొంత వస్తుంది, సల్‌ఫ్యూరిక్ యాసిడ్‌ను కూడ కొంత కన్‌వర్ట్ చేసుకొనే ప్రాసెస్ ఏదైనా ఎడాప్ట్ చేసుకొంటే, సల్ఫర్ ప్రాబ్లమ్ తీరుతుంది అన్నారు అయితే అది సెంట్రల్ గవర్న మెంట్‌కు ఎంత వస్తుందో, స్టేటు గవర్నమెంటుకు ఎంత

వస్తుందో తెలియకుండా వెంటనే మీకు వస్తుందని అన్న హామీ లేబర్ డిపార్ట్‌మెంట్ ఇవ్వటానికి సాధ్యంకాదు. ప్యారీ కంపెనీ పెద్దది అటువంటి ఏర్పాట్లు రా మెటీరియల్ వచ్చినట్లయితే వారు సబ్‌స్టిట్యూట్స్ కూడ ఆలోచిస్తారు. అది లేకపోయినా - ఇంపోర్ట్స్ వచ్చినట్లయితే ప్యారీ కంపెనీవారు మేము వెంటనే ప్రారంభిస్తామని ఫుల్‌షిఫ్ట్స్ నడుపుతామని వారు హామీ ఇచ్చారు. జయరామ్‌దాస్ అండ్ సన్స్ గురించి వారు చెప్పారు. అది చాలా చిన్న ఇండస్ట్రీ అనుకొంటాను. దానిని గురించిన ఫిగర్స్ ప్రస్తుతం నా దగ్గర లేదు. విజయ ట్రేడర్స్ గురించి చెబితే—నేను పిలిపించి అడిగాను. వారు చెప్పింది ఏమిటంటే- ఫారెన్ కొలాబరేటర్స్ జపనీస్‌వారు ఉన్నారు కాపర్, నాన్‌ఫరస్ మెటల్స్ రా మెటీరియల్ ఇచ్చే బాధ్యత వారిపైన వుంది. అంతేకాకుండా కంపరెన్స్ కూడ వారు సప్లయి చేస్తారు, అయితే ఇప్పుడు ఇండియా - పాకిస్తాన్ మధ్య వచ్చిన తగాదావల్ల వారుకూడా కొంత ఆపివేయటం జరిగింది. రా మెటీరియల్ స్కేర్‌సిటీవల్ల మేము దానిని మూసివేస్తామని అన్నారు. అయితే శ్రీ కృష్ణగారు దానిని నెల్లూరుకు ట్రాన్స్‌ఫర్ చేసి అక్కడ ఏదో చేయాలనే ఉద్దేశ్యం ఉన్నదని అన్నారు అయితే, ఆ ఇన్‌ఫర్మేషన్ నాదగ్గరలేదు. కేవలం రామెటీరియల్ స్కేర్‌సిటీవల్ల మేము యీ క్లోజర్ చేయవలసివచ్చిందని వారు అన్నారు. ఒక విధమైన అలజడి కొన్ని యూనిట్స్‌లో ఉన్నదన్నమాట ఒప్పుకోవలసివస్తుంది. అది రామెటీరియల్ షార్టేజ్‌వల్ల కావచ్చును, పవర్ షార్టేజ్‌వల్ల కావచ్చును. సిర్‌సిల్కుకు సంబంధించి అక్కడ ఒక ప్రాబ్లమ్ ప్రత్యేకంగా వుంది. 6 వేలమంది కార్మికులు అక్కడ పనిచేస్తున్నారు. ఆ పరిశ్రమలో ఇన్‌సిడెన్స్ ఆఫ్ టాక్స్ వల్లకూడ—4% పర్సెంట్ వేరే విస్కోస్ ప్రాసెస్‌తో తయారయ్యే రెయాన్ ఇండస్ట్రీకి ఉంటే, ఎసిటేట్ ప్రాసెస్‌తో తయారయ్యే ఇండస్ట్రీకి రెండున్నర పర్సెంట్ వుంది. ఒకటిన్నర పర్సెంట్ డిస్పారిటీవల్ల వారు, మేము అమ్మలేకుండావున్నాము. మా పరిశ్రమ కూడా కొన్ని రోజులలో క్రయిసెస్‌కు రావచ్చును అని చెప్పారు. ఆ ఇన్‌సిడెన్స్ ఆఫ్ టాక్స్ ఎట్లా చేయాలో ముఖ్యమంత్రిగారికి చెప్పాను పరిశ్రమల మంత్రిగారికి ఇదివరకు వ్రాయటం జరిగింది. ఆ ఎనామలీ తొలగిస్తే, కొంతవరకు అక్కడ బాగానే వుండవచ్చును. ఇవన్నీ మనం సమగ్రంగా ఆలోచించినప్పుడు—యీ రిట్రెంచ్‌మెంట్‌గాని, లేఆఫ్‌గాని కేవలం ఇండస్ట్రియల్ రిలేషన్‌కు సంబంధించిన విషయం కాదు. దీనికి ఇతర కారణాలు కూడ వున్నవి. నేను ఆ కారణాలన్నీ సవిస్తరంగా మనవిచేశాను. మొన్న కాన్‌ఫరెన్స్‌లో తీర్మానించిన ప్రకారంగా ఒక ఇంటర్ మినిస్టీరియల్ కమిటీని సెంటర్ మొన్న తలపెట్టి, వారుకూడ ఒకటి వేయాలని అనుకొంటున్నారు. రాష్ట్రంలోకూడా అటువంటిది ఒకటి స్టేటులెవెల్‌లో కమిటీ ఒకటి, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు, పి. డబ్ల్యు. డి., లేబర్ డిపార్టుమెంటు—వీటి మధ్య కో ఆర్డినేషన్‌కు, ఈ మూడు నాలుగు పరిశ్రమలకు

సంబంధించినవారిని కలిపివేయాలని ఒక సిఫారు్స ఆ కాన్‌ఫరెన్స్ చేసింది నేను దానిపైన ఆ ఫైలు పంపటానికి ప్రయత్నం చేస్తున్నాను. ఆల్ ఇండియా సెటప్ ఎట్లా వుంటుంది, మినిస్టర్సుతో కూడుకొన్నటువంటి కమిటీ వేస్తారా ? లేదా, ఆఫీసర్సుతో కూడుకొన్న కమిటీ వేస్తారా? అన్నది మేము చూస్తున్నాము. అది కాగానే అటువంటి ఇంటర్ మినిస్టీరియల్ కమిటీని స్టేటు లెవెల్‌లో వేయడానికి వీలుంటుందనే సూచన ప్రభుత్వ పరిశీలనలో వుంది. అది వస్తే బహుశః ఈ coordinated effort వల్ల కొంతవరకైనా కష్టాలు దూరం కావచ్చు ఈ అశాంతి కుడ పరిశ్రమలలో కొంతవరకు దూరం కావచ్చుననే ఆశ ప్రభుత్వానికి ఉన్నది. ఏది ఎట్లా అయినప్పటికి సత్వరంగానే move అయినది. ఏ State లో కూడ, All India level అయిన తరువాత యిటువంటి Tripartite conference పిలవబడలేదు. మన రాష్ట్రంలో మాత్రం వెంబడే పిలవబడ్డది. అందరు సహకరించారు. Unanimous decisions తీసుకున్నారు. వాటిని implement చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తామని మాత్రం నేను మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—Inter-Ministerial committee కి, ఆ level తగ్గించి officers level అన్నారు. ఇట్లాంటి problems deal చేయాలంటే అది చాలదు. కాబట్టి అది అసలు ఆలోచనలో లేకుండా Inter Ministerial committee నే వేయడం మంచిది. అది ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. మొత్తం Cabinet ఆలోచించాలని నేను కోరుతున్నాను.

శ్రీ బి. వి. గురుమూర్తి :—వారి సలహాను కూడ దృష్టిలో పెట్టుకుంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ :—తణుకు అక్కమాంబ textile factory లో retrenchment గురించి ప్రభుత్వము యిచ్చిన సలహాను management నిరాకరించిందని స్పష్టంగా చెప్పారు. మీరు యిచ్చిన సలహాను ఆ management నిరాకరించినప్పుడు, అక్కడ నిరుద్యోగ సమస్య create చేయడమే కాకుండా production కు కూడ దెబ్బ కొట్టే సందర్భములో మన చేతులలో D. I. R. ఉన్నదిగదా ? ఆ D. I. R ను మీరు వారి మీద ఎందుకు ప్రయోగించలేక పోయారు ? ప్రయోగించడానికి మీకు ఉన్న యిబ్బంది ఏమిటి ? వారు మీ పక్షంలో మెంబర్లు కాబట్టి దానిని గురించి వెనకముందు ఆడుతున్నారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—పక్షాలు ఏమి యిందులో లేవు అందరికంటె ఎక్కువ తీవ్రంగా మేము కూడ ఆలోచిస్తాము. నిరుద్యోగము రావాలి [illegible]ట మాకు కూడ లేదు. కాబట్టే అటువంటి సలహాను యిచ్చాము. [illegible] చేయవద్దు. Lay off ను మొట్టమొదట 45 రోజులు చేసిన తరువాత posi[illegible] తరువాత retrench చేయాలి అనే సలహా యిచ్చినాళ, మా పక్ష [illegible] కనుక వారిని మేము మినహాయిస్తున్నాము అనే[illegible]

ఆలోచన ప్రభుత్వానికి లేదు. అదికూడ వెంటనే reference for adjudication justified అవునా కాదా అనే విషయంకూడ చేసినాము మనం మేము ఏమి పక్షపాతవైఖరి వహించలేదు అని మనవి చేస్తున్నాను. Stocks accumulate అయినాయి అని వారు చెపుతున్నారు. Production అన్నది అంటే ఉన్న stocks నే మేము అమ్మలేకుండా ఉన్నాము, liquid acids మా దగ్గరలేవు కనుక మేము చేయలేము అని వారు చెపితే మరి యింక production అనే మాట కాకుండా కనిష్టము retrenchment కాకుండా lay off అయినా ఒప్పుకోకుంటే ఒప్పుకోలేని పరిస్థితి ఉన్నది. అంతకంటె ఎక్కువ క్రొత్త information ఏమిలేదు అని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :— నేను వెంటనే కాటన్ మిల్స్ గురించి Rule 74 క్రింద adjournment motion యిస్తే disallow చేసినారు. అక్కడ 6, 7 వందలమంది workers ఉన్నారు. వెంటనే రెండు మాసాలనుంచి wages యివ్వకుండా close చేసినారు. పనిలేకపోవడము ఒకటి, రెండవది రెండు మూడు మాసముల నుంచి wages యివ్వకపోవడము. మూడవది అతను మూడు లక్షల రూపాయల విలువగల cotton ను Central Bank వారికి mortgage చేసి వాళ్ళకు తెలియకుండానే దొంగతనంగా దానిని అమ్ముకుంటూ ఉంటే అతను పట్టుబడడం జరిగింది. ఈ పరిస్థితులలో అక్కడ fast కూడ workers చేస్తున్నారు. ఇది చాల తక్షణ సమస్య. వాళ్ళకు wages ఏదో Minimum Wages Act అంటున్నారు. అసలు ఆస్తి మిగిలితేగదా minimum wages వారికి యిచ్చేది? అదంతా అమ్ముకొని వాడు పత్తాలేకుండా వెళ్ళిపోయే పరిస్థితులలో ఉన్నప్పుడు Minimum Wages Act ఏ విధంగా అమలు జరిపి వాడికి యిప్పించగలమో అర్థంకావడంలేదు అందువల్ల తక్షణమైన చర్యలు వెంటనేమీద తీసుకొని వెంటనే ఆ factory ని ప్రభుత్వము స్వాధీనము చేసుకొని నడపడానికి ఏమి యిబ్బందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఇబ్బందులు ఉంటాయిగాని ఇటువంటివి చాల అరుదుగా ఉంటాయి. ఈ అరుదు అయినటువంటి యిబ్బందులను కూడ మనం పరిష్కరించకపోతే పారిశ్రామిక శాంతి ఏమిటో నాకు అర్థం కావడము లేదు. Emergency ఉత్పత్తి ఏమిటో అర్థంకావడంలేదు.

శ్రీ బి. వి. గురుమూర్తి :— Adoni Cotton Mills యొక్క పరిస్థితులు చాల విపరీతంగా ఉన్నాయి. వారే చెప్పారు. నాకంటె ఎక్కువ వారికి తెలును. Central Bank లో పెట్టారు, మరి ఏదో అమ్ముకొన్నారు, పట్టుబడ్డారు. అవన్నీ చెప్పారు. అటువంటి tendencies ఉన్నటువంటి entrepreneurs, industrialists ఉండేంతవరకు ఈ పరిశ్రమ దెబ్బతింటుంది. దానికేమి సందేహములేదు. దాని మీద ఏమి చర్య తీసుకుంటుందో, అది పోలీసు తీసుకోవాలి. లేదా Central Bank వారు తీసుకోవాలి. మాకు మాత్రం అందులో ప్రమేయం ఏమిలేదు. ఎట్లా వారికి జీతాలు యిప్పించాలి అనేది మాత్రమూ మాకు సంబంధించిన విషయము. అది 10 రోజులలో యివ్వకపోతే నేను అన్నట్లుగా payment of

Wages Act క్రింద చర్య తీసుకోవడము గాని, ఇంక ఏదైన చట్టరీత్యా ఏ చర్య తీసుకోడానికి వీలు ఉంటే అది తప్పనిసరిగా తీసుకుంటాము. మాకు వారిపైన ఏవిధమైన సానుభూతిలేదని మాత్రం నేను గట్టిగా చెపుతున్నాను.

శ్రీ ఎం హరిశ్చంద్రప్రసాద్ (తణుకు) — అక్కమాంబ textiles విషయంలో మంత్రిగారుచెప్పిన విషయానికి కొంచెం నేను చేర్చవలసిన అవసరము ఉన్నది. అది తమకు నేను తెలియపరుస్తున్నాను అక్కమాంబ textiles యాజమాన్యానికి lay off యివ్వడము మంచిదని Commissioner సలహా యిచ్చారు అని వారు సెలవిచ్చారు. అది యదార్ధమే. అయితే వారి సలహాను అనుసరించి management వారు 45 రోజులు lay off యిచ్చి అప్పటికి కూడ పరిస్థితులు చక్కబడకపోయేటట్లయితే retrenchment చేయడానికి ఒప్పుకోవలసిందని చెప్పడము, labour leaders దానికి అంగీకరించకపోవడము. ఆ agreement సంతకము చేయమని నిరాకరించడముచేతనే ఈ చర్యలు తీసుకోవడము జరిగిందనే సంగతి ప్రభుత్వదృష్టికి, వారిదృష్టికి తీసుకువస్తున్నాను.

*Mr. Chairman* —Anyway, it seems that the issue is not very much of labour.

*Sri B V. Gurumurthy* —The Commissioner of Labour has advised the representatives of the management to resort to lay-off for 45 days and that at the end of 45 days, if it is not found possible or feasible, they may think of retrenchment They had agreed. As the hon. member said the labour representative said he would not be a party to any situation which envisages retrenchment and any labour representative would have done it Because the labour representative has failed to commit himself to an agreement, that the management should go back and resort to retrenchment is a thing which the Government cannot appreciate

*Mr. Chairman*.—I would like the Chief Minister to express his opinion on this

*Sri B. V. Gurumurthy* —It has been referred to the Tribunal.

*Mr. Chairman* —The issue has been put as though it is lack of raw material

*Sri B V. Gurumurthy*.—No, Sir. It is the accumulaton of stocks. The matter has been referred to the Tribunal for adjudication

శ్రీ వి. శ్రీకృష్ణ —ఇప్పుడు అక్కమాంబ టెన్‌స్టైల్సుగాని, సర్వారాయ టెన్‌స్టైల్సు గాని management విషయంలో వాళ్ళయొక్క spindleage double the number of the Hemalatha Textiles, లేక 160 % of the Spindleage of the Hemalatha Textile Mills ఉన్నప్పటికీ వాళ్ళ wage bills [illegible]

50 % . 60 % of the wage bill of the Hemalatha Textile Mil's ఉన్నాయి. ఇంత exploit చేసి ఆర్జించినటువంటి డబ్బులోంచి 15 రోజులు, 20 రోజులు అదనంగా నడపడానికి, ఈ రోజున emergency లో వారు చేయలేనటువంటి పరిస్థితి లేదు. Accumulated profits నుంచి నడపవచ్చు. ఇవ్వాళ మాత్రం exploit చేసి చేసి బజారులో వదిలేటటువంటి పని చేయడము, అది మాత్రము inhuman on the part of the management. అది గవర్నమెంటు చూసుకొని వెంటనే దానిమీద ఏమైన చర్య తీసుకుంటుందా?

*Sri B.V. Gurumurthy* :—The hon. Member has referred to Hemalata Mills. That is entirely different. So far as today's motion goes, it does not concern Hemalata Mills. It is a new point. I am not having information as far as Hemalata Mills are concerned. If the Members so desire, I shall get the information.

## PAPER LAID ON THE TABLE.

*Amendments to the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Rules, 1961 G.O. Ms No. 1292, General Administration (Services-D), dated 23rd July 1965.*

*Sri K. Brahmananda Reddy* :—I beg to lay on the Table a copy each of the notifications issued with G.O. Ms. No. 1292, General Administration (Services-D), dated 29th June 1965 and G.O. Ms. No. 1888, General Administration (Services-D), dated 23rd July 1965 making amendments to the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Rules, 1961, as required under sub-section (2) of section 10 of the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Act, 1960

*Mr Chairman* :—Paper laid on the Table.

## PRESENTATION OF THE REPORT OF THE COMMITTEE ON PETITIONS.

*Sri C Kulasekhara Reddy* (Tadipatri) :—On behalf of the Chairman of the Committee on Petitions, I beg to present the Sixth Report of the Committee on Petitions (1st Meeting of V Session).

*Mr. Chairman* :—The report is presented.

## PRESENTATION OF SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 1965-66.

*Dr. M. Channa Reddy* :—I beg to present the Statement showing the Supplementary Estimates of Expenditure for 1965-66.

*Mr Chairman* :—Supplementary Estimates of Expenditure for 1965-66 presented.

PRESENTATION OF THE DEMANDS FOR GRANTS FOR EXCESS EXPENDITURE FOR 1959-60 AND 1960-61

*Dr. M. Chenna Reddy*.—I beg to present the Demands for Grants for Excess Expenditure for the years 1959-60 and 1960-61.

*Mr Chairman* —Demands for Grants for Excess Expenditure for the years 1959-60 and 1960-61 presented.

I am to announce to the House that the latest hour for receipt of cut motions is 3 p m. on Wednesday, the 24th November 1965 Such motions as are received afterwards will not be taken note of.

GOVERNMENT RESOLUTION

*re* Naked and wanton aggression committed by Pakistan on India in August-September 1965

*Sri K Brahmananda Reddy* —I beg to move

" This House condemns the naked and wanton aggression committed by Pakistan on India in August-September 1965 in a bid to annex by force the State of Jammu and Kashmir which is an integral part of the Indian Union The spontaneous unity exhibited by the people of India in order to meet the designs of the aggressor will ever remain a glorious chapter of National Solidarity in the history of the country

This House places on record its deep sense of appreciation and gratitude to the Armed Forces of India who demonstrated the acme of skill, bravery, sacrifice and patriotism in the confrontation where our cherished democratic way of life, sovereignty and territorial integrity were at stake. To all the jawans who laid down their lives at the altar of freedom, this House pays its Homage They are the pride of the Nation and their name and example shall ever remain immortal.

While there is an uneasy cease-fire along the Indo-Pakistan Western Border, the continued aggressive postures of Pakistan, coupled with the provocative attitude of China, clearly indicate that the clouds of armed conflict are still hovering as ominously as ever. This House therefore pledges the support of the people and the Government of Andhra Pradesh to the Prime Minister of India in the task of repelling the aggressor and defending the Country's territorial integrity."

*Mr. Chairman* —Resolution moved.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ నేను కొన్ని విషయాలు మాత్రం మనవిచేయవలయుననుకుంటున్నాను. ఇండియాగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చేటటువంటి సందర్భంలో ఇండియా పాకిస్తాన్ అని రెండు దేశాలుగా ఏర్పడటం తమ [illegible]

కాశ్మీర్ సంయుక్త రాష్ట్రంగావుంటూ వచ్చినది భారతదేశముతో పిలిసిన మైన సంగతికూడా తమకు తెలుసు. దాని తరువాత, పాకిస్తాన్ జమ్ము అండ్ కాశ్మీర్ పై దురాక్రమణ జరపడం, తదుపరి ఒక సీజ్ ఫైర్ లైన్ అంటూ ఏర్పడడం, ఆ తరువాత యీ సమస్య యు. యన్. ఒ. లోకి తీసుకుపోవడం యివన్నీ దేశానికి, మీ అందరికికూడా తెలిసినవిషయాలే. అది అట్లా వుండగా, యిటీవల రాణ్ ఆఫ్ కచ్ లో, గుజరాత్ బోర్డర్ లో, పాకిస్తాన్ తిరిగి దురాక్రమణ జరపడం, దానిని భారతదేశం ఎదుర్కొనడం, ఆ సందర్భంలో ఒక అగ్రిమెంటులోకి మన ప్రధానమంత్రిగారు ఎంటర్ కావడం యివన్నీ మీకు బాక్ గ్రౌండ్ గా మాత్రం క్లుప్తంగా మనవిజేస్తున్నాను. మనం మొదటనుండి ప్రపంచశాంతికి కోరేవారము. అది మన ఫండమెంటల్ ప్రిన్సిపుల్. అందుకొరకు శాయశక్తులా మన నాయకులు ప్రయత్నిస్తూవస్తున్నారు రాష్ట్రాలమధ్యగాని, దేశాలమధ్యగాని వివాదాలువస్తే, వాటిని సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలని మన సంకల్పం. ఆ పీస్ ఫుల్ కో ఎగ్జిస్టెన్స్ అనే సిద్ధాంతానికి మనం కట్టుబడివున్నవారం. అందుకనే ఏ కూటమిలో చేరకుండా, ఏ కూటమిలో చేరినా యుద్ధ ప్రమాదానికిదోహదం చేసినవారమవు తామని, వుండడం మన దేశంయొక్క పాలసీ. ఈ విషయాలన్నీ మనస్సులో వుంచుకుని, మన ప్రధానమంత్రిగారు పాకిస్తాన్ తో వివాదమొచ్చినప్పుడు ఆ ఉద్రిక్తను తగ్గించడానికిగాను రాణ్ ఆఫ్ కచ్ ఏరియాలో అగ్రిమెంటుకు ప్రయత్నించడం ఆ అగ్రిమెంటు తరువాత మంత్రులు సమావేశాలు జరుపుకోవాలి, చర్చలు జరుపుకోవాలి అనే సందర్భం జరుగుతూ ఉండగానే, యిటు జమ్ము అండ్ కాశ్మీరు రాష్ట్రంలోకి ఇన్ ఫిల్ ట్రేటర్స్ అనే పేరుతో అనేక వేలమందిని సైనికులను, బాగా తర్ఫీదు అయినవారిని, పాకిస్తాన్ ఆర్మీతో సంబంధంవున్న వారిని, డబ్బుతోను యింకా అనేక రూపాలలోను జమ్ము అండ్ కాశ్మీరులో వున్న ప్రజలను మోసపుచ్చాలనో, లేకపోతే కొనుక్కోవాలనో చేసిన ప్రయత్నం మీకు అందరికి తెలుసు. ఆ సందర్భంలో అదృష్టం, మంచి విషయంకూడా, కాశ్మీరులో వున్న ప్రజలు పాకిస్తాన్ ప్రభుత్వం అనుకున్న మాదిరిగా కాకుండా, ఇన్ ఫిల్ ట్రేటర్స్ కు ఏమాత్రం సహాయం చేయకుండా వారినికనిపెట్టి ప్రభుత్వాధికారులకు అప్పగించడం చాలా సంతోషించదగిన విషయం. జమ్ము అండ్ కాశ్మీరులో ప్రజలు అధికసంఖ్యాకులు మహమ్మదీయమతానికి చెందినవారు కాబట్టి, లేక హెచ్చుభాగం తమ సైనికులనుగాని, ఇన్ ఫిల్ ట్రేటర్స్ నుగాని ఆహ్వానించి, కౌగలించుకొంటారని పాకిస్తాన్ మనస్సులో పెట్టుకున్నది. ఆ అభిప్రాయం నెరవేరకపోవడమేగాకుండా, పైగా అక్కడవున్న ప్రజలు సంపూర్ణమైన సహాకారం మన ప్రభుత్వానికి, మన సైనికాధికారులకు యిచ్చి, అక్కడ ఇన్ ఫిల్ ట్రేటర్స్ ను రౌండప్ చేయడంలోగాని, పట్టుకోవడంలోగాని, యింకో విధంగాగాని సహాయపడడం మనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. ఈ సందర్భంలోనే మీకు కూడా ఒక విషయం తెలుసు. ఆయుధబలాలను పూర్తిగా వినియోగించి, ఆర్మీని ఉపయోగించి, పెద్ద దురాక్రమణ జరపడం కూడా తమకు తెలుసు. దానిని ఎంతో పిలోచితంగా మన సైనికులు ఎదుర్కొ

న్నారు. ఇంటర్నేషనల్ బోర్డర్‌నుకూడా క్రాస్‌చేసి చాంబ్ ఏరియాలో దురాక్రమణ జరపడం తమకు తెలుసు. సీజ్ ఫైర్ లైను ధిక్కరించి ఇంటర్నేషనల్ బోర్డర్‌నుకూడా క్రాస్‌చేసి వారు దురాక్రమణ జరపడంవలన యింకొక విధమైన గత్యంతరం లేక ఫోర్స్‌డ్ సర్కమ్‌స్టెన్సెస్‌లో ఇండియా ప్రభుత్వం లాహోర్ సైడ్‌గానివ్వండి, సియాల్‌కోట్ సైడునగాని దురాక్రమణను అడ్డుకొనడానికి సంకల్పించడం జరిగింది. ఆ విషయాలన్నీ తమకు తెలియనివి కావు. అట్లాగే సెప్టెంబర్ ఆరు తరువాత, కొన్ని రోజులపాటు—grimmest battle జరిగింది. ఆ సందర్భంలో మన ఆర్మీ ఫోర్సు, మన ఎయిర్ ఫోర్సు మంచి కో ఆర్డినేషన్‌తో, మంచి అండర్ స్టాండిగ్‌తో బ్రహ్మాండమైన చరిత్రను సృష్టించే మాదిరిగా, ఎంతో గొప్ప స్కిల్‌తోను త్యాగాలతోను బ్రేవరీని ప్రదర్శించి, దేశప్రతిష్ట గౌరవములను కాపాడినారు. ప్రపంచంలో మన దేశానికి మరింత గౌరవమునుతెచ్చిపెట్టడమే గాక, దేశ ప్రజలలో కూడా ఎంతో విశ్వాసాన్ని కలిగించారు.

ఇండియన్ సోల్జర్ man to man ప్రదేశంయొక్క సోల్జరుకు వెనుదీయడు. వారికంటె వీరోచితంగా పోరాడే శక్తిసామర్థ్యాలు గలవారు అని ప్రపంచం మొత్తానికంతకూ నిరూపించారు. కమ్యూనిజాన్ని కంటెయిన్ చేయాలని అమెరికా పాలసీలో అమెరికా పాకిస్తాన్ దేశానికి సహాయం చేసింది. పండిట్ జవహర్‌లాల్ నాయకత్వంక్రింద ఇండియాదేశం ప్రెషర్స్ ఆఫ్ వేరియస్ సైడ్సుకు లొంగకుండా ఒక ఇండిపెండెంట్ పాలసీని, దేశానికి మేలుచేసే పద్ధతిన, ఇండియా స్వతంత్ర ప్రతిపత్తిని నిలబెట్టే పద్ధతిన ముందుకు సాగడం జరుగుతూ వస్తున్నది, బహుశః ఇండియా ఇతర దేశాల ప్రెషర్స్‌కు లోబడలేదనే కారణంతో పాకిస్తానును ఒక కన్వీనియంట్ టూల్‌గా వారిని మిలిటరీగా ఎక్కువగా బలపరచడం జరిగింది. అనేకసార్లు అప్పుడు అమెరికాకు అధ్యక్షులుగా వున్నవారు మేము పాకిస్తానుకు యిచ్చే ఆయుధ సంపత్తి వగైరాలు ఇండియాపై ఉపయోగించబడవు అని పదేపదే చెప్పడం; తరువాత ప్రధానమంత్రిగారు అనేకసార్లు యీ ప్రశ్న లేవదేసినప్పటికీ, అప్రెహెన్షన్స్ ఎక్స్‌ప్రెస్ చేసినప్పటికీ అమెరికా ప్రభుత్వ అధ్యక్షులు కెన్నడీగాని వారిముందువున్న వారుగాని మేము అటువంటిది అలో చేయము అని కచ్చితంగా చెప్పారు. [illegible]మైనప్పటికీ దురదృష్టకరమైన విషయం పాకిస్తానుకు ఒకపాలసీ అంటూ లేకపోవడం, అది అవర్సునిజమునే ఒక పాలసిగా పెట్టుకున్నదేశం మతంపైన ఆధారపడినదేశం వారు ఎన్నో ప్రయత్నాలు చేశారు. అరబ్ వరల్డ్‌లో భాయిభాయి అనే ప్రయత్నాలు ఎన్నిచేసినప్పటికీ ఎక్కువ ఫలించ లేదనే విషయంకూడ మీకందరకూ తెలుసు. వారు అమెరికాయొక్క సహాయం తీసుకున్నారు, [illegible] యొక్క సహాయం తీసుకున్నారు మేమంతా కమ్యూనిజానికి వ్య[illegible] అనే భావం వారిలో కల్పించి వారినుంచి ఎక్కువ సహాయాన్ని పొందారు. మిలిటరీ సహాయం చాల పొందారు—మిలిటరీ ట్రైనింగ్ రన్నింగ్ ఇంకా [illegible] మిలియన్స్ ఆఫ్ క్రోర్స్ ఆఫ్ రుపీస్. ఆ తరువాత, చైనాతో [illegible] మొదలు పెట్టారు, నేను ఇదంతా ఎందుకు మనవి చేస్తున్నానంటే [illegible]

సిద్ధాంతం అంటూ లేకుండా ఎప్పుడు ఎవరు వుపయోగపడతారో వారిని ఉపయోగించుకోవాలనే పద్ధతిలో ప్రయత్నం చేస్తున్నారని చెప్పడానికి మనవి చేస్తున్నాను. బహుశః పాకిస్తాను గవర్నమెంటు మనసులో మనం అందరినీ మోసం చేసి వారివల్ల సహాయం పొందుతున్నామనే భావం వుంటే వుండవచ్చుకాని వారికి సహాయం చేసేవారు ఏ దేశాలయినా అమెరికాగాని, బ్రిటనుగాని, చైనా గాని వారిని ఉపయోగించుకుంటున్నారనే సంగతి దురదృష్టవశాత్తు వారికి ఇంకా బోధపడడంలేదు. ఏమైనా, మిలిటరీ స్ట్రెన్త్—కొంత మోడరన్ వెపన్స్, కన్వెన్షనల్ వెపన్స్, పట్టం టాంక్స్, శాబర్ జెట్స్ అవన్నీ వుండడంవల్ల వారిలో అహంకారం వచ్చింది. మనకు బలం వుంది, యీ బలంతో ఇండియాను ఆక్రమించుకోవాలన్నా, ఇండియా భూభాగాన్ని—కాశ్మీరు ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలన్న పెద్దకష్టంకాదు, సులభ సాధ్యంఅనే దురదృష్టకరమైన భావం వారిలోఏర్పడ్డది అది ఏర్పడి,—మీకు తెలియనిదికాదు—చైనావారితోకూడ లాలూచీ పడడం, వారుకూడ ఆ సందర్భంలో మనదేశంమీద థ్రెట్స్ యిష్యూ చేయడం మనకు తెలుసు. ఎంత స్వల్పమైన కారణాలతో—కారణాలుకూడ ఊహించి, ఇమాజినరీ రీజన్స్‌పైన ఎంత ప్రొవొకేటివ్ టరమ్సులో థ్రెట్స్ యిచ్చారో— ఇవన్నీ వారిమనసులో పెట్టుకొని దురాక్రమణ జరపడం మీకు తెలుసు. నేను యిదివరకే చెప్పినట్లు మనలో కొందరిలో ఒక భావం—వారికి వున్న మెషీన్స్‌తో మాచ్ చేసే మెషీన్స్ మనకు కొన్ని సందర్భాలలో లేవనే ఒక భావం వున్నప్పటికీకూడి What was wanting in armour was made up and made up very well by the bravery, skill and heroism by our jawans and the Air Force ఘనమైన విజయం సాధించారు దేశం ఇప్పుడేకాదు, ఎప్పటి

(Mr Speaker in the Chair)

కైనాతనే దేశంలోవున్న ప్రజలు ఆరమ్డ్ ఫోర్సెస్‌కు వారుచేసిన సేవకు కృతజ్ఞత వెల్లిడించవలసిన అవసరంవుంది. అనేక మంది జవాన్స్, ఆఫీసర్సు ప్రాణాలు అర్పించడంకూడ మనందరం పత్రికలలోచూచాము. ఒక విశిష్టత ఏమంటే కేవలం సామాన్యమైన జవానులను ముందుపెట్టి అధికారులు వెనుక వుండకుండా, అధికారులు, సైనికోద్యోగులు, కమిషన్డ్ ఆఫీసర్సు, సీనియర్ ఆఫీసర్స్ ముందు లీడ్ తీసుకొని సోల్జర్సును ఇన్‌స్పైయిర్ చేసి ప్రాణత్యాగాలకు సిద్ధంగావుండి పోరాటం సాగించడం మరువని ఘట్టమని మనవిచేస్తున్నాను. ఆ లీడర్‌షిప్ చాలచక్కగా మంచి పర్‌ఫెక్ట్ కోఆర్డినేషతో—ఎయిర్ ఫోర్స్‌తోకూడ చేశారు. నేను ఇప్పుడు ఆ డిటెయిల్సులోకి పోవడం కష్టం అవుతుంది. డిటెయిల్స్— ఒక్కొక్కరి చరిత్ర [illegible] తెలిసి, చనిపోవాలనికూడవెళ్లి వారి కాన్సెన్షియల్ స్ట్రెన్త్‌మీద, [illegible] డిఫెన్స్‌మీద, మిలిటరీ స్ట్రెన్త్‌ను ధ్వంసం చేయుడానికి త్యాగాలు [illegible] మరువరాని ఘట్టాలని మనవి చేస్తున్నాను. వారు నిజంగా ప్రాణాలు త్యాగించి బ్రహ్మాండమైన త్యాగంచేసి మన డెమొక్రసీని, మన సెక్యులరిజమును, వే ఆఫ్ లైఫ్‌ను, మన సావరాంటీని, ఇంటెగ్రిటీ ఆఫ్ ది నేషన్‌ను కాపాడి

మనలను as free citizens pursuing our own path of life and trying to help world peace—గా చేయగలిగారు దీనిని సేవ్ చేసినందుకు మనందరం నిజంగా వారికి గ్రాటిట్యూడ్ ఎక్స్‌ప్రెస్ చేయవలసిన విధి మనమీద వున్నది. దేశం మొత్తంపైన జరిగిన చరిత్రే కాకుండా మన రాష్ట్రంనుంచి వెళ్లిన కొంత మంది సైనికులు మంచి వీరోచితమైన చరిత్రను సృష్టించారు. నిన్ననే హైదరాబాదు—సికిందరాబాదు మునిసిపల్ కార్పొరేషనులు ఆ వీరులను గౌరవించారు. Mrs Tarapur వచ్చారు. తారాపూర్ గారి father హైదరాబాదు సర్వీస్‌లో ఉండి తరువాత ఆయన కొడుకు లెఫ్టినెంట్ కల్నల్ తారాపూర్ సుమారు 60 పట్టన్ టాంకులను ధ్వంసము చేయడానికి కారకుడైనాడు ఆయనకు పరమ వీరచక్ర highest military decoration లభించింది నిన్ననే ఆయన భార్య ఇక్కడకు రావడం అంతా పత్రికలలో మీరు చూచే ఉంటారు మన రాష్ట్రంనుంచి వెళ్లిన పోతురాజుగారు, గోల్డ్‌మన్ ఇంకా ఇతరులకు మహా వీరచక్ర, వీరచక్ర military decorations లభించాయి. దేశంలోని ప్రజలందరమూ గర్విస్తున్నాము. మన రాష్ట్రనుంచి పోయి వీరోచితమైన చరిత్ర సృష్టించినందుకు బ్రతికివున్నవారికి ధన్యవాదాలు, చనిపోయినవారి memory ని honour చేస్తున్నామని మనవి చేస్తున్నాను. Cease fire కావాలని తరువాత withdrawal కావాలని తరువాత వేరే చర్యలు కావాలని సెక్యూరిటీ కౌన్సిలు తీర్మానం చేసిన సంగతికూడా మనకు తెలుసును Cease fire ఒప్పుకున్నప్పటికి అది uneasy cease fire గా ఉంటున్నదనే విషయం రోజూ పత్రికలలో చూస్తున్నాము. ఎన్నో violations జరుగుతున్నాయి. ప్రధానమంత్రి లోక్‌సభలో మాట్లాడుతున్నప్పుడు నేను అక్కడే గేలరీలో ఉన్నాను. More than 100 violations by them of cease fire 1 n—ఇది అంతా జరగడం ominous గానే ఉంది ఈ ప్రమాదం తొలగిపోయింది అనుకోడానికి లేదు. ఈ సందర్భంలో చైనా సంగతి వేరే చెప్పనక్కరలేదు. ఒకప్పుడు చైనా Jammu and Kashmir భారతదేశ భూభాగమే అని ఒప్పుకున్నది. ఆ చైనాయే ఈ మధ్య ఏమిటి చెబుతున్నది మనకందరకు తెలియనిది కాదు. పాకిస్థాన్‌తో collaborate చేయడమే కాక గొరిల్లాలకుకూడా వారే ట్రయినింగ్ ఇస్తున్నారనే news మనం వింటున్నాము ఏమైనా వారియొక్క provocative attitude మనకు తెలిసినదే. అధ్యక్షా, ఈ సందర్భంలో మనం చెప్పగలిగింది నేను ఇదివరకే మీ అందరి తరఫున నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌తో చెప్పినాను. We pledge the support of the entire people of Andhra Pradesh and the Government to the Prime Minister in this task of defending the Country అని నేను మనవిచేశాను. మనం శాసనసభలో చర్చించి ఇటువంటి తీర్మానం pass చేసుకుని Prime Minister గారికి చెప్పవలసిన బాధ్యత ఉందని అట్లా చేస్తే బాగా బాగుంటుందని ఉద్దేశంతో నలుగురు స్నేహితులు అన్ని పక్షాలవారు కలిసి ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాలని మనం చర్చించి వారికి తెలియజేయాలని అనుకున్నాము. ఈ సందర్భంలో కొన్ని విషయాలు తీర్మానంలో [illegible] కొన్ని ప్రత్యేకమైన issues ఉన్నాయి. మా స్నేహితులు [illegible]

amendments ఇచ్చారు. మనం కేంద్ర ప్రభుత్వాన్ని embarrassing situation లో పెట్టకుండా ఉండాలి. కాశ్మీర్ సందర్భంలో మొదటినుంచి సోవియట్ యూనియన్ అనేకసార్లు సెక్యూరిటీ కౌన్సిలులో వీటో ఉపయోగించి ఎంత సహాయం చేసినదో మనకు తెలుసును. మొన్న armed conflict సందర్భంలో కూడా వారి attitude మనం గ్రహించినాము; మనం సంతోషించినాము. బ్రిటన్ ఏమి చేసినదో కూడా మనకు తెలుసును. Prime Minister of Britain యేమి చెప్పాడో కూడా మనకు తెలుసు వారి పత్రికలలో ఏమి ప్రచురించారో కూడా మనకు తెలుసు, దురదృష్టకరమైన విషయం, Divide and rule అనే వారి పాత పద్ధతి ఇంకా పోలేదనేది దురదృష్టకరమైన విషయం ఒక్కొక్కసారి అనిపిస్తుంది— బ్రిటన్‌లో కన్సర్వేటివ్ గవర్నమెంటు ఉన్నా, లేబరు గవర్నమెంటు ఉన్నా ఒక్కటే అనే భావం మనలో కలగడం సహజం. మా స్నేహితులు 'quit the Commonwealth, అనే అమెండుమెంటు ఇచ్చారు. లోక్‌సభలో కూడా కొంతమంది స్నేహితులు ఒక తీర్మానం ప్రతిపాదించితే చర్చ జరుగుతున్నది. మనం ఒక్క విషయాన్ని మాత్రం జ్ఞాపకం పెట్టుకోవాలి. మన దేశానికి ఏది మంచిది, ఏది కాదు అనే విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించాలి. బ్రిటన్ అటువంటి attitude adopt చేసిన తరువాత కొంతవరకు దేశంలోని unanimous opinion చూచి British attitude కొంతవరకు సడలించబడుతోందనే అభిప్రాయం ఉన్నా లేక పోయినా ఏమైనప్పటికి—కామన్వెల్తునుంచి quit చేయాలా లేదా అనే విషయం మనకు అనవసరం. దానిపై ఇక్కడ తీర్మానం చేయకుండా ఉంటే మంచిదని సలహా ఇస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. Fairly serious issue-భావాలలో ఎట్టి భేదాలు లేవు. ఇండియా ప్రభుత్వం మొత్తం అంతా చూసుకుని ఏది ఎప్పుడు చేయాలో అది చేస్తే దేశానికి మంచిది. తొందరపాటు లేని దేశమని హుందా కలిగిన దేశమని మన దేశానికి ప్రపంచంలో ఎంతో విలువ ఉన్నది కోపంలో ఆగ్రహంలో తొందరపాటుగా తీర్మానాలు చేయడం మంచిది కాదు దేశంలో ఉన్న అభిప్రాయం as it is has effect, I think, on Great Britain. అమెరికాకు సంబంధించిన మరొక అమెండుమెంటు ఉన్నది. అదికూడా కొంత గ్రహించుకోవాలి. అమెరికా adopt చేసిన attitude ఇదివరలో ఇండియాకు కొంచెం వ్యతిరేకంగా ఉన్నప్పటికికూడా దానిలో కొంత మార్పులు చూస్తున్నాము. అంతేకాకుండా economic aid మొదలైన అనేక విషయాలున్నాయి. ఇటువంటి సమస్యలను గురించి ఆలోచించేటపుడు తొందరపాటుతో శాసనసభ అభిప్రాయంగా ఒక తీర్మానరూపంలో వ్యక్తపరచడం—ఉపన్యాసాలు చెబితే చెప్పవచ్చును— అటువంటిదానికి పోకుండా ఉంటే బాగుంటుందని పెద్దలకు మనవిచేస్తున్నాను. National dignity, honour, national integrity పైన compromise లేదనే సంగతి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ప్రధానమంత్రిగాని, పార్లమెంటు గాని నాయకులు కాని మనం ఏవయితే dignity గాను honour గాను integrity గాను fundamental principles గాను value చేస్తున్నామో వాటిని compromise

చేసే పద్ధతిలో ఏ చర్యా తీసుకోమని చెప్పారు మనకు ఉన్న ప్రత్యేకమైన ఇబ్బందులుకూడా దృష్టిలో పెట్టుకోవాలి. కేవలం ఇంత పెద్ద దేశం mere bravado గా మాట్లాడకూడదు వాస్తవ పరిస్థితులను practical difficulties ను దేశంలోని ఇతర పరిస్థితులను అన్నీ దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాన్ని రూపొందించుకోవాలి తప్ప కేవలం తొందరపాటుతో మనం అనుకోకూడదు.

అయినా తమరు చూస్తున్నారు అధ్యక్షా, ప్రపంచంలో అదే మోగాని పెద్ద దేశాలలోకూడా ఒక యిదమిద్ధమైన పద్ధతికి సూత్రానికి కట్టుబడి ఉండాలనే భావము ప్రపంచ ప్రజలలో కలగడంలేదు. ఆపర్ట్యూనిస్టు ట్రెండ్స్ ఎక్కువఅవుతున్నాయి. ఏ సందర్భంలో ఏ దేశాలు ఎప్పుడుదేనికి అనుకూలం అనే దృష్టితప్ప యింకొక విధముగా ఇదిగో ప్రపంచంలో శాంతి ఉండాలి, శాంతికోసం శాయశక్తులా దోహదంచేయాలి ప్రపంచ శాంతిలోనే మానవ కల్యాణంఉంది, అదితప్ప మరొకటిలేదు అని తెలుసుకోవడంలేదు. ఎప్పటికైనా one world అయితీరాలి గత్యంతరంలేదు అనే భావాలు ఉండవలసిన తరుణంలోకూడా opportunist attitudes తీసుకోవడం దురదృష్టకరమైన విషయమని మనవిచేస్తున్నాను. ఏమయినప్పటికీ హిందూదేశస్థులమైన మన cherished principles, మన democracy మన democratic way of life, secularism, non-alignment, peaceful co-existence and contribution to world peace, మనవన్నీ అటువంటి ఉన్నతమైన ఆశయాలు. ఈ ఆశయాలకు ఎంత కష్టాలలోనైనా కట్టుబడి ఉండడంవల్లనే దేశగౌరవ ప్రతిపత్తి పెరుగుతుందితప్ప యింకొక విధముగా కాదని మనవిచేస్తున్నాను. After all, man's strength or nation's strength or its will or determination is tested only in times of trouble అందుకని మనం అది బాగా జ్ఞాపకం పెట్టుకోవాలి. ఇంకొక విషయం, అధ్యక్షా, ఈ దేశంలో ఉన్నటువంటి మన డెమోక్రసీ చాల sound democracy సామాన్యంగా రాష్ట్రాలమధ్యగాని రాష్ట్రాలలోగాని చిన్నచిన్న భేదాభిప్రాయాలున్నా, ఏదైన భాషావిభేదాలు ఉన్నా ప్రాంతీయ విభేదాలున్నా ప్రతిదేశానికి ఉంటాయి. మనకూఉన్నాయి. కాని చిన్నచిన్నవి ఉన్నప్పటికీకూడా మొత్తంపైన 1962లో చైనా aggression జరిగినప్పుడుగాని నిన్నమొన్న పాకిస్తాన్ aggression జరిగినప్పుడుగాని the Indian people of all regions, of all castes, of all creeds and of all religions raised as one man and stood as one man behind the Government of India. This is the greatest asset, Sir. Military asset అట్లా ఉంచి యివ్వాళగాని యింకా future లో గాని ఏ దేశానికైనా రక్షణ అంటే the unity of its people. ఆ యూనిటీని మన దేశంచూపించింది, రెండు మూడు సంవత్సరాలలోను రెండు పెద్ద ప్రమాదమైన పరిస్థితులు వచ్చినప్పుడు the outburst of spontaneous unity, Sir, నిజంగా మనకు ఎంతో విశ్వాసాన్ని కలిగిస్తున్నది. Sir, ఈ సందర్భంలోనే తమకు [illegible] యనిదికాదు, ఇంకొక విషయాన్ని కూడా మీ మనస్సుకు [illegible] స్తాను. ఆశియాఖండంలోఉన్న ఇండియాను భయపెట్టితే తప్ప లేక ఒక [illegible] వీరి గౌరవాన్ని పెరుగు తగ్గిస్తేనేతప్ప చైనాకన్నకలలు ఫలించ[illegible]

ఖండానికే కాక ప్రపంచ నాయకత్వానికే ఆశిస్తున్న చైనా, ఇండియాను లోబరుచుకోవాలని ప్రయత్నిస్తున్న సంగతి అందరికి తెలుసును. ఈ సందర్భంలో యిది ఎట్లా సాధ్యమవుతుందంటే ఒక విధముగా economy ని disrupt చేస్తే దేశంలో ఒక విధమైనఅలజడి, అశాంతి పరిస్థితులువస్తే దోహదంచేస్తుందనే భావం లేకపోలేదని మనకు తెలుసును. ఎన్ని కష్టాలు పడినప్పటికీ మన యొక్క రక్షణకు తగినటువంటి జాగ్రత్త priority basis లో మనం తీసుకొంటూ మన economy disturb కాకుండా మన economic development కి ప్రమాదం లేకుండా చేసుకోవలసిన బాధ్యత ప్రత్యేకంగా ఉందని మనవిచేస్తున్నాను. Economic development జరిగితేనే మనం అనుకొన్న మాదిరిగా దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగితే దేశంలో అశేషమైన ప్రజలకు పావర్టీతో బాధపడుతున్న వారికి న్యాయం చేయుడం సంతృప్తి కలిగించడం సాధ్యమవుతుంది. ఎప్పుడైతే economic development కి ప్రమాదమైన పరిస్థితులు కలుగుతాయో అది మనం ఎంతవరకు సాధ్యమైతే అంతవరకు avoid చేసి తీరాలి. Economic development must be going apace అని నేను మనవిచేస్తున్నాను. ఏ పరిస్థితి వచ్చినాసరే మన honour కి భంగం కలుగకూడదు. మనం ఎవరిదగ్గరకు కూడా దేహీ అనిపోకూడదు అని అనుకుంటున్నామో ఆ సందర్భంలో మన బాధ్యతలు ఎంతవరకు పెరిగినాయో అంతవరకు sacrifice కు సంసిద్ధముగా ఉండాలి. ఎంత బరువైనా భరించడానికి సిద్ధముగా ఉండాలనే భావము యిమిడి ఉందని మనవిచేస్తున్నాను. అందుకని మనం friendly countries యిచ్చే సహాయం తీసుకోవాలి. తీసుకోకుండా ఉండడం పొరపాటవుతుంది. Ultimate analysis లో ఏదేశం యొక్క భారం ఆ దేశం భరించాలి. చివరి వరకు ఉచితానికి వచ్చి చేస్తారని అనుకోవడం భ్రమ, అందుకని మనం ఈ సందర్భంలో ఎంత sacrifice కి అయినా తయారుగా ఉండాలి. Normal economic development కి లోపం లేకుండా చూసుకోవాలి. ఇప్పుడు మనలను ఎదుర్కొంటున్న emergency ని crisis ని meet చేయడానికి సంసిద్ధమై ఉన్నామని మనఃపూర్వకంగా భావం కలిగిస్తే తప్ప మరొక్క విధముగా కాదు. అందుకని మన శాస్త్రం విషయం మనవి చేస్తున్నాను. మనం అనుకున్న మాదిరిగా నాలుగవ ప్రణాళిక ఎంతో బ్రహ్మాండముగా ఉండిపోతుంది. మొట్ట మొదటి సంవత్సరంలోనే వందకోట్ల పైచిల్లర ఖర్చుబడి జరుగుతుందనుకున్నవి తగ్గించుకోవలసి వస్తుంది. తగ్గించు కొన్నప్పుడు తగ్గించుకున్నటువంటి కార్యక్రమం జయప్రదముగా చేసుకోవాలంటే [illegible] వహించాలి. Sacrifice కి తయారు కావాలి. ఈ సంవత్సరం [illegible] దేశంలో ఆహార కొరత drought conditions ఆంధ్ర [illegible] ఎంతరకు [illegible] కూడా ఏర్పడినవి. [illegible] ప్రత్యేక [illegible] తీవ్రమయింది. సరఫరాలో అనేక [illegible] యిది [illegible] మనం [illegible] ఎంతవరకు ఏ విధముగా చేయా [illegible] procurement లో [illegible] distribution లో గాని సక్రమంగా చేసుకుంటే తప్ప, లేకపోతే విపరీతమైన పరిస్థితులకు దారితీస్తుంది. [illegible]

సందర్భంలో ఇంకొక మాట, ఎప్పుడైతే ఎమర్జెన్సీ వచ్చిందో aggression వచ్చిందో దేశంలో ఉన్నటువంటి ప్రజలు యావన్మందీ, దేశంలో ఉన్న చిన్న, పెద్ద అన్ని పొలిటికల్ పార్టీస్ Prime Minister గారికి Government of India కి సహకరించినందుకు ధన్యవాదాలు చెబుతూ నేను ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సభ్యుల యొక్క చర్చకు వదిలేస్తున్నానని మనవిచేస్తున్నాను.

*Mr Speaker* —There are three amendments to the resolution given notice of by members, two amendments by Sri Pillalamarri Venkateswarlu and one amendment by Sri Vavilala Gopalakrishnayya They may move the amendments, before proceeding with their speeches

*Sri Pillalamarri Venkateswarulu* —Sir, I beg to move

"In the third paragraph of the Government Resolution after the words "aggressive postures of Pakistan" insert the words "aided and abetted by the Anglo-American Imperialists who are still supplying Pakistan with modern Arms"

"Add the following at the end of the Government Resolution

'This House places on record its deep sense of appreciation to the attitude taken by the Soviet Union during this period

This House gives its firm support to the policy of non-alignment pursued by the Government of India and requests the Government of India to reconsider the relations with such of those Nations who have adopted pro-Pakistan attitude at this critical juncture'

*Sri Vavilala Gopalakrishnayya* —Sir, I beg to move

"Add the following at the end of the Government Resolution

'and request the Government of India to quit Commonwealth as an indignation against the military help given by the Governments of United Kingdom and United States of America'"

*Mr Speaker* —Amendments moved

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని మేము బలపరుస్తూ ముఖ్యమంత్రిగారు చెప్పిన భావాలకు అనుగుణ్యమైన సవరణలే ఇక్కడ ప్రతిపాదించాము. అందువల్ల ఈ తీర్మానాన్ని చర్చించేటపుడు ఈ సవరణలు ఎందుకు ప్రతిపాదించవలసి వచ్చినదో కూడ House దృష్టికి తీసుకొని వస్తాను. అవన్నీ ఆలోచించి ఈ తీర్మానము ఏకగ్రీవముగా సవరణలతో చేర్చి pass అయ్యేటట్లు చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు మన సైనికుల యొక్క ధైర్యసాహసాలను ఎంతో ప్రశంసించారు. దానితో రెండు అభిప్రాయాలు వుండడానికి వీల్లేదు.

అవకాశము లేదు. ఎంతో ధైర్యోత్సాహాలను ప్రదర్శించి శత్రు సైన్యాలను శత్రు మరఫిరంగులను, శత్రు విమాన దాడులను ఎదుర్కొన్నారు. కొంత మంది ప్రాణాలను కూడ అర్పించారు. మన రాష్ట్రీయుడైన తారాపూర్ అత్యున్నత మైన, భారత దేశములో, బహుమానాన్ని పొందగలిగారు. నిన్న జరిగిన సన్మాన సభలో వారిని గురించి కొనియాడడము జరిగింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలియపరుస్తున్నాను. పోతరాజుగారు, రామచంద్రరాజుగారు మన రాష్ట్రానికి చెందినవారు, ఎంతో వీరోచితముగా పోట్లాడారు. వారికి కూడ మా ధన్యవాదాలు. ఏ రాష్ట్రానికి చెందినప్పటికి హావల్దార్ హామీద్ ఎంతో వీరోత్సాహముతో పోట్లాడిన విషయం మరచిపోకూడదు. పాకిస్తాను దాడివల్ల దేశములో కుల, మత పోరాటాలు రగుల్కొంటాయని, దానివల్ల దేశము బలహీనపడిపోతుందని, పాకిస్తాను కార్యక్రమము తేలికగా నెరవేరుతుందని శత్రువులయినవారు సామ్రాజ్యవాదులు ఎంతో ఆశించారు. అదృష్టవశాత్తు ఇది ఏమీ జరగలేదు. దేశమంతా ఐక్యముగా నిలబడింది. అమెరికన్ ఆయు ధాలతో, బ్రిటన్ కుతంత్రాలతో దాడిచేసిన పాకిస్తాన్ సైన్యాలను త్రిప్పి కొట్ట గలిగాము. ఎంతో అధునూతనమైన అమెరికన్ విమానాలను, టాంకులను మన సైన్యాలు ఎదిరించి ధ్వంసం చేయగలిగినవి అంటే ఎంతో గర్వించదగిన విష యము. ఈ వీరోచిత చర్యలకు ఎంతో అభినందిస్తాము. సంతోషపడతాము. కచ్ ఏరియాలో పాకిస్తాను మొదటదాడిచేసి, దానిని ఆక్రమించడానికి ప్రయత్నముచేసినది, మన సైన్యాలను ఎదుర్కొబోతుంటే వాటిని వెనకకు తరుమగొట్ట బోతున్నపుడు ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులు బయలుదేరి రాజీకి వత్తిడిచేసి రాజీకి తీసుకొనివచ్చారు. ఒకవైపు సంప్రదింపులు సాగిస్తూనే పాకిస్తాను కుతంత్రాలు పన్ని కాశ్మీరు ఏరియాలోకి infiltrators ని చొప్పించడా నికి ఏ విధంగా ప్రయత్నము చేసినదీ మనము చూస్తున్నాము. పాకిస్తాను అమె రికా, బ్రిటన్‌ల సహాయము తీసుకొని, వారి ప్రోత్సాహముతో కచ్ ఏరియాలో సంప్రదింపులు జరుపుతూనే మరొక ప్రక్క కాశ్మీరుపైన దండయాత్ర సాగించ డానికి ఏ విధముగా కుతంత్రాలు పన్నినదీ చూస్తూనే వచ్చాము. సెప్టెంబరు ౫, ౬ తేదీల మధ్య చూసుకొన్నట్లయితే బ్రహ్మాండమైన పోరాటం జరిగింది. భారతదేశము భవిష్యత్తు ఏమి కాబోతున్నదనేది అందరికి ఎంతో ఆందోళన కల్గిం చినది. సెప్టెంబరు ౬ వ తేదీన మన విమానాలు వెళ్ళి అమెరికన్ సాబర్ జెట్ విమానాలను ఎదుర్కొని వాటిని ధ్వంసంచేసి ప్రతిఘటించగలిగామని ఈ మధ్య అర్జున్ సింగ్‌గారు ఢిల్లీలో యిచ్చిన press interview లో ఖచ్చితముగా చెప్పా రు. సోవియట్ యూనియన్ సహాయముతో మనము అమెరికన్ జెట్ విమా నాలను......

**Sri V. Ramachandrarao (Medchal):**—No Mig was used. The Indian Air Force did not use it.

**Sri Pillalamarri Venkateswarlu:**—I do not know where he got the information. Let him correct himself and proper information have If he wants any more information I can supply.

Sri V Srikrishna:—Air Marshal Arjun Singh said that nine Migs were used in Chamb sector. One was not there and the remaining are there in the Air Port.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — అర్జున్‌సింగ్‌గారి కంటె వీరికి ఎక్కువ information వుందే. అది వేరు విషయము అది House తేల్చుకోవచ్చు. అర్జున్‌సింగ్‌గారు ఢిల్లీలో ఇచ్చిన press interview లో చాంబ్ సెక్టార్‌లో 9 మిగ్ విమానాలు ఉపయోగించి అమెరికన్ సాబర్ జెట్ విమానాలను ఎదుర్కొన్నారని, ఒకటి పడిపోయిందని, మిగిలినవి మన fields లోనే వున్నవని చెప్పారు. ఒక మిలిటరీ ఆఫీసరు చెప్పిన విషయాన్ని కాదనడానికి రామచంద్రరావుగారికి ఇంత ఉత్సాహము, ప్రోత్సాహము ఎవరు ఇచ్చారో, ఎందువల్ల కల్గినదో నాకర్థముకావడములేదు. It is a fact It has to be agreed upon.

Sri V. Ramachandra Rao —rose.

Sri Pillalamarri Venkateswarulu —I am not going to yield

Mr Speaker —I do not know how far that statement is correct. Then, he says, Air Marshal Arjun Singh has made a statement about it. I am not in a position to say whether he is correct or not.

Sri Pillalamarri Venkateswarulu —It is correct It is there in black and white.

Sri V. Ramachandra Rao :—We have only 8 Migs

Sri Pillalamarri Venkateswarulu :—Even that information is wrong Even then he is not correct. అందువల్ల మనము సోవియట్ యూనియన్ సహాయముతో ఎదుర్కొన్నామని అనుకోడానికి ఏమీ అనుమానము లేదు. ఈ విషయాన్ని నేను చెప్పడముకాదు. కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ నాడార్ తమిళనాడులో tour చేసి 30, 40 బహిరంగసభలు పెట్టి వాటిలో చెప్పిన విషయాలు అనేకము వున్నవి. సోవియట్ యూనియన్ చేసిన సహాయాన్ని ఇక్కడ నేను బహిరంగముగా ఒప్పుకొంటున్నాను. "నాకు ధైర్యము వుంది. నన్ను camp follower అనో మరొకటనో అంటారనే భీతి నాకు ఎక్కడా లేదు" అని బహిరంగముగా, గంభీరముగా యిచ్చిన ఉపన్యాసాలను ఇక్కడ కూర్చొనివున్న కాంగ్రెసు సభ్యులయొక్క దృష్టికి తీసుకొని వస్తున్నాను. అందువల్ల ఇంత touching గా feel కావలసిన అవసరములేదు తప్పకుండా వారు సహాయము చేస్తున్నారు. చేశారు అనే విషయములో ఎవ్వరికి ఏమీ అనుమానము లేదు. సబ్ మేరీన్సు కోసము భారత ప్రభుత్వమునకు వారికి సంతకాలు జరిగినవి అనే విషయము పత్రికలలో చూశాము. మిగ్ విమానాలు మనకు ఇచ్చారని తెలుసు. వారు యిస్తామన్న డిఫెన్సు సామగ్రి పంపిస్తున్నారు. సోవియట్ యూనియన్ చేస్తున్న సహాయాన్ని చెప్పుకోవలసిన అవసరమువుంది. చేసిన సహాయాన్ని తప్పకుండా అభినందించాలి. దానిని దృష్టిలో పెట్టుకొని మిగతావారు ఏ విధమైన షరతులు లేకుండా సహాయము చేయాలి అని

విషయాన్ని మనము కోరాలి. ఈ రకమైన దృక్పథము ప్రతి భారతీయుడు అలవాటు చేసుకోవాలి. యునైటెడ్ నేషన్సులోను, సెక్యూరిటీ కౌన్సిల్‌లోను సోవియట్ రష్యా ఈనాడు కాదు 1947-49 నుంచికూడ కాశ్మీరు విషయములో ఏ రకముగా support చేస్తున్నదీ అమెరికన్, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కాశ్మీరుకు వేరే స్వతంత్ర ప్రతిపత్తి ఏర్పాటుచేసి భారతదేశమునుంచి చీల్చడానికి ఏ విధముగా కుట్రలు పన్నినవి మనకు తెలుసు. ఇంకొక విషయం స్పష్టముగా చెప్పాలి. ఈ రోజున పాకిస్తాన్‌కు అమెరికా, బ్రిటనులు సహాయము లేకపోతే భారతదేశముమీదకు దాడిచేసి వుండెడా అని అడుగుతున్నాను. 15, 18 వందల కోట్ల రూపాయల విలువచేసే ఆయుధసామగ్రిని పాకిస్తానుకు ఉచితముగా ఇచ్చినదని నా దగ్గరవున్న సమాచారము. మనకు 100 కోట్ల రూపాయల విలువచేసే సామగ్రి పనికిరానట్లు అలాంటివి మనకు ఇచ్చిన విషయము సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పారు. నెహ్రూగారు వున్నప్పుడు కూడా ఈ విషయానికి తీవ్రమైన అభ్యంతరం రైజ్ చేశారని చెప్పారు. అలా చేసినప్పుడు మీ మీద ఉపయోగించము అని చెప్పారు. దానిని భారత ప్రభుత్వం ఏ విధంగా నమ్మిందో నాకు అర్థం కావటంలేదు. ఇది నమ్మదగిన విషయం కాదు. నమ్మిందనికూడా నేనుఅనుకోను. మనం ఏమి చేయలేక మెదలకుండా ఊరుకొన్నామంటే అర్థం వుంటుంది. పాకిస్తాను కమ్యూనిజాన్ని అరికట్టుతుందిట, రష్యాను ఎదుర్కొని పోరాడుతుందిట. చైనాతో పోరాటానికి అమెరికా సహాయం చేస్తుందిట. పాకిస్తాన్ ఎక్కడ, రష్యా ఎక్కడ రష్యాతో పోట్లాడటం ఏమిటి? అమెరికాకు చేతకాక వియత్నాంలో దెబ్బలుతిని కొన్ని వందల విమానాలను నష్టపడుతున్నది అటువంటిది పాకిస్తాను సోవియట్ యూనియన్‌తో పోట్లాటకు, సోవియట్ యూనియన్‌లో కమ్యూనిజాన్ని అరికట్టటానికి సహాయం చేస్తున్నారట. ఇది నమ్మదగిన విషయం కాదు. మొదటినుండి పాకిస్తానుకు అమెరికా ఆయుధాలను సప్లయి చేసింది అంటే భారతదేశంతో వ్యతిరేకంతో చేసిందికాని కమ్యూనిజాన్ని అరికట్టటానికి కాదు. భారతదేశాన్ని గుప్పెట్లో పెట్టుకొని వారి విధానాలను భారతదేశంలో అమలు జరిపేదానికి అనుగుణంగా వత్తిడి తీసుకురావటానికి దురుద్దేశంతో సప్లయిచేసిందితప్ప మరొకటికాదు. ఈ అమెండ్‌మెంట్స్ గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు ఒక విషయంగురించి చెప్పారు. వారు మాట్లాడుతూ అమెరికా కాని, బ్రిటన్ కాని ప్రత్యేకంగా పాకిస్తానును బలపర్చినమాట వాస్తవమే కాని ఈనాడుచూస్తే వారి దృష్టిలో కొంత మార్పు వచ్చిందని చెప్పారు. సెక్యూరిటీ కౌన్సిల్‌లో సీజ్‌ఫైర్‌కు సంబంధించిన తీర్మానం తీసుకువచ్చినప్పుడు అమెరికా తీసుకొన్న వైఖరి ఏమిటి? యు. ఎన్. జనరల్ సెక్రటరీ తీసుకొన్న వైఖరిగురించి అమెరికా బలపరుస్తూ తీర్మానం తీసుకువచ్చినప్పుడు సోవియట్ రష్యా ప్రతిఘటించబట్టి ఆ తీర్మానం ఆచరణలోకి రాకుండా పోయింది. మొదటినుండి కాశ్మీర్ సమస్యను [illegible] సీజ్ ఫైర్ ఈ రెండింటిని ముడిపెట్టేదానికే అమెరికా ఈనాటికీ ప్రయత్నిస్తున్నది. అమెరికాలో [illegible] ఇచ్చిన ఏ స్టేటుమెంటు చూసినా ఇది లేకుండా

ఉన్నదా అని అడుగుతున్నాను. మన దేశంలోఉన్న పెద్దపెద్ద మోనోపలిస్ట్స్ వారి భావాలకు అనుగుణంగా అభిప్రాయాలను మార్చుకోవాలనే ఉద్దేశంతో కలరింగ్ ఇస్తూ ఇచ్చిన హెడ్ లైన్స్ తప్ప మరొక విషయం జాన్సన్ కానీ సెక్రటరీఆఫ్ స్టేట్ కాని ఇచ్చిన స్టేట్ మెంటు వున్నదాఅని అడుగుతున్నాను. ప్రెస్ లో వార్త సరిగా ప్రకటించబడలేదని, సెక్యూరిటీ కౌన్సిల్ లో అమెరికా ప్రతినిధి ఇచ్చిన ఉపన్యాసంలో మందలించారనే వార్తలు విని మనం తృప్తిపడుతున్నాము కాని ఏ పెద్ద అధికారి అయినా ఇది జాన్సన్ కాని ఆయన సెక్రటరీ ఆఫ్ స్టేట్ కాని ఇచ్చేది కాదని చెప్పిన ఘటన ఎక్కడైన వుందా అంటే లేదని స్పష్టంగా కనిపిస్తోంది అమెరికా బ్రిటన్ లు కాశ్మీరును భారతదేశం నుండి విడదీసి స్వతంత్ర ప్రతిపత్తి ఏర్పాటు చేయాలని, కొంత భాగాన్ని పాకిస్తానుకు ఇవ్వాలని, కొంత భాగాన్ని ఇండియాకు ఇవ్వాలనే దురుద్దేశంతోనే మొదటి నుండి కుట్రలు పన్నుతున్నాయి. కొంతకాలం ప్లెబిసైట్ అన్నప్పటికీ, మరొకసారి మరొకటి అన్నప్పటికీ వారు దానిని స్వతంత్రంగా వుంచాలనే ఉద్దేశాన్ని మాత్రం విడిచిపెట్టలేదు. ఈ విషయాన్ని మనం మరచిపోరాదని మీదృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు పాకిస్తాను కొన్ని వందల ప్లేన్స్ను పోగొట్టుకన్నది, నాదగ్గరవున్న సమాచారం బట్టి మూడోవంతు ప్లేన్స్ నష్టపడిందని తెలుస్తున్నది, టాంక్స్ కూడా పోగొట్టుకున్నది ఇవన్నీ రిప్లేస్ చేసుకోటానికి టర్కీ ద్వారా ఆయుధాలు, ఇరాన్ ద్వారా ఆయిల్ సంపాదించటానికి ప్రయత్నిస్తున్నది. టర్కీ ద్వారా రావటంలేదన్న విషయాన్ని మనం అంగీకరించలేము టర్కీ ద్వారా రాకపోతే సీటో, నాటో ద్వారా రాకపోతే పాకిస్థానుకు ఆయుధాలు ఎక్కడ్నుంచి వస్తున్నాయి? పాకిస్థాను ఇన్నిసార్లు సీజ్ ఫయిర్ లైన్ ను అతిక్రమించిడంటే, ఏధైర్యంతో, ఎట్లా ఉల్లఘించింది? దీనికి వెనకాల ఏదేశాల ఆయుధాల మద్దతు లేకపోతే ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రోత్సాహ ప్రోద్బలాలు లేకపోతే ఏధైర్యంతో ఉల్లంఘిస్తున్నదని ప్రశ్నిస్తున్నాను. ఈనాటివరకు కూడా పాకిస్థానుకు బ్రిటన్ అమెరికాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహాయం చేస్తూనే వున్నవి. టర్కీ ఆయుధాలను పంపలేదని చెప్పటంతో సరిపోతుందా? పాకిస్థానుకు ఇచ్చిన ఆయుధాలు భారతదేశానికి వ్యతిరేకంగా వాడబడవని అమెరికా చెప్పింది, కాని భారతదేశం లోని ప్రజానీకం మీద బాంబులు వేసి నాశనం చేయటానికి, మనయొక్క స్వతంత్ర ప్రతిపత్తిని అపహరించటానికి, సమగ్రతను పెస్త పరచటానికి అవి ఉపయోగపడ్డాయని ఈరోజు మనం చూశాము. ఇది పరోక్షంగా అమెరికాకు తెలుసునని పత్రికలలో చూచాను, అప్పటి ప్రెసిడెంటు, మేము భారతదేశముపై వ్యతిరేకంగావాడముఅని చెప్పినమాట వట్టి బీటిమాటగా తయారైనది టర్కీ ఈనాడు ఆయుధాలను ఇవ్వటం లేదంటే ఎలా నమ్మాలి? ఎవరూ ఇవ్వకపోతే దేనిని ఆధారం చేసుకొని, ఎవరి మద్దతుతో ఇన్నిసార్లు సీజ్ ఫయిర్ లైన్ ను అతిక్రమించడం జరిగినదనే విషయం ఆలోచించాలి. కంతకూ పాకిస్థాన్ వెనుక ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదులు వున్నారన్న విషయాన్ని మనం విస్మరించరాదు. చాలా జాగ్రత్తగా వుండాలని మున్ముందు,

మంత్రిగారు చెప్పారు మనదేశ భవిష్యత్తుకు సంబంధించి సమగ్రతకు సంబంధించి చాలా జాగ్రతగా వుండాలి, వున్నాము. మాకుసంబంధించినంతవరకు కార్మిక వర్గం—అనేకమందిని తీసేస్తున్నప్పటికీ, అనేక కష్టనష్టాలు వచ్చినప్పటికీ, అనేక బెదిరింపులు వచ్చినప్పటికీ, జీతాలు పెరగక పోయినప్పటికీ ఫ్యాక్టరీలలో ఉత్పత్తిని అధికం చేయడానికి కృషి చేస్తున్నది. ఆహారధాన్యాల విషయంలో అధికోత్పత్తి సాధించటానికి కృషిచేస్తున్నది. ఈమధ్య వెస్ట్ బెంగాల్ నుండి ఒక రిపోర్టు వచ్చింది, వందలాది టన్నుల ఆహారధాన్యాలు పాకిస్థానుకు పంపబడుతున్నాయనే రిపోర్టు వచ్చింది, ఒక ప్రక్క దేశభక్తి అని చెబుతూ నినాదాలు ఇస్తూనే మరోప్రక్క పాకిస్థానుతో వ్యాపారం జరుపుతున్న పెద్ద పెద్ద క్యాపిటలిస్టు భారతదేశంలో వున్నారు. అలాంటివారిని ఇంకా జైళ్లలోకి ఎందుకు పెట్ట లేదో అర్థం కావటంలేదు. మన సమగ్రతకు భంగం కలిగిస్తున్న వారు పాకిస్థాను తోలుబొమ్మలు, అమెరికా బ్రిటన్ సామ్రాజ్యవాదులు అన్న విషయం మరచిపోరాదని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

*Mr Speaker* -The resolution before the House is with regard to the praising and to record our sense of approciation in the course of the fight for the defence of cour ountry and at the same time pay homage to such of those who have laid down their lives for the cause o the country I want that this resolutuon be passed without dissenting voice.,You have given notice of two amendments and Mr. Gopalakrishnayya has given noice of two amendments The Chief Minister while moving the motion made a reference about the amendments It is better if wo do not express in the form of a resolution as to what we feel about the attitude of either America or Britian or about the gratitude we have to show to Russia If you press the amendments, the first thing I have to do is to put them to vote. If the Government agrees, it is well and good So far as the views are concerned, there are number of people not only in this House but also outside who agree with your views The question is whether it should be clubbed with the main resolution or whether it should come in the form of a separate resolution Please consider about this I do not want this resolution to be passed with any dissenting voice P.ease consider this in consultation with the Leader of the House and other friends

*Sri Pillalamarri Venkateswarulu*—I will also consult my party people.

*Mr. Speaker*—So far as quitting of Commonwealth is concerned, Mr. Gopalakrishnayya has given a separate resolution. We have noticed it when the Business Advisory Committee met, other wise I would have decided about it I will have to consult the Chief Minister and others and see that I can allot time. So far as this is concerned, you please consider this thing.

*Sri Pillalamarri Venkateswarulu*—It can be decided very easily. I do not think, there is any difficulty at all,

అధ్యక్షా-మీరు చెప్పిన విషయాలు చాలా సవ్యంగానే ఉన్నాయి వీలయినంత వరకు unanimous గానే pass చేయడానికి ప్రయత్నిస్తాం ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాలలో అభిప్రాయ భేదాలు ఉన్నాయని చెప్పనక్కరలేదు. అయినప్పటికి it can be decided very easily అందువల్ల యిప్పుడు మనం చేయబోయే తీర్మానం ప్రత్యేకంగా మనసైనికుల ధైర్యసాహసాలను అభినందిస్తూనే కాదు. మన ప్రధాన మంత్రిగారు చెబుతూనే ఉన్నారు. Cease Fire యింకా అమలులోకి సరిగ్గా రాలేదని చెబుతున్నారు. ఎప్పుడు ఏమిఅవుతుందో చెప్పడానికి ఆస్కారము లేదు. కొన్ని వందలసార్లు cease fire ను ఉల్లంఘించడం జరుగుతూనే వున్నది. అయితే యీ సందర్భంలో మనం ఆలోచించవలసినది ఒక్క పాకిస్థాన్ కే యింత దౌర్జన్యం సైనికంగా చేయడానికి అవకాశం వుందా? లేక దీని వెనకాల ఆంగ్లో-అమెరికన్ మద్దతు వుందా లేదా అనేది మనం ఖచ్చితంగా ఆలోచించాలి. యీనాటికీ పాకిస్థాన్ దురాక్రమణ సాగుతూనే వుంది అందుచేత పాకిస్థాన్ యితరుల మద్దతుతోనే యీవిధంగా చేస్తోందని అందరు అంగీకరించిన విషయం 1700 కోట్ల రూపాయం విలువగల అమెరికన్ ఆయుధాలు పాకిస్థాన్ పొందినట్లు యీనాడు స్పష్టం అయిపోయింది. కాశ్మీరు భారతదేశంలో ఒక భాగంగా వుండగలదా అన్నదే పరిష్కరించ వలసిన విషయం అని చెబుతున్నారు. ఈ ఆంగ్లో-అమెరికన్ కుట్రదారులు పాకిస్థాన్ భారత దేశాలు రెండూ కూర్చొని పరస్పరం సలహా సంప్రదింపులు చేసుకోకుండా రాజీ కుదరకుండా చేస్తున్నారన్న విషయం మరచి పోకూడదు. అయితే యీ సందర్భంలోనే స్వతంత్రపార్టీ యీసమస్యా పరిష్కారము గురించి కొన్ని సూచనలు చేసింది. దీనికి ప్రత్యేక ప్రతిపత్తి వుండాలని దానికి తగిన కృషి చేయాలని రాజకీయంగా స్వతంత్రపార్టీ తీర్మానాలు చేసింది. వారి నాయకులు శ్రీ సి. రాజగోపాలాచారి పత్రికలలో వ్రాస్తున్నారు ఇవన్నీ జరుగుతూనే ఉన్నాయి. మనం వారు చెపేటటువంటి విషయాలన్ని అవగాహన చేసుకుంటే ఏవిధమైన పరిష్కారాన్ని అయితే అమెరికావారు కోరుతున్నారో స్వతంత్రాపార్టీ యొక్క తీర్మానం కూడా అందుకు దోహదం చేస్తుందని వేరే చెప్పనక్కరలేదు. మనదేశ స్వాతంత్ర్య ప్రతిపత్తికే భంగం కలిగేటటువంటి అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

(Mr. Deputy Speaker in the Chair)

ఈ సమస్యా పరిష్కారానికి యీవిధమైన వాదనలుచేస్తుంటే మనభారత దేశం ఎక్కడవుంటుందో ఆలోచించాలని కోరుతున్నాను. అసలు యీ సమస్యను తెచ్చిపెట్టింది ఎవరు? యుద్ధానికి పురిగొల్పింది ఎవరు? యుద్ధానికి భారతదేశం దిగిందా? దిగలేదా? మన భారతదేశం శాంతియుతంగా జీవిస్తూ మనదేశం ఆర్థిక అభివృద్ధికి ప్రయత్నిస్తున్నామే, అటువంటి భారతదేశంమీద యుద్ధానికి పురిగొల్పినదిఎవరో యిష్టంవున్నా యిష్టంలేకపోయినా అంగీకరించక తప్పదు. ఖాన్, కాశ్మీరు సమస్య పరిష్కారం అయ్యేవరకు యీ యుద్ధం సాగిస్తామని చెబుతున్నా

సమయములో, దీనికిగాను బ్రిటన్, అమెరికాల నుండి ఆయుధాలు విరివిగా దొరుకుతుండేసమయంలో స్వతంత్రపార్టీ యీరకం అయిన తీర్మానాలు చేయడం ఏమాత్రమూ సవ్యంగాలేదని నేనుఅభిప్రాయపడుతున్నాను. అందువల్ల ఆ రకంగా కాకుండా అసలు కాశ్మీరులో వున్నటువంటి పాకిస్థాన్ సైన్యాలు అన్ని infiltrators తో సహా భారత భూభాగమునుండి withdraw చేయవలసిన అవసరం వున్నది. ఆవిధంగా withdraw చేసినతరువాత అదీకూడా భారత్‌కు పాకిస్థాన్‌కు మధ్యఉన్న తగాదాలన్నింటిని పరిష్కారం చేసుకోవడానికి శాస్త్రిగారు సిద్ధంగా ఉన్నారు. అయితే ఈ సందర్భములోనే మనం ఆలోచించవలసిన విషయమేమిటంటే కేంద్రానికిగాని, భారతదేశానికిగాని, మేము యిచ్చిన యీ అంశాన్నికూడ అంగీకరించినట్లయితే ఏమిఇబ్బంది వస్తుందని అడుగుతున్నాను. "Aided and abetted by the Anglo-American imperialists who are still supporting Pakistan with modern arms" అనే విషయం స్పష్టంగా అగుపడుతూనేవుంది. 1700–1800 కోట్ల రూపాయలవిలువగల ఆయుధాలు సరఫరా చేయగా లేనిది ఆ విషయం యిందులో ఎందుకుచెప్పకూడదు? ఈనాడు American attitude లో క్రొత్తగా వచ్చినమార్పేమిలేదే? భారత దేశం తీసుకున్న వైఖరిని ఖచ్చితంగా సమర్ధించి దానికి అండదండలుగా సోవియట్ యూనియన్ వుండబట్టే అమెరికాలోని కొద్దిమందయినా భారతదేశ వైఖరిని అర్థం చేసుకొన్నారుకాని లేకపోతే ఆ రకంగా రాకపోను. ఏ దేశం అయిననరే తనకాళ్లమీద నిలబడవలసిన అవసరం వుంది. ఈ విధంగా అమెరికా ఆయుధాలను సరఫరాచేసింది. బ్రిటన్ కుతంత్రాలనుపన్నింది. ఈ విషయాన్ని మనం స్పష్టంగా అంగీకరించవలసిన అవసరంవుంది. బ్రిటన్ అమెరికన్ సామ్రాజ్యవాదులు ఏమిఅయినా బెదరింపులు చేసుకోవచ్చును. అందుచేత యీ ammendment ను తప్పకుండా అంగీకరించాలి. మేమేకాదు. కాంగ్రెసు పార్టీతరఫున కామరాజనాడార్ కాంగ్రెస్ అధ్యక్షులు స్పష్టంగా చెప్పారు. ఈవిషయాన్ని నేనుతీర్మానంరూపంలో స్పష్టంగా పెట్టదలుచుకున్నాను. మరి యీ సందర్భంలోనే మనకు సోవియట్ యూనియన్ చాలా సహాయం చేసింది. పాకిస్తాన్‌ను ఎదుర్కొనడానికి ఆంగ్లో అమెరికన్ కుట్రలను వమ్ముచేయడానికి అవసరం అయిన సహాయం చేస్తుందని ఎవరుకాదనలేరు. అంతేకాకుండా జనసంఘనాయకులుకూడా సోవియట్ యూనియన్ చేసిన సహాయాన్ని appreciate చేశారు. భారతదేశంలో స్వతంత్రపార్టీతప్ప మిగతావారందరూ సోవియట్ యూనియన్ చేసినసహాయ్యాన్ని appreciate చేస్తూవుంటే దానినే తీర్మానంలో ఎందుకు పెట్టకూడదు? తీర్మానంలో పెట్టితే ఏరకం అయిన నష్టంవస్తుందని నేను ఈరోజున అడుగుతున్నాను. ఇక రెండవవిషయం ఏమంటే బ్రిటన్ మనపై ఎన్ని కుతంత్రాలు పన్నినా, అమెరికా మనకు వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు ఎన్ని ఆయుధాలు సరఫరాచేసిన కూడా స్వతంత్రపార్టీమాత్రం మన విదేశాంగవిధానం మారకూడదని అంటోంది. నేను ఈవేళ ముఖ్యంగా చెప్పదల్చుకొనేదేమంటే ఉన్న వాస్తవిక పరిస్థితులను recognise చెయ్యండిఅని.

యీరోజున స్వతంత్రపార్టీ వైఖరి ఎలాగవుందంటే భారతదేశం అమెరికా చెప్పు చేతుల్లోకి పోవాలని చెబుతోంది. గాని మన తటస్థవైదేశిక నీతివలనే మనం యీనాడు పాకిస్తాన్ దాడిని త్రిప్పికొట్టగలిగాము అన్నసంగతి మరచిపోరాదు. భారతదేశంలోని కాంగ్రెస్ పెద్ద నాయకులు కూడా యీ విషయాన్నే చెబుతున్నారు ముఖ్యంగా యీ విదేశాంగ విధానంవలన మనకు తూర్పు యూరప్ దేశాలనుంచి అండదండలు సహాయ సహకారాలు లభిస్తున్నాయి ఈ విషయాన్నికూడా చర్చించి తీర్మానంలో include చెయ్యాలి. ఒకవైపున పాకిస్తాన్ సైన్యాలువచ్చి మన దేశభూభాగంపై ఆక్రమణ జరిపినాకూడా నోరు మూసుకుని కూర్చున్నాము. బ్రిటన్ అమెరికాలు భారతసైన్యాలు కేవలం ఆత్మరక్షణకోసం లాహోరు సెక్టార్ వైపు వెళ్లగానే గగ్గోలుపెట్టి భారత్ పాకిస్తాన్‌పై దాడిచేసిందని ప్రచారం ప్రారంభించారు United Nations లో దీనిని ఒక రాజకీయ సమస్యగా చేసి తమకు అనుకూలంగా యీ సమస్యను పరిష్కారం చేసుకోవాలని భారత్‌పై ఒత్తిడి తెస్తున్నాయి. భారత దేశాన్ని యీ విధంగా ప్రతి చిన్న విషయంలో చాలా చిక్కులలో పెట్టడానికి ప్రయత్నించడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ విషయాన్నే మనం యీ నాడు గుర్తించాలని కోరుతున్నాను. ముఖ్యంగా మనం Commonwealth నుంచి తొలగవలసిన అవసరాన్ని గురించి గోపాలకృష్ణయ్యగారు amendment యిచ్చారు మనం Commonwealth నుండి వైదొలగవలసిన అవసరం యీ నాడు ఎంతైనావుంది యీ Commonwealth లో భారత దేశము వుండడంవల్ల భారతదేశంకంటే బ్రిటన్‌కే ఎక్కువ లాభాలు చేకూరుతున్నాయి మనకు బ్రిటన్‌లో 1500 కోట్ల విలువగల స్టెర్లింగు నిల్వలువుండగా అది యీ నాడు రానురాను దిగజారిపోయి యిప్పుడు ఏమీలేని పరిస్థితికి వచ్చింది రిటైర్ అయిన బ్రిటన్ అఫీసర్లు పెన్షన్ల క్రింద 360 కోట్ల రూపాయలు తీసుకున్నారు, అనేక విధాలుగా ఆ డబ్బును కాజేయడం జరిగింది. ఈ రోజున మనకున్న వ్యాపారం అంతాఎక్కువగా తూర్పు యూరప్ దేశాలలోనే జరుగుతుంది. Commonwealth దేశాలతో మన వ్యాపారం బాగా తగ్గిపోయింది. యిప్పుడు బ్రిటన్ కూడా First rate power గా లేదు. యిప్పుడు ఏ third rate power గానో వుంది. యీ Commonwealth గనుక బ్రద్దలైపోతే అది ఒక మామూలు చిన్నదేశంగా తయారవుతుంది మనం స్వాతంత్ర పోరాటం జరుపుతున్న రోజులలో మనను అనేక విధాలైన నిర్బంధ విధానాలకు గురిచేసింది. అటువంటి బ్రిటన్‌పై మనకు ఎందుకింత consideration వుండాలో నాకు అర్థం కాలేదు. నేను ముఖ్యమంత్రిగారిని అడిగేది ఏమిటంటే మనం కామన్వెల్తునుంచి పోతే బ్రిటన్ చేయగలిగింది ఏమిటి ? ఏదో 15 కోట్ల రూపాయలు మనకు ఉచితంగా సహాయం చేస్తున్నట్లు ఒక ప్రకటన వచ్చింది, యదార్థంచూస్తే అదికూడా యివ్వడంలేదని బ్లాక్ చేసినారని మరునాడు పత్రికల్లో వచ్చింది. ఏరకంగానూ బ్రిటన్ మనకు తోడ్పడడం లేదనే విషయం మనకు స్పష్టంగా తెలుస్తూనేవుంది. పైగా ప్రతివమస్యమీద బ్రిటన్ మనకు వ్యతిరేక వైఖరిని తీసుకుంటున్నది. తొడిపింయా విషయం తీసుకుంటే-అక్కడ [illegible]

వ్యతిరేకంగా మిగతావారు అంతా పోరాటం జరుపుతూవుంటే బ్రిటన్ మాత్రం స్మిత్ ప్రభుత్వంమీద ఎటువంటి చర్యలూ తీసుకోలేదు, కాని ఏడెన్‌లోనూ మిగతా చోట్లా స్వతంత్ర పోరాటాలు అణచడానికి మాత్రం చర్యలు తీసుకుంటూనేవుంది. ఈ రకంగా అన్ని దేశాల యొక్క స్వాతంత్ర్యాలను అపహరిస్తూనేవుంది. దాని విధానాల్లో ఎట్టి మార్పు రాలేదు. సామ్రాజ్యవాదుల విషయంలో అటువంటి మార్పు ఎన్నటికీరాదు. పులి మచ్చలు ఎట్లాగైతే మారవో అట్లాగే సామ్రాజ్య వాదుల విధానాలు ఎప్పుడూ సామ్రాజ్యవాదానికి అనుకూలంగానే వుంటాయి కాని మరో విధంగా మారవు అనే విషయం నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కనుక మీరు బాగా ఆలోచించి, ఈ యిచ్చినటు వంటి అమెండు మెంటులన్నీకూడా ఏదో రూపంలో—ఈ రూపంలో లేకపోతే మరో రూపంలో అయినాసరే, తప్పకుండా తీర్మానంలోచేర్చి యిక్కడ మన అభిప్రాయాన్ని కేంద్రానికి వ్యక్తం చేయాల్సిన అవసరంవుంది. కేంద్రానికి వ్యక్తం చేసినంతమాత్రాన వచ్చేనష్టం ఏమీ లేదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు.—అన్ని విషయాలు చెబుతున్నారు కాని, చైనా విషయం చెప్పరేం?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—చెప్పబోతున్నాను. అయినా చైనా గురించి చెప్పలేదనే అనుమానం అప్పారావుగారికి వస్తుందని అనుకోలేదు. రామచంద్రరావుగారో, కొండయ్యగారో ఈ ప్రశ్న raise చేసివుంటే ఏమోగాని అప్పారావు గారు ఈ ప్రశ్న అడగడం ఆశ్చర్యంగావుంది. చైనా గురించి 1962 సంవత్సరం నుండి చూస్తూనే వున్నాం అనవసరంగా, undeclared గా మన మీద యుద్ధంచేయడం, దాన్ని ఏదోవిధంగా సర్దుబాటు చేసుకొనే ఉద్దేశ్యంతో కొలంబో proposals ను మనం అంగీకరించినప్పటికీ చైనా మాత్రం వాటికి అంగీకరించకుండా ఆదేరకమైన పరిస్థితిని ఈ నాటికి కొనసాగిస్తూనే వుండడం జరుగుతోంది. అంతేకాకుండా నిరంకుశాధికారంలోవున్న పాకిస్తాన్‌తో అమెరికా బ్రిటన్‌ల సహాయంతో నిలబడినట్టి పాకిస్తాన్‌తో చైనా ఈ నాడు సంబంధాలు పెట్టుకొని, పాకిస్తాన్‌ను ఒక బ్రహ్మాండమైన దేశంగా చేస్తోందంటే దానికి కారణం ఒక్క చైనావాళ్ళు చెప్పవలసిందే కాని మిగిలిన వాళ్ళెవ్వరూ చెప్పే పరిస్థితులు లేవు. చైనా ఎందువల్ల యిట్లా చేస్తుందో నేను మాత్రం చెప్పలేను. అది తెలుసుకోవాలంటే ఆ చైనా వాళ్ళదగ్గరకే పోయి తెలుసుకోండి. నాకు తెలిసినంతవరకూ చైనా విధానాలన్నీ భారతదేశాన్ని యిరుకున పెట్టే విధంగానే వున్నాయి, చైనా విధానాలన్నీ భారతదేశానికి అవ్యతిరేకంగానే వుంటున్నాయి నిన్నగాక మొన్న పాకిస్తాన్ cease fire కు ఒప్పుకొనే సమయంలో చైనా వచ్చి "సిక్కిం బోర్డరులో మీరు కట్టిన కట్టడాలన్నీ పడగొడతారా సరే, లేకపోతే మూడురోజులలో మీమీద దండయాత్ర చేయబోతున్నాం" అని ఒక ultimatum issue చేసిందంటే ఏమనుకోవాలో నాకేమీ అర్థంకావడం లేదు. పాపం, ఆ ultimatum అమలుజరుపలేదనుకోండి. అంతేకాకుండా

మనం గొర్రెలను ఎత్తుకు పోయామట! అందుకని మరో ultimatum యిచ్చింది. అందుకనే 800 గొర్రెలను, వాటి మెడలో "మమ్మల్ని తిని శాంతిని రక్షించండి మిగిలిన ప్రజల జోలికి పోకండి" అని బోర్డులు కట్టి పంపించాము. చైనావారి విధానాలు గాని, వారి పద్ధతులు గాని, ఏ రకంగాను అంగీకరించడానికి గాని సమర్థించడానికి గాని వీలులేకుండా వుంది. మాకు సంబంధించినంత వరకూ చైనా విధానాలను మేము పూర్తిగా ఖండిస్తున్నాం; వ్యతిరేకిస్తున్నాం. ఒక్క భారతదేశానికే కాకుండా మొత్తం ప్రపంచశాంతికే భంగం కలిగించే విధంగా వున్నాయి చైనా విధానాలు అని మేము చెప్పినాము. అందువల్ల మేము చైనాకు మద్దతు యిస్తున్నామనే అనుమానం అప్పారావుగారికి గాని, లేక మరొకరికి గాని వుండాల్సిన అవసరంలేదు.

ఈ రోజున కొన్ని సమస్యలు మన ముందు వున్నాయి. అమెరికా బ్రిటన్‌ల పట్ల మన వైఖరి ఎట్లావుండాలి? సోవియట్ యూనియన్ మనకు సహాయం చేస్తున్నప్పుడు దాన్ని మనం అభినందించాలా లేదా? అనే సమస్యలు మన ముందు వున్నాయి. కామన్వెల్తులో వుండడం వల్ల లాభంలేకపోగా అనర్థమే ఎక్కువగా ఉండడంవల్ల, కామన్వెల్తు యితర దేశాల స్వాతంత్ర్యాన్ని ఈ నాటికీ అపహరిస్తూ వుండడంవల్ల దాన్ని మనం వ్యతిరేకించాలి. మనం దానినే అంటిపెట్టుకొని వుండాల్సిన అవసరం ఏముంది? కనుక బయటికి పోవాలనికోరుతున్నాను.

మన జవానులు వీరోచితంగా పోరాడినందుకు, ఎంతో ధైర్యోత్సాహాలు ప్రదర్శించినందుకూ అనేక త్యాగాలు చేసినందుకు తప్పకుండా వారిని మనం అభినందిస్తున్నాం. ఈ నాటికీ ఇంకా Cease Fire Line నిశ్చయం కాకుండా వున్న ఈ పరిస్థితులలో యిది ఎంత దూరం పోతుందో చెప్పలేము. మనం ఎంతటి త్యాగాలు చేయడానికైనా సిద్ధంగా ఉండాలి. మన దేశానికి ఎటువంటి నష్టం కలక్కుండా మనం చూసుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తూ, ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, దీనితోపాటు మేము పెట్టిన అమెండుమెంటులన్నీ కూడా జాగ్రత్తగా ఆలోచించి — ఏదో ప్రతిపక్షం వారు యిచ్చారనే ఉద్దేశ్యంతో కాకుండా, మీ కాంగ్రెసు నాయకులు, మీ కాంగ్రెసు అధ్యక్షులు యిచ్చినటువంటి వుపన్యాసాలన్నిటినీ దృష్టిలో పెంచుకొని ఈ అమెండుమెంట్లన్నిటినీ గురించీ మీరంతా ఆలోచించి బలపరచి, వాటన్నిటితోనూ ఒక సమగ్రమైన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించేటట్లు చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సి కొండయ్య:— అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు పెట్టిన ఈ తీర్మానంతో నేను హృదయపూర్వకంగా అంగీకరిస్తున్నాను. ఇది వివాద రహితంగా pass అవుతుందని మొదట అభిప్రాయపడ్డాను, కాని తరువాత కొన్ని అమెండుమెంటులు వచ్చాయి. ఆ అమెండుమెంటులన్నీ పెద్ద ప్రాధాన్యతగలవి కాకపోయినా, ఆయన ఉపన్యాసంవిన్న తరువాత కొన్ని దురభిప్రాయాలు

దేశంలో ప్రాకకుండా వుండడంకొరకు ఈ అమెండు మెంటుల గురించి నేనుకూడా కొంత ప్రస్తావించదలిచాను. అసెంబ్లీలో యిటువంటి ఉపన్యాసాలు చేసినప్పుడు అవి పత్రికల్లో పడతాయి. తీర్మానంలో ఒకటి జరుగుతూవుంటే, అది అర్థం చేసుకోలేక ప్రభుత్వం యింకొకటి చేస్తోందనే దురభిప్రాయం ప్రజలలో ప్రాకకుండా వుండడానికిగాను నేనీ ప్రస్తావన తెస్తున్నాను. మిత్రులు వెంకటేశ్వర్లుగారు ప్రత్యేకంగా నా పేరుచెప్పారు. చాలా సంతోషం. నాకు అర్థంఅయినంతవరకూ మొగమాటానికి వెళ్ళకుండా, నిష్పక్షపాతంగా మాట్లాడుతూవుంటాను. బహుశః అది వాళ్ళకు బాధ తెస్తుంది! అసలు వాళ్ళ policies గురించి వాళ్లు చెప్పకోకుండా, కామరాజ్ గారిని చూడండి లేక మరొకరిని చూడండి అని చెబుతూ వుంటారు, వాళ్ళకదొకపాట. ఖచ్చితంగా వాళ్ల policy మీద వాళ్లకు నమ్మకం వుండి, యిది మా policy అని చెప్పుకోమనండి మాకు అభ్యంతరంలేదు. కాని వారి policy ని కాంగ్రెసులో కొంతమంది బలపరుస్తున్నట్లు, మరికొంతమంది వ్యతిరేకిస్తున్నట్లు, కాంగ్రెసులో కొంతమంది అభివృద్ధికాములువున్నట్లు, కొంతమంది అభివృద్ధి నిరోధకులువున్నట్లు మాట్లాడడం—అదొక నాటకం. ఆ నాటకానికి సంబంధించినదే ఆ భాషకూడాను. అటువంటి సందర్భాలు వచ్చినపుడు నాకు మొగమాటాలులేవు, నాకు అర్థం అయినంతవరకూ నిర్మొహమాటంగా చెప్పడానికి ప్రయత్నంచేస్తాను. ఇప్పుడు వారి ఉపన్యాసంలో చెప్పినట్లు ఆంగ్లో-అమెరికన్సు పాకిస్తాన్ విషయంలో చూపిన మెత్తదనానికి వారిని ఎవరూకూడా క్షమించడంలేదు. ఎవరూ హర్షించడంలేదు, మంచిదని చెప్పడంలేదు. కాని "ఆంగ్లో అమెరికన్సు గత 15 ఏళ్లుగా పాకిస్తాన్‌కు ఆయుధాలుయిస్తూ, ఉద్దేశ్యపూర్వకంగా, దుర్మార్గంగా భారతదేశంమీదికి దాడికి పాకిస్తాన్‌ను ప్రోత్సహించారని వీరు చెబుతున్నారు. ఇది చాలా విపరీతమైన విషయం. అందుకని దీన్ని స్పష్టంగా చెప్పవలసిన అవసరంవుంది. అయితే దేశప్రజలంతా అనుకుంటున్నట్లు భారతప్రభుత్వం భావిస్తున్నట్లు పాకిస్తాన్ దురాక్రమణ అది కేవలం ఒంటరిగా చేసింది మాత్రంకాదు. పాకిస్తాన్‌కు ప్రోత్సాహంయిచ్చిన ప్రధానమైన దేశం చైనాయే అని తెలుసుకోవాలి. మంత్రిగారు point-out చేసేవరకూ వెంకటేశ్వర్లుగారు ఆ విషయం చెప్పకపోవడం, విస్మరించడం అనేదిచాలా తీవ్రమైన విషయం. ఆ అసలు విషయాన్ని విస్మరిస్తే ఏ దేశాన్నయితే మనం రక్షించుకోవాలని అనుకుంటున్నామో, ఆ దేశానికి తీవ్రమైన అపచారంచేసిన వాళ్లమవుతాం. చైనా యిలా ఎందుకుచేస్తోందో చైనాయే చెప్పాలిగాని ఆయన మాత్రం చెప్పలేరట. పోనీచెప్పలేకపోతే అదికూడా తీసేద్దాం. కాని జరిగిందేమిటంటే మనం ఎట్లా అయితే చైనాను 1962 వరకూ మిత్రదేశం అనినమ్మామో, చేతులు కలిపామో, ఘనాతులు నాకేమో, ఆ దేశనాయకుల్ని ఈ దేశంపిలిచి ఊరేగించామో, అదే విధంగా అదే పొరపాటుతో ఆంగ్లో—అమెరికన్స్, ముఖ్యంగా అమెరికన్సు పాకిస్తాన్‌కు help చేశారు. పాకిస్తాన్‌కు ఆయుధ సహాయంచేసి నట్లైతే అది చైనా, రష్యాలముందు నిలబడగలుగుతుందనే misconception తో, wrong political analysis తో, wrong strategy తో పాకిస్తాన్‌కు వాళ్లకొంది

ఆయుధాలుయిచ్చి, పాకిస్తాన్‌ను strengthen చేశారు This is historical truth, strategical truth, where America have failed, we also failed with regard to China, ఇంకో చిన్నవిషయంకూడా చెబుతాను రష్యన్సు ఇండోనేషియన్ ఆర్మీకి పదేళ్లనుంచి ఆయుధాలు యిస్తున్నారు చాల modern ఆయుధాలు యిచ్చారు. ఈరోజు అదే ఆర్మీ ఇండోనేషియన్ కమ్యూనిస్టుపార్టీ మీద నిరంతరం దాడి చేస్తున్నది దీన్ని రష్యన్సు ప్రోత్సహించారా? ఇండోనేషియన్ కమ్యూనిస్టు పార్టీని హతమార్చమని ఒక అగ్రిమెంటు ఏమైనా చేసుకొని ఆ సహాయం చేశారా? కాదని నేననుకుంటున్నాను. వాళ్లకు ఇండోనేషియా ఎందుకైతే పనికివస్తుందని ఊహించారో అందుకది long run లో ఉపయోగ పడలేదు. ఇంకొకరకంగా అది slip అయింది ఈ రోజున అదే ఆయుధాలతో ఇండోనేషియన్ కమ్యూనిస్టు ఉద్యమాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అదేరకంగా పాకిస్తాన్ Communism నకు వ్యతిరేకంగా పనికివస్తుందని Anglo-Americans ఊహించడంలో తప్పు ఉన్నదన్నట్లయితే I am one with Mr. Venkateswarlu. Political గా ఏదో wrong, wrong stracgty వేశారన్నట్లయితే corrrect కావచ్చు. కాని ఉద్దేశపూర్వకంగా యీవేళ ఇండియాను ధ్వంసం చేయడానికి చేశారు అన్నప్పుడు facts ను మనం సంహరం చేయవద్దు, వాటికి యింకో కలరు యివ్వవద్దు Facts ను facts గానే చెప్పుకుందాము. మనకు యిష్టంలేకపోతే ఏ దేశంతోనైనా ఒడంబడికను తేల్చుకుంటాం యిష్టం వున్నట్లయితే దానిని పెంచుకుంటాం నేను యింకో ప్రశ్నకూడా వేస్తాను 1962 లో చైనా మనమీద దండయాత్ర చేసినప్పుడు ప్రపంచంలో శాంతి కాముక దేశాలన్నిటికీ స్వాతంత్ర్య ప్రియులందరికీ మనం చేతులు ఎత్తి విజ్ఞప్తి చేశాము. మా దేశాన్ని రక్షించండని, ఎవరు వచ్చారు. అందుచేత భారతదేశాన్ని ఏదోరకంగా పడగొట్టి పాదాక్రాంతం చేసుకోవాలనే ఉద్దేశం వున్నట్లయితే ఆనాడు పరుగెత్తనవసరమేలేదు. చక్కని అవకాశం అనుకొనివుంటే wrong information దేశంలో ప్రచారం చేయవద్దని వాళ్ళ wrong political strategy యీ వేళకూడా continue చేస్తున్నాను. కాదని నేను అనడం లేదు. వాళ్ళు పాకిస్తాన్‌ను ఎందుకైతే పెంచారో, పోషించారో దానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ తయారైంది. దాని దుష్ఫలితంగా దాన్ని ఆసరాగా తీసుకుని చైనాయొక్క ప్రోత్సాహంతో, అండదండలతో ఈ వేళ భారతదేశంమీద దూకడంకొరకు తయారైంది. ఇది వాస్తవం. పాకిస్తాన్ అచ్చంగా భారతదేశం మీద పోట్లాడిన యుద్ధం అయినట్లయితే పెద్దపని కాదు అది పాకిస్తాన్ మనం దెబ్బలాడితే ఏమిజరుగుతుందో మొన్న జరిగిన యుద్ధంలో తేల్చాం. పాకిస్తాన్ చైనాతో combine అయితే ఆగ్నేయాసియాలో చైనా చేస్తున్న విస్తృతమైన యుద్ధరంగంలో యిది ఒక పాత్రగా తయారైనప్పుడు ఎట్లా దాన్ని ఎదుర్కొనవలసివుంటుంది. ప్రపంచ శాంతికాముక దేశాలను [illegible]

దేశాలను అంతాకూడా ఏదో ఒక point మీద ఎక్కడ agree - గలుగుతామో అక్కడ ఈ major danger ను ఎదుర్కొనుట కొరకు ఆ Country ని సమీకరించవలసిందా లేదా అనేది ఒక major issue అయితే యీ వేళ మనం శత్రువులను అధికం చేయడం కన్నా మిత్రులను ఎక్కువ చేసుకోడానికి కాదా అని నేను మీ ద్వారా అడుగుతున్నాను. ఎందువల్ల ఆంగ్లో అమెరికన్లకు మనకు చాలా వైరుధ్యాలు వున్నాయి. ప్రధానంగా కాశ్మీర్ విషయంలో 1954 వరకూ భారత కమ్యూనిస్టుపార్టీ తీర్మానాన్ని చదివితేకూడాను కాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి అని అందరూ చెబుతూ వచ్చారు. ఈవేళ నంబూద్రిపాద్ కూడా అదేమాట చెప్పుకుంటూవచ్చాడు ఈ మధ్యన మితవాదులకు జవాబుచెప్తూ నంబూద్రిపాద్ అన్నాడు మీరు మారిపోయి కాంగ్రెసుకు తోకలయ్యారు, కాశ్మీర్ విషయంలో మేము మాత్రం మహాగట్టిగా నిలబడుతున్నాం అని ఆ పెద్దమనిషి చెప్పుకుంటున్నాడు. మారినందుకు మాకు చాలా సంతోషం. ఎందుకంటే క్రమేపీ పరిస్థితులనుబట్టి మారుతూంటాం.

శ్రీ వి. శ్రీకృష్ణ:— స్వతంత్ర ప్రత్యేక ప్రతిపత్తి విషయంలో యిప్పటి వరకు రాజ్యాంగ చట్టంలో వుంది మేము చెప్పింది కాదు. నిన్ననో మొన్ననో మార్చుకున్నాం. మార్చుకున్నతరువాత మా అభిప్రాయం దానికి అనుకూలంగా చెప్పాం.

శ్రీ జి. సి. కొండయ్య:— స్వతంత్ర ప్రతిపత్తి మన రాజ్యాంగంలో నే వుంది. అది పోయిన తరువాత మార్చుకున్నందుకు చాలా సంతోషం.

శ్రీ వి. శ్రీకృష్ణ:— అది కొంచెం facts మీద ఆధారపడాలి. దానికి ప్రత్యేక ప్రతిపత్తి మన రాజ్యాంగం యిచ్చింది. మా అభిప్రాయం దానికి అనుగుణ్యంగా వుంది. ఇప్పుడు దాన్ని మన భారతదేశంలో సంయుక్త ప్రతిపత్తిని చేసి మార్చడం అనేది కాదు. కాశ్మీర్ ప్రజలయొక్క ఆమోదంతో జరిగింది. మా అంగీకారం వున్నది. మరి మీరు ఏమి చెపుతున్నారో, గాలిలో చెపుతున్నారో, మాకు తెలియదు.

శ్రీ జి. సి. కొండయ్య:— నేను గాలిలో మాట్లాడడం లేదండి. నంబూద్రిపాద్ statement నుండి quote చేస్తున్నాను. 1948 వరకూ మేము joint party గానే ప్రత్యేక ప్రతిప్రత్తిని బలపరుస్తూ వచ్చాము, యిప్పుడు కమ్యూనిస్టుపార్టీ (డాంగేపార్టీ) మార్చుకుంది. మేము మార్చుకోదలచుకోలేదు అని అన్నారు అది నేను చెపుతున్నాను. దాంట్లో వుంది కాబట్టి ప్రజాభిప్రాయంగా మేము అంగీకరించాము అన్నారు. చాలా సంతోషం.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఇప్పుడు మేము మార్చుకోలేదు. రాజ్యాంగ చట్టం మారింది. నంబూద్రిపాద్‌ను పట్టుకొని ఆ అవకతవకలు నీవుకూడా పడితే చాలా పొరపాటు పడుతున్నావు మిత్రమా.

శ్రీ జి. సి. కొండయ్య :— నేను అవకతవకలు మాట్లాడలేదు. నంబూద్రిపాద్ వాళ్ళు చీకటిలో పడ్డ అవకతవకలే మీకు చెపుతున్నాను.

Dr *T.V S Chalapathi Rao* —On a point of order Sir, does the Constitution provide for sovereignty of Jammu and Kashmir All that the Constitution did is that they have given them certain privileges. Does it amount to Sovereignty ప్రత్యేక ప్రతిపత్తి connotes a different meaning as if the Constitution agreed for its sovereignty Am I correct, Sir?

*Mr Deputy Speaker* :—Let us not go into a discussion of all those things. Let us continue to the resolusion.

Dr. *T. V S Chalapathi Rao*:—'ప్రత్యేక ప్రతిపత్తి' connotes a meaning equal to Sovereignity I do not think the Republican Constitution ever provided for such a thing for Jammu and Kashmir

*Mr Deputy Speaker*:—I do not think they also mean the same.

శ్రీ జి సి. కొండయ్య :— ఇప్పుడు మనముందువున్న సమస్య చాలా తీవ్రమైనటువంటి సమస్య కాబట్టి ఈ విషయాలను ఏదోవిధంగా—భారతదేశం Point of view—ఎన్ని దేశాలు మొత్తం మనం సాధించగలుగుతాం, ఎన్ని దేశాలను సహాయంగా తీసుకోగలుగుతాం అన్న విషయాలు వచ్చినప్పుడు మనవైఖరి చాలా జాగ్రత్తగా వుండాలనిచెప్పిన ముఖ్యమంత్రి మాటలు గమనించవలసివుంటుంది ఇది చిన్న విషయం కాదు, ఎందుకంటే ఏదేశ జాతీయ విధానం అయినా ఆ జాతీయ విధానం అంతర్జాతీయ relations ను బట్టి ఆ జాతియొక్క ఔన్నత్యాన్ని రక్షించుకునే పునాదులనుబట్టి విదేశాంగ విధానం ముంటుందిగాని ఇతర ఏదేశాంగ విధానం మీద ఆధారపడో లేకపోతే యితర విదేశాంగ విధానం సిద్ధాంతాలమీద ఆధారపడో ఒక జాతికి జాతీయతకు తీర్మానం అనేదవుండదు ఈవేళ మన జాతీయ విధానం ఏమిటి? మన దేశాన్ని మనం రక్షించుకోవలసి వుంటుంది మన దేశంలో democracy ని, ప్రత్యేక స్వతంత్ర పౌర హక్కులను వీటిఅన్నింటిని రక్షించుకునే విధానం మన విదేశాంగ విధానం, వీటికి ప్రపంచంలో ఏదేశం తోడ్పడితే వాటి అన్నింటియొక్క సహకారం మనం తీసుకోవడం, దీన్ని తిరగదోడడం, విధ్వంసం చేయడంకొరకు ఏ దేశం అయినా ప్రయత్నిస్తే మనం తెగతెంపులు చేసుకోవడం— యిది ఏ విదేశాంగ విధానానికైనా గీటురాయి. ఈ వేళ పాకిస్తాన్‌కు, చైనా లాటి మిత్రదేశాలు వీళ్ళంతా కలిసిగట్టిగా పనిచేస్తున్నారని తెలుసుకున్నప్పుడు యిది ఎంత తీవ్రమైన సమస్యో. ఈ సమస్యను ఎదుర్కొనుటకొరకు ప్రపంచ వ్యాపితంగా ఎంత సానుభూతి కావలసి వుంటుందో మనమే సులభంగా అర్థం చేసుకుంటాం, అందువల్ల యిప్పుడు కాశ్మీర్ సమస్యను ఆ రకంగానే తీసుకోకుండా రష్యాసహాయంచేయలేదని, రష్యాసహాయాన్ని తిరస్కరించమని నేను అనడంలేదు. మనం వున్న పరిస్థితులను తీసుకున్నా ఆ దృష్టి ఆరకంగానే వుండాలనికాని ఎవరో ఒకరి సహాయం తీసుకుంటున్నాం కాబట్టి యింకొకరి సహాయం ఆక్షేపణీయం కాదని,

ఆరకంగా అంతర్జాతీయ రంగంలో రష్యాకు అమెరికాకు వున్న వైరుధ్యంలో మన దేశ జాతీయ రంగంలో ప్రవేశపెట్టే ఆ విధానం ప్రకారం మన భారత దేశం విధానాన్నికూడా ఛిన్నాభిన్నంగాచేసి ఆరకంగా నేమనష్టపరి అంటున్నాను, non-alignment కు అనుకూలంగా ప్రోద్బలంగా వుండేట్లు చూడాలి. ఎందుకు యిప్పుడు చైనావారి మిత్రదేశాలలో ఎవరు pro-Pakistan attitude లో వుంటారో నాకు అర్థం కావడంలేదు. రష్యా యీవేళ Security Council లో వీటో ఉపయోగించదు- ఆ historic fields ను మున్ను వివాదం జరిగిన తరువాత ఎవరూ కాదనలేదు, యీ వ్యవహారం దృష్టిలో పెట్టుకోవాలని సనుకోరుతున్నాను. ఇవో అమెరికా పత్రికలు యిట్లా వ్రాశాయి, ఇండియాగురించి యీ వేళ వ్రాస్తున్న విషయాలు నాకు తెలుసు, కొన్ని పత్రికలు పార్టీలుకూడా వాళ్ళ అభిప్రాయాలు వ్రాస్తున్నాయి. It is a free Country, any body can write any thing they like. కొన్ని విషయాల్లో గవర్నమెంటునుకూడా contradict చేసి వ్రాస్తున్నారు కాని రష్యాలో, చైనాలో, పాకిస్తాన్ లో అట్లా వ్రాయడానికివీలులేదు. అదేరకంగా అమెరికాలోను, బ్రిటనులోను వారి యిష్టం వచ్చినట్లు వ్రాయవచ్చు. ఈ వివాదం జరిగినప్పటినుంచి యీ వేళటివరకు ఏ పత్రికలోనైనా పాకిస్తాన్ invasion చేసిందని వ్రాసిన రచయిత వున్నాడా ? Official statement వుందాఅని అడుగుతున్నాను, మనకు తెలుసు వాళ్ళు ఎందుకు అనలేదో వారికి కొన్ని కారణాలు వున్నాయి. అదేవిధంగా Security Council లో రెండుదఫాలు ఈ చర్చ వచ్చినప్పుడు భుట్టో యిష్టంవచ్చినట్లు మాట్లాడినప్పుడు ఆ resolution వచ్చినప్పుడుకాని ఏమైనా amendments వచ్చాయా? ఏదైనా condemnation వచ్చిందా ? ఏమీలేదు. ఆంగ్లో-అమెరికన్సు ఏమి పెట్టారో రష్యా అదేపెట్టారు. అందరూకూడా ఓటుచేశారు, అందరూ cease fire ను వెనక్కు వెళ్ళమన్నారు. అంతేగాని యిందులో ఏమిపెట్టినా వైరుధ్యాలువున్నట్లు మనకు కన్పించదు. అంతమాత్రంచేత యితర point of view లో difference లేదని నేనుఅనను. వున్నది. కాని major విషయాలు తీసుకున్నట్లయితే పాకిస్తాన్ను కోల్పోవడం కొరకు ఆంగ్లో-అమెరికన్లు ఎట్లాఅయితే యిష్టపడటంలేదో ఈ వేళ రష్యాకూడా అట్లా ఇష్టపడటంలేదని మాత్రం గుర్తించండి. గమనించండి. గుర్తించకుండాపోతే మన నాశనానికిదారితీస్తుందని మాత్రం నేను హెచ్చరికచేస్తున్నాను, ఎందుకంటే cease fire అయినతరువాత Deputy Primre Minister of Russia అనుకుంటాను ఒక్క వారం రోజులు పెకింగ్ లోను, పాకిస్తాన్ లోను గడిపాడు, గడిపినతరువాత 30 కోట్లకుపైగా war కు పనికి వచ్చే పరికరాలు major industries కు immediate సహాయంచేస్తామని agreement జరిగింది, దానిప్రకారం aid కూడా వారు యిస్తున్నారు, India ను పోగొట్టుకుంటారా ? పాకిస్తాన్ను పోగొట్టుకోమని చెప్పే హక్కు మనకు లేదు. మనం non-aligned policy ని చెప్పుకుంటూ యుద్ధం అక్కర్లేదు ఒకరిమీద ఒకరికి దుర్మార్గం అక్కర్లేదు, దుర్మార్గంచేయడం కొరకు మనం ఎవ్వరితోను కలిసేవాళ్లముకాము, న్యాయంచేయడంకొరకు మనం ఎవరితోనైనా కలుస్తామనే

policy పెట్టుకుంటూ ఈ వేళ పాకిస్తాన్‌కు రష్యా సహాయంచేస్తోందికాబట్టి ఆంగ్లో-అమెరికన్లు పాకిస్తాన్‌ను యివ్వవద్దని అన్నట్లుగా రష్యాను ఎందుకు అన లేదు. నిన్న కాక మొన్న యిచ్చారే! మనం అడగం మనకు కావలసింది ఏమిటి అంటే general గా మన interest వచ్చినపుడు మన policy కు మన రక్షణకు తోడ్పడే పద్ధతిలోవాళ్ళు లేనిచోట fight చేస్తాం. వున్నచోట దాన్ని ఉపయోగించు కోడానికి ప్రయత్నంచేస్తాం. అట్లా వెళ్లవద్దని చెబుతున్నాను. ఇతర విషయాలు కూడా మాట్లాడారు. Non-alignment policy అంటే యేమిటో చెప్పాలంటే— —Non alignment policy is a policy not to provoke war and also not to impose war upon any Country. ఎవరయినాదాడి చేస్తుంటే, ఎవరి సహాయం తీసుకోనక్కరలేదు, చేతులుముడుచుకొని సర్వనాశనం కమ్మని చెప్పడం మంచిది కాదు. ఆ policy కి అర్థం యిది కాదనికూడా చెప్ప దలచుకొన్నాను Quit Common Wealth అదే slogan ను యిచ్చారు కొంత డబ్బు నష్టంవస్తుందని కూడా అన్నారు. ఎలాగోనాకు అర్థంకావడంలేదు. Quit Common Wealth లో white nation ఒక్కటేమరి యింకేమైనావున్నా రేమో నాకు తెలియదు. కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్‌లు white nations కావు. Ecnomic విషయాలకొరకు Business వ్యవహారాలకొరకు యితర విషయాలలో Common Wealth కు ప్రపంచ వ్యవహారాలకు సంబంధంలేదు. P.o-China దేశాలు మూడు, నాలుగు Common wealth లోవున్నాయి. చాలా వరకు India కు అనుకూలంగావుండేవి కూడావున్నాయి. మరి బ్రిటన్‌కు అను కూలంగా 2, 3 దేశాలున్నాయేమో తెలియదు. ఒక slogan యిచ్చి, యే బ్రిటన్ చేతిలోకో నెట్టివేయడం లేకుండా యింకోరకంగా చిన్నాభిన్నం కావా లనికోరే చైనావాదానికి తోడ్పడుతుంది. దానివల్ల వెంటనే వచ్చేఫలితా లుంటే ఫరవాలేదు. Majority nations వున్నవి కనుక బ్రిటన్ Policy ని వంగదీయడానికి యేదైనా line తీసుకొంటే బాగుంటుందనీ, Quit Common-wealth slogan పనికిరాదని- అభిప్రాయపడుతున్నాను. Russia విమానాలు fight చేస్తున్నట్లు ఆ సందర్భంలో ఒక పొరపాటు చెప్పారు. రష్యా యిచ్చిన విమానాలు fight చేస్తున్నట్లు చెప్పారు రామచంద్రరావుగారు. వారు 10, 12 విమానాలిచ్చారు. అందులో కొన్ని పోయినాయి. ఇటువంటి ప్రశ్న ఎందుకు రావాలోకూడా నాకు తెలియదు. Major గా Our gnats have fought very well అంతేగాని బ్రిటన్ యిచ్చినవి fight చేస్తున్నాయని అంటామా? ఈ దేశానికి ఆయుధాలు యెవరు యిచ్చినా అవి ఎలా వుపయోగించారు? ఎక్కడ ఉపయోగించారు, ఎక్కడ వుపయోగించాలనేది point కాదని చెప్పడంవల్ల ప్రయోజనంలేదు. రష్యా మాత్రమే కాకుండా యితరులు కూడా యిచ్చారు. అవన్నీ ఎంతవరకు పనికివచ్చాయనేది సరైన విషయం. Amendments లేకుండా total గా కేంద్ర ప్రభుత్వాన్ని బలపరచడం మంచిదని చెబుతూ ముగి స్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):—ఈ తీర్మానాన్ని మా పార్టీ తరఫున హృదయ పూర్వకంగా బలపరుస్తూ, యీ సందర్భంలో రెండు విషయాలు మనవి చేయాలనుకుంటున్నాను. ఈ తీర్మానం దేశానికి వచ్చినటువంటి ప్రమాదాన్ని యెదుర్కొనడానికి మన పటాలాలు చూపినటువంటి ధైర్యసాహసాలను గురించిగాని అత్యద్భుత త్యాగాలను గురించి శ్లాఘించుకుంటూ ప్రాణాలర్పించినటువంటి జవానులకు జోహార్లు అందజేస్తూ, దేశంలో ఐకమత్యాన్ని కోరుకుంటూ దేశప్రజలు దేశానికి ప్రమాదం వచ్చిన వెంటనే spontaneous గా చూపించినటువంటి, ప్రదర్శించినటువంటి దేశభక్తిని, సహకారాన్ని గురించి చెపుతున్నటువంటి తీర్మానం. ఇందులో policy లను గురించి కూడా చర్చలు వచ్చాయి. అది సహజమే కావచ్చు. కొండయ్యగారు చెప్పిన విషయాలు పునశ్చరణ చేయవలసిన అవసరం లేదనుకుంటాను. ప్రతిపక్ష నాయకులు వెంకటేశ్వర్లుగారు పనసకాయ దొరికితే తద్దినం అప్పుడే పెట్టుకుందామనే తత్వంతో సమయం దొరికితే స్వతంత్ర పార్టీని నాలుగు మాటలందామని చెప్పి స్వతంత్ర పార్టీ Anglo-American agent అనీ, తానుమాత్రం Russia కు agent అయితే అయినానుగాని చైనాకుమాత్రం కాదనుకొంటానని మాట్లాడటం చూస్తే చాలా ఆశ్చర్యంగా వుంది. గౌరవనీయులయిన మంత్రి అప్పారావుగారుకూడా ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులగురించి యేకథాటిగా చెప్పారు. చైనాగురించి ఎందుకు చెప్పలేదంటే - చైనానుగురించి చెబుతాను వినండి. మరి యెందుకు చేశారో కారణాలు అందరకూ తెలియవన్నారు. Anglo-American వారు చేస్తున్న విధానాలు, కారణాలు వారికి తెలుసు, అడిగివచ్చివుండాలి. కారణాలు చెప్పగలిగారు. చైనావారి కారణాలు మాత్రం చెప్పడానికి వారికి అర్థం కాలేదట. కావలసినవారు వెళ్ళి అడగండి, తెలుసుకోవలసిన అవసరం కూడా లేదని చెప్పినందుకు ఆయనను అభినందిస్తున్నాను. స్వతంత్రపార్టీ ఢిల్లీ సమావేశంలో దేశ రక్షణ గురించి చేసిన తీర్మానాల వివరాలు యిప్పుడు దొరకలేదు, స్వతంత్రపార్టీ non-alignment policy ని pose చేస్తున్నది యిప్పటికి కూడా non-alignment policy విదేశ రాజనీతులు కావాలని చెప్పేందుకు కారణం తన క్లిష్టమైనవారి అందరితో స్నేహంగా వుంటామని ప్రకటించడమే. పాకిస్తాన్ దురాక్రమణ వచ్చినతరువాత రాజాజీగారు స్వరాజ్యలో వ్రాసిన, స్వతంత్రపార్టీ అధికారరీత్యా చేసిన తీర్మానాలు అయితేనేమి, రంగాగారు, మసానీగారు పార్లమెంటులో చేసిన తీర్మానాలవల్ల అయితేనేమి కోరుతున్నారు Alignment. ఇంగ్లండుపైనా, జపాన్‌పైనా ఆశపడకూడదు. చిన్నదేశాలన్నీ ఒక సంఘటిత శక్తిని సాధించుకోవాలని స్పష్టంచేయడం మరచిపోయి పాతపాట పాడే అలవాటున్న ప్రతిపక్ష నాయకులు ఇలా చెప్పడం చాల శోచనీయమని మనవిచేస్తున్నాను. ఢిల్లీ తీర్మానంలో స్పష్టంగా చెప్పాము. కాశ్మీర్ సమస్య భారత దేశానికి సంబంధించినంతవరకు అంతర్గత సమస్య. ఈ కాశ్మీరు సమస్య గురించి చర్చించడం అంతర్జాతీయ సమితికిగాని, మరే యితర దేశ సమితికి అధికారం లేదు. మాకున్నటువంటి జాతీయ సంబంధబాంధవ్యాలనుబట్టి, మేమిచ్చినటువంటి

వాగ్దానాలనుబట్టి మేము settle చేసుకొంటాము. మొన్న 2 వ తేదీన ఢిల్లీలో జరిగిన స్వతంత్రపార్టీ సమావేశంలో తీర్మానం చేయడమేగాక, మూడవ తేదీన రాజాజీగారు అరగంటసేపు ప్రధానమంత్రితో చర్చించారు పత్రికలు చదివే పెద్దలందరకూ యీ సంగతి తెలిసివుండాలి. కొండయ్యగారు ఒక ఉదాహరణ చెప్పారు. రెండవ ఉదాహరణ నేను మనవిచేస్తాను. పాకిస్తాన్ ఉపయోగిస్తున్నటువంటి ఆయుధాలు అమెరికావి కాదని యెవరో చెప్పడం కాదు. అమెరికా ఆనాడు పాకిస్తాన్‌కు ఆయుధాలు supply చేస్తున్నప్పుడు మన ప్రభుత్వంకూడా తీవ్ర అభ్యంతరం చెప్పింది అవి భారతదేశంపై వినియోగించనివ్వమని, కమ్యూనిస్టు దురాక్రమణను యెదుర్కోడానికి అనే షరతుపై ఇచ్చామని చెప్పే వాగ్దానాన్ని అమెరికా నిలుపుకొనలేకపోయింది ప్రపంచంలో ప్రజాస్వామిక దేశాలన్నీ ఈ విషయాన్ని గర్హించక తప్పదు. విమర్శించక తప్పదు. ఆయుధాలను వాడుకొననిచ్చింది కనుక అమెరికా మద్దతున్నదనీ, చైనా మద్దతు వున్నదో, లేదో అని చెప్పడానికి చైనా దురాక్రమణ చేసిన సందర్భంలో చైనావారు యేకకాలంతో అటు రష్యా నావికాదళం అమెరికా సరిహద్దులోని క్యూబా దేశానికి ప్రయాణమైన సందర్భం - చైనావారు భారత దేశంపై దండయాత్ర చేసిన సందర్భం యేకకాలం కాదని చెప్పడానికి అవకాశం లేదు. అందుకే చైనావారు ఉపయోగించే ఆయుధాలు మావి కావని చెప్పడం లేదు. రష్యా మాజీ ప్రధానమంత్రి కృశ్చేవ్‌గారు వారి రక్షణగురించి యిచ్చామే గాని భారతదేశంపై దండయాత్ర చేయడానికి యిచ్చినవి కావని వారు చెప్పుకొన్నారు. అందువల్ల రష్యా ఆయుధాలతో చైనావారు భారతదేశం మీద దండయాత్ర చేసినప్పుడు, రష్యా కుట్రతో జరిపినది కాదని చెప్పుకోగలిగినటువంటి మన మిత్రులు ఇప్పుడు అమెరికా యొక్క ఆయుధాలతో పాకిస్తాన్ దండయాత్ర చేసింది కాబట్టి ఇది అమెరికా యొక్క కుట్ర అని, చైనా విషయము మాత్రం మాకు తెలియదు, దాని యొక్క నిజానిజాలు మాకు తెలియదు, కావలసినవాళ్లు కనుక్కోండి అని చెప్పే విధానము ఇది చాలా చిత్రమైనటువంటి, పరస్పర విరుద్ధమైనటువంటి రాజకీయ తత్వమని మాత్రం నేను మనవిచేయక తప్పదు. అందువల్ల నేను మనవిచేసేది, మొన్ననే మా తీర్మానంలో మరొక విషయం స్పష్టం చేశాము. దేశరక్షణ అత్యవసర పరిస్థితి వచ్చిందని అనుమానాస్పదంగా ఎవరినైనాసరే బందీలో ఉంచడం తప్పు అని స్వతంత్ర పార్టీ స్పష్టంగా ప్రకటించింది స్వతంత్ర పార్టీ యొక్క విధానము ఏమిటి, ఏదైనా ఒక పార్టీ దేశద్రోహకరంగా చేస్తున్నదని గవర్నమెంటుకు రూఢిగా ఉంటే, దానిని నిషేధించాలి గాని, వ్యక్తులను తీసుకొనిపోయి అనుమానంగా జైలులో పెట్టడం తప్పు అనేది స్వతంత్ర పార్టీ స్పష్టంగా ప్రకటించి ఉన్నది. అందువల్ల ఈ సందర్భంలోనే స్వతంత్ర పార్టీ, మిత్రులు కొండయ్యగారు చెప్పినట్లుగా, మా విధానము ఇది, దేశ రక్షణకు అని చెప్పుకొనేదానికంటే అమెరికావారు ఈనాడు చూపుతున్న ఉదాసీనత గాని ఉపేక్షాభావం గాని, తటస్థ విధానం గాని ఎవరూ

కూడా హర్షించేది కాదు, అంతే కాకుండా, విచిత్రమైన పరిస్థితి, ప్రబలమైనటువంటి గర్భశత్రువుగా ఈ ప్రక్క చైనాను భావించుకొని మరి యిటు కమ్యూనిజంను తనకు పరమ శత్రువుగా భావించుకొని ఈ కమ్యూనిస్టు దురాక్రమణను అరికట్టడానికని చెప్పి, ఆయుధ సంపత్తి, ధనసంపత్తి, సబలమైనటువంటి Military Training, Technique [illegible] పాకిస్తాన్‌కు యిచ్చి, ఈనాడు అమెరిక వారు సరఫరా [illegible] సహాకారం మీద, బలము మీద చైనావారి [illegible] ప్రోత్సహిస్తున్నది. అందువల్ల నేను మనవిచేసేది, ఈ విధంగా రష్యా [illegible] చైనా భారతదేశం మీద దండయాత్ర చేసిన సంఘటనలు [illegible] రష్యా వారి కుమ్మక్కుకు కాదు అని చెప్పుకోగలిగినటువంటి మిత్రులు ఈ నాడు అమెరికా వాళ్ల ఆయుధాలతో పాకిస్తాన్ దండయాత్ర చేసింది కాబట్టి యిది అమెరికా కుట్రే అందుచేత అమెరికా యొక్క విధానాన్ని నిస్కరించకూడదని ఇక్కడ ఎవరూ చెప్పడంలేదు. స్వతంత్ర పార్టీ చెప్పడం లేదు; ఎవరైనాసరే, ఏ సందర్భంలో ఏ తప్పు చేసినా అది తప్పు అని భావించినప్పుడు నిష్కల్మషంగా, నిష్కపటంగా, పక్షపాతరహితంగా మాట్లాడమనేదే స్వతంత్ర పార్టీ ధోరణి గాని దానిని కప్పి పుచ్చుకొని ఒకరిని మద్దత్తు చేసి, మరొకరిని రక్షించుకోవాలని కాదు, అని మా స్వతంత్ర పార్టీ స్పష్టంగా చెప్పింది. ఎవరిమీదా ఆధారపడకుండా ఈ నాడు 20 లక్షల జాతీయ సేనను మనము తయారు చేసుకోవాలని ఎవరి మీదా ఆధారపడకూడదని స్వతంత్ర పార్టీ స్పష్టంగా ప్రకటించి ఉన్నది. అధ్యక్షా, తమకు తెలిసిన విషయమే. కమ్యూనిస్టు ఈ నాడు ప్రతిపక్షములో ఉన్నటువంటి కుడి వాదవు కమ్యూనిస్టు మిత్రులతో వచ్చింది స్వతంత్ర పార్టీ అని వారు పడుకొన్నా, కూర్చొన్నా, లేచినా, నిద్ర పోతున్నా, మంచి నీళ్లు త్రాగుతున్నా, స్వతంత్ర పార్టీ ప్రతిబింబాలు చూడవలసినంత గాబరా పడవలసినంత అవసరంలేదు. దేశం యొక్క పరిస్థితులు కాలానుగుణ్యంగా వాటి యొక్క పరిణామాలు ఆయా పార్టీల యొక్క విధానాలను అనుసరించి ఫలితాలను ఇచ్చి తీరుతాయని మనవిచేస్తున్నాను. అందు గురించి ఏమీ సందేహపడవలసిన అవసరంలేదు. ఈ నాడు మన దేశం మీద పాకిస్తాన్ దండయాత్ర చేస్తున్నారు. అధ్యక్షా తమకు తెలుసు, మనము ఈ నాడు పత్రికలలో వచ్చిన వార్తలవల్ల అయితేనేమి, మన జాతీయ ప్రభుత్వము లాల్ బహాదూర్ శాస్త్రి నాయకత్వాన చేస్తున్నటువంటి ప్రకటనలవల్ల అయితేనేమి పదేళ్ల నుంచి కూడా పాకిస్తాన్ మన మీద దండయాత్రకు సిద్ధం అవుతున్నదని రుజువు చేస్తూంటే, దురదృష్టవశాత్తు ఈ 10 ఏళ్ల నుండి పంచశీల సూత్రాలను జపము చేసుకొంటూ కాలయాపన చేసినందువల్ల, వచ్చినటువంటి తీవ్రమైన ప్రమాదమని నేను మనవిచేయవలసిన అవసరం లేదు. అంతే కాకుండా, ముఖ్యంగా ఈ అంతర్జాతీయ రంగానికి సంబంధించినంతవరకు క్రిందటి యుద్ధంలో దురదృష్టవశాత్తు ఆ నాడు ఉన్నటువంటి వాతావరణంలో, మన ప్రధాని నెహ్రూగారి ప్రభుత్వము మన యొక్క జాతీయ పటాలాలకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఇవ్వాలి

అన్నది ఇటీవల సంఘటనలు మనకు రుజువు చేసినాయి. ఈ నాడు అదృష్ట వశాత్తు మన జాతీయ ప్రభుత్వము మన జాతీయ పటాలాలకు యావత్తుకు కూడా, అవి దేశరక్షణ గురించి వారు ఏమి చర్య తీసుకొన్నా, వాటి వెనుక జాతీయ ప్రభుత్వము సంపూర్ణమైన మద్దత్తుగా నిలబడి వాటికి సహాయం చేస్తుంది వాటిని బలపరుస్తున్నది. అందువల్లనే ఆ నాడు పోగొట్టు కొన్నటువంటి ప్రతిష్టకు పదిరెట్లకు ఎక్కువైనటువంటి ప్రతిష్ట ఈ నాడు మనము సంపాదించుకొన్నామంటె, నేటి మన జాతీయ ప్రభుత్వంలో ప్రబలమైనటువంటి ఒక పెద్ద అమోఘమైనటువంటి దృక్పథంలో ఉన్న తేడా అని మాత్రం నేను మనవిచేస్తున్నాను ఆ విధంగా జాతీయ ప్రభుత్వము యొక్క కార్యక్రమాలు గురించి, మన జాతీయ యోధులు, వారుచేసిన అమోఘమైనటువంటి త్యాగాలు చూస్తూఉంటే, ఢిల్లీ వెళ్లినప్పుడు వింటున్న కబుర్లు, military officers చెప్పే విషయాలు చూస్తూఉంటె, కావాలని, మన శత్రువులను చంపడానికి, మన శత్రు స్థావరాలను ధ్వంసం చేయడానికని కావాలని తమ ఆశువులు ధారపోసి విమానాలను సరాసరిగా ఆ శత్రు స్థావరాల మీద కూలిపోయే టట్లు చేయడం, ఆ విధంగా శత్రు స్థావరాలను భస్మం చేయడము, అదే విధంగా పాటం టాంకులను, ఎవరైన కన్నెత్తి చూడడానికి వీలులేనటువంటి పాటం టాంకులను, ఫిరంగి గుండు అయినా తాకలేనటువంటి పాటం టాంకులను మన జవానులు చేతి బ్యాంబులను చేతిలో పెట్టుకొని, దాని క్రింద తాము బలియై దానిని పగలగొట్టడానికి ప్రయత్నించి, తమ ప్రాణాలుపోయినా, ఆ పాటం టాంకులు కదలకుండా వాటిని ధ్వంసం చేసిన సంఘటన మిగుల వీరోచితమైనటు వంటిది ముఖ్యమైనటువంటి ఘట్టము. ఈ యుద్ధంలో ఆఫీసర్లు కూడా తాము ముందు ఉండి వెనుక పటాలాలను నడిపించుకొని వెళ్లారు అనే ఘట్టాలను మనము చూశాము అది నిజంగా వివరిస్తూ ఉంటె, చూస్తుఉంటె వొళ్ళు గగురుపడి ప్రతి ఒక్కడు కూడా మనదేశం గురించి త్యాగాలు చేయడం తన యొక్క ధర్మమని గుర్తిస్తాడు ఈ పాకిస్తాన్ యుద్ధంలో మన జాతీయ పటాలాలు యావత్తు నిస్పృహచేత ఏమిటి ఈ భారత దేశము, ఈ స్వేచ్ఛ అని నిస్పృహ చెంది ఒక్కసారిగా మన జాతీయ పటాలాలు చూపినటువంటి సాహసాలు, చేసినటువంటి త్యాగాలు, ఈ దేశభక్తిని పదిరెట్లు కాదు, వందరెట్లు కాదు, వెయ్యిరెట్లుగా ప్రకటించి, దేశాన్ని సంఘటితపరచి చైతన్యవంతం చేసినటువంటి ఘట్టము అని మనవిచేయవలసిన అవసరం లేదు. అందువలన, వారికి మనము జోహార్లు అర్పించడం మన కనీస ధర్మమని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ సందర్భంలో నేను ఒకటి మనవిచేయాలి ఈ అత్యావసర సమయాన మన ప్రజలలో spontaneous గా తమ దేశ రక్షణ కొరకు ఎంత త్యాగమైన చేస్తా మనేటటువంటి ప్రేరణ కలిగించి, తలవని తలంపుగా, ప్రజలు ఎక్కడివారు అక్కడ మా దేశాన్ని రక్షించుకోడానికి ఎంతటి త్యాగమైన చేస్తామని ముందుకు వచ్చినటువంటి సంఘటనలు మన ప్రజల యొక్క దేశభక్తిని స్పష్టంగా రుజువు చేస్తున్నవి. కాని దురదృష్టవశాత్తు, ఈనాడు నిజంగా ఒక ప్రమాదమైన పరిస్థితి

వచ్చినప్పుడు, అత్యవసరమైన పరిస్థితి వచ్చినప్పుడు, వివాదగ్రస్తమైన పరిస్థితిని కొనసాగించడం చాలా శోచనీయమైన విషయం. మన కనీస ధర్మం ఏమిటంటే, వివాదగ్రస్తమైన విధానాలు ఏవైతే ఉన్నాయో వాటిని విసర్జించి అందరికీ అనుకూలమైనటువంటి విధానాలను చేపట్టి ప్రజలనందరిని సంఘటితపరచుకొని ప్రోత్సహించవలసి యున్నది. దురదృష్టవశాత్తు, ఎంతటి త్యాగమైనా ప్రజలు చేయబోతున్నారని ఒక ప్రక్క అంగీకరిస్తూనే మన కేంద్ర ప్రభుత్వము యొక్క పెద్దలు తప్పనిసరిఅయి బంగారు బాండ్లకు తగినంత సహకారము అందలేదని చెప్పుకోవలసినటువంటి అవసరం వచ్చిందంటే ప్రజలు ఇవ్వదలచుకొనుచున్నటువంటి సహకారాన్ని, ప్రజలు ఇస్తున్నటువంటి ప్రోత్సాహాన్ని మనము పూర్తిగా సంఘటితపరచుకొని ఉపయోగించుకోలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని చెప్పవలసివస్తుంది. అందుకు నేను చాలా విచారపడుతున్నాను. అందువల్ల నేను వినయపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను- అనవసరపు శిస్తుల గురించి ఎంతో ఆందోళన జరిగింది, అప్పీలు చేశారు. దానిని గురించి అభిప్రాయభేదమున్నది. అటువంటి వివాదగ్రస్తమైన దానిని ఈనాడు ప్రజలు చూపే సంపూర్ణ సహకారాన్ని సంఘటితపరచుకొని దేశరక్షణకు యింతకంటే అధిక త్యాగాలు చేయడానికి పూనుకోవాలని మనవి చేస్తూ ఈ తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— అధ్యక్షా, నేను కూడ ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మన సైన్యాలు పాకిస్థాన్ మనపైన చేసిన దాడి సందర్భంలో చూపించిన అసమాన ధైర్యపరాక్రమ గాధలు రోజూ వింటూన్నవి-పూర్వం టాడ్స్ యానల్స్ ఆఫ్ రాజస్థాన్‌లో రాజపుత్రవీరులు ఏ రకమైన ధైర్య సాహసకృత్యాలు చూపించారో వాటికి మించినవిగా ఉన్నవి. హిందూ దేశం పరాయి ప్రభుత్వం క్రింద 800 సంవత్సరములున్నప్పటికీ ధైర్యములోగాని, వీర సాహస కృత్యములలోగాని ఏ విధముగాను తగ్గలేదని ఈ సమయం ఋజువు చేసింది. కొన్ని వందల సంవత్సరములు బానిసలుగా ఇతరుల పరిపాలనలో ఉన్నప్పటికీ, ఈరోజున తిరిగి నూతన భారత జాతి వసంతములో చెట్లు చిగిర్చి పుష్పాలు విచ్చినట్లు తిరిగి పునర్వికాసం పొందడం ప్రపంచ చరిత్రలో చాల శ్లాఘనీయమైన ఘట్టం ఈ సమయంలో అసువులు ధారవోసిన వీరుల కార్యములను శ్లాఘించడం మన కనీస ధర్మం. ఏ ఏ విధముల ఏ ఏ సమయంలో ఎటువంటి త్యాగాలు చేయుటకైన సిద్ధపడాలని ప్రధాని శాస్త్రిగారు చెబుతున్నది అందరి హృదయాలలో హత్తుకొని ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. నేను ఎక్కడికి వెళ్ళినా, ఏ వర్గములో ఉన్న ప్రజలైనా కూడ వారందరికీ ఈ యుద్ధ సందేశం సంపూర్ణంగా అర్థమయినది, హృద్గతమైనది. వారి రక్తనాళాలలో దేశభక్తి, దేశ రక్షణ దీక్ష, ఆకాంక్ష తప్ప మరొకటి ఎక్కడా నాకు కనపడలేదు. ఇది ఎవరూ ప్రచారం చేయవలసిన అగత్యం లేకుండ 800 సంవత్సరములుగా అణగిపోయి యున్నది ఒక్కసారి ఉవ్వెత్తుగా సముద్రములో వచ్చే కెరటాల మోసరుగా ఈ దేశభక్తి త్యాగశక్తి బయటపడినాయి. అది శ్లాఘనీయమైనది.

మన దేశ చరిత్రలో సువర్ణాక్షరములలో వ్రాయబడవలసిన ఘట్టము. ముఖ్యంగా జాతి, కుల వివక్షత లేకుండ మన సైన్యాలు పోరాడిన వీరగాథలు ఇప్పుడు వింటున్నాము. మన దేశంలోని మహమ్మదీయులను మతం పేరిట రెచ్చగొట్టి మన దేశాన్ని ఆక్రమించుకుందామని కాశ్మీరులోకి infiltraters ను పంపి తమ వైపు తిప్పుకొందామని పాకిస్థాన్ ప్రయత్నించినప్పటికీ, కాశ్మీరు రక్షణ వీరులలో మహమ్మదీయులు కూడ ఉన్నారని ప్రపంచమునకు విధితమై ఈరోజు పాకిస్థాన్ వారు "మతమునునుసరించి కాశ్మీర్ మాకు రావాలి కాబట్టి దానికోసం జగడం చేస్తున్నాము" అనే వాదన ఆ దెబ్బతో ఎగిరిపోయింది. ఎప్పుడైతే మొట్ట మొదట హమీద్ అనే ఆయన తన అసువులను అర్పించాడో ఆ రోజునే ఆవాద మంతా ధ్వంసమైపోయింది. ప్రపంచమంతా నూతనంగా నాగరికతలోకి వస్తోంది - జాతి కుల, మత, భాష — అనే భేదాలు లేకుండ అతీతమైన జాతీయ భావంతో దేశాలు బలం పొందుతున్న సమయమిది బ్రిటిష్ గవర్నమెంటు ఆనాడు ఇక భారత దేశంలో ఉండటానికి వీలులేక మనకు స్వాతంత్ర్యం ఇచ్చినప్పటికికూడ ఈ దేశాన్ని ఏవిధంగా చిన్నాభిన్నం చేయడానికి వీలవుతుందో అటువంటి సూత్రాలు పన్ని దేశాన్ని విభజించి నిరంతరం పాకిస్తానుకు భారత దేశానికి దెబ్బలాటలు వచ్చే పద్ధతిలో ఏర్పాటు చేసి మనలను ఎప్పుడూ ఇబ్బందులు పెట్టే తత్వముతో వారు ఈ దేశాన్ని వదిలి వెళ్లారు. హిందూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ ప్రపంచ రాజ్యాలు ఒకప్పుడు గాంధిగారిని పొగిడి ఒకప్పుడు నెహ్రూగారిని పొగిడినా, ఒకప్పుడు భారత జాతిని అది అతిప్రాచీనమైన నాగరికత అని పొగిడినప్పటికీ బ్రిటిష్‌వారి మిత్ర రాజ్యాలైనవారున్నారు-వారు పాకిస్థాన్‌వల్ల మనకు ఇబ్బంది జరిగితే సంతోషిస్తారు; బ్రిటిష్‌వారి ప్రచారానికి లోబడేవారున్నారు. అందువల్లనే 15 సంవత్సరాలుగా యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్‌లో మనకు పాకిస్థాన్‌కు వచ్చిన వివాదం విషయమై ఏమీ తేల్చలేకపోతున్నారు. మనం ఏదో పాకిస్థాన్‌కు అన్యాయం చేసినట్లు పాకిస్థాన్ చిన్న దేశము, పెద్ద దేశమైన మనం వారికి అన్యాయం చేశామని ఒక వాదం వారు లేవదీసిన విషయం యావన్మందికీ తెలుసు. అయితే ఈ మధ్య మనవారు ఇప్పుడున్న ప్రధాన మంత్రిగారు మరి కొందరు అసలైన విషయం—మన వివాదం యొక్క రహస్యం బయటపెట్టడంవల్ల ప్రపంచంలో చాలా మందికి ఇండియా దేశం అన్యాయం చేయలేదని, మనకు ఇతర దేశాలను ఆక్రమిద్దామనే ఉద్దేశంలేదని తెలుస్తోంది, ఆ భావం వారిలో ఇప్పుడు బయలు దేరుతోంది. ఆ విధంగా పాకిస్థాన్‌లో ఉన్న ప్రజలకు అక్కడ ఉన్న నియంతలు మన మీద దుర్బోధ చేశారు అందుచేత ఆ దేశంలో కొంతమంది ప్రజలు సైన్యంలో చేరి హిందూ దేశంపైన దురాక్రమణ చేయడానికి ప్రయత్నించారు; జహాద్ అనే పేరుపెట్టి కొంత మందిని రెచ్చగొట్టారు. ఈ సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వంవారు మన మీద కోపంగాను, పాకిస్థాన్ మీద ప్రేమగాను ఎందుకు ఉంటున్నారంటే నాకుతోచినది-చారిత్రకంగా కనపడేది-ఇండియా స్వతంత్రం అవడానికి ఇండియా దెబ్బలాడి స్వాతంత్ర్యం పొందితే మధ్యన పాకిస్థాన్ ఒక

చిన్న ప్రత్యేక స్వతంత్ర రాజ్యంగా ఏర్పడింది; అక్కడ పాకిస్థాన్‌లో ఉన్న నాయకులు ఆ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారు కారు. ఆ కారణంచేత బ్రిటిష్‌వారికిగాని వారి మిత్ర రాజ్యాలవారికిగాని పాకిస్థాన్ మీద కోపం లేదు. బ్రిటిష్ గవర్నమెంటును ఇండియా నుంచి పంపింది మనం. అందువల్ల మనమీద వారికి కోపం సహజం. అమెరికావారికి ఏ కారణంచేతనో నిజమైన వ్యవహారం అర్థమయినట్లు కనబడదు. చైనా దురాక్రమణకు వచ్చినప్పుడు కొంతవరకు అమెరికావారు అర్థం చేసుకొని మనకు సహాయం చేయడానికి ఆలోచించారుగాని పాకిస్థాన్ యుద్ధంలో మన గురించి సరైన విషయాలు తెలుసుకొన్న మోస్తరుగా కనిపించదు. అయితే మనవారు ఈ మధ్య అమెరికాకు వెళ్ళివచ్చి చెప్పేనది - ప్రప్రథమంలో అమెరికాలో ప్రజాభిప్రాయం మనకు వ్యతిరేకంగా ఉందనీ రాను రాను మారిందని చెబుతున్నారు. అనేక మందికి అనేక అభిప్రాయాలుండవచ్చును. ఈ సమయంలో ఎవరి మీద మంచి అభిప్రాయం ఉన్నదో చెప్పి మిగిలినవి చెప్పక పోతే దాని అర్థం వేరుగా అవుతుందని నా మనవి. ఈసమయంలో తప్పక చెప్పాలి. ప్రధాని శాస్త్రిగారు మొదటినుంచి చెబుతున్నారు - రష్యావారు ఈసందర్భంలో మనకు చాలసహాయకారిగా ఉన్నారనే మాట మనంచెప్పాల్సినదే. ఎవరెవరు మనకు సహాయభూతులుగా లేరో, వారి సంగతి చెప్పకపోయినా ఫరవాలేదు. ఒక పెద్ద యుద్ధము మనకు వచ్చింది. స్వతంత్రం వచ్చిన తర్వాత మనకు అది నిలబెట్టుకొనే సమయం వచ్చింది. ప్రజలంతా ఏకంగా ఉంటారన్న గీటురాయిమీద పడ్డాము. దేశమంతా ఏకమయినది. మనలో మనకు అభిప్రాయ భేదాలు లేకుండా, ప్రపంచంలో మనం హెచ్చు స్నేహితులను సంపాదించటం అన్నది ముఖ్యమైన ప్రధానమైన సూత్రం కాబట్టి. మనకు ఎవరు తప్పకుండా సహాయం చేశారో, నిష్కర్షగా మనకు తెలుసునో, వారి విజయంకూడ యీ రిజల్యూషన్‌లో మనం పేర్కొనవలసినదే. ఈ సమయంలో రష్యా మనకు చాలా సహాయభూతులుగా ఉన్నారని పేర్కొనవలసిందే. మిగిలిన వారి విషయం మనం అనేకమైనటువంటి అన్ కాంప్లిమెంట్ ఫ్రేజెస్ చెప్పవలసివస్తుంది. ఇటువంటి సమయంలో వాటిని చెప్పుకోనక్కరలేదు. ఎప్పుడైతే ఒకరిని గురించి మంచి కాంప్లిమెంట్ ఫ్రేజ్ చెప్పామో, మిగిలిన వారి గురించి చెప్పకపోయినా ఏ ఇబ్బందిలేదు. ఈ సమయం అటువంటిది. మనకు అభిప్రాయాలు లేక కాదు, చాలామందికి ఏకాభిప్రాయం ఉండవచ్చును. అమెరికా ఏ మోస్తరుగా చేసిందనే విషయంలో ఏకాభిప్రాయం ఉండవచ్చును. ఓ ఇద్దరు భూస్వాములు జమీందార్లు - అమెరికా, పాకిస్తాన్ అనేవారు అనుకొందాము. వారికి ఒక అల్‌సేషియన్ డాగ్ ఉంది. ఆ అల్‌సేషియన్ డాగ్ దాని గొలుసు ఎంతవరకు పొడిగిస్తే అంతవరకు అది మనమీద పడుతుంది. ఆ అల్‌సేషియన్ డాగ్‌ను [illegible] ఎప్పుడైతే మన ప్రధానమంత్రిగారు అమెరికాను విషయమై [illegible] పత్రికలలో అన్నారో అప్పుడు వారికి కోపం వచ్చింది. మన ప్రధానమంత్రిగారు డిప్లమాటిక్ ఛానల్స్‌లో అమెరికా ప్రాని

యిచ్చినట్లయితే తీరిపోవును కాని పత్రికలలో అన్నందువల్ల వారికి కోపం వచ్చింది కోపంవచ్చి ఆ అల్‌సేషియన్ డాగ్‌ను ఒకమారు మనమీద వదిలారు. వదిలితే- పాకిస్తాన్ మొదలు బాగా అరిచింది. 18 రోజులు యుద్ధం అయిన తర్వాత ఇది ఏదో పొరపాటు జరిగి పోయినట్లుగా వారు గ్రహించినట్లుగా కనుపిస్తున్నది కనిపించి మళ్ళీ దానిని బాగా వెనుకకు లాగారు అల్‌సేషియన్ డాగ్ యొక్క గొలుసును వెనుకకు లాగటమే సీజ్‌ఫైర్ అన్నది. వారే ముందుకు నెట్టారు, వారే వెనక్కు లాగారు. లేకపోతే యీ యుద్ధం జరిగేది కాదు మనం యీ తీర్మానంలో చెప్పవలసినది—A friend in need is a friend indeed కాబట్టి ఎవరైతే మనకు సహాయం చేశారో వారి విషయంకూడ ఇందులో పేర్కొంటే బాగుంటుంది. ఒట్టి సమయంలో రష్యా ఊరికే లెక్చర్స్ ఇవ్వలేదు. రష్యాయొక్క లెక్చర్స్‌గాని, వారు ఇచ్చే స్టేట్‌మెంట్స్‌గాని డిప్లమాటిక్ ఛానల్స్‌లో రావటమేగాని వారు ఎప్పుడూ రిజర్వ్డుగానే మాట్లాడుతూ ఉంటారు. మనం నాలుగైదు పండ్లనుండి చూస్తున్నాము కాశ్మీర్ విషయంలో మనకు పాకిస్తాన్‌కు వచ్చిన దెబ్బలాటలో, మిగిలిన వాటిలో, రష్యా ఎప్పుడూ కొంత రిజర్వ్డుడుగా మాట్లాడటం అలవాటు ఉన్నది. ఆ రిజర్వ్డుడుతోనే వారుఎప్పుడూ కూడ ఉన్నారు వారు మనకు నిజమైన సహాయం చేశారు అది మనం యావన్మందీ ఒప్పుకొన్నదే అది మన ప్రధానమంత్రిగారుకూడ ఒప్పుకొన్నదే. మన అందరికి తెలిసిన విషయాలన్నా, ప్రధాన మంత్రిగారికి చాలా సంగతులు తెలియనిదే వారు మాత్రం ఆ విధంగా ఎందుకు అంటారు? వారు ముఖ్యంగా చెప్పారు రష్యావారు వచ్చి సహాయకారిగా ఉన్నారు, ఇంగ్లీష్‌వారు, అమెరికావారు అంత హెల్ప్‌ఫుల్‌గా లేరు అని వారు చెప్పారు. అంత హెల్ప్‌ఫుల్‌గా లేరు అన్నమాట మనం వదలిపెట్టవచ్చును. రష్యావారు మనకు సహాయం చేసిన తర్వాత, మన విశ్వాసం ప్రకటించటం అన్నది మానవులకు చాలా మంచిది. వ్యక్తులకైనా, దేశానికైనా విశ్వాస ప్రకటన చేయటం అది సద్గుణమేగాని, దుర్గుణం ఏమాత్రం కాదు కాబట్టి ముఖ్యమంత్రిగారు యీ సంఘటనలో రష్యావారు మనకు బాగా సహాయకారిగా ఉన్నారు అనే మాట తమ తీర్మానములో పొందుపరచినట్లయితే నాకు చాలా సంతోషముగా ఉంటుంది. మన దేశరక్షణ విషయమై, మన సైనికులు, విమానదళము, నేవీ వీరందరూ చూపించిన వీర సాహసకార్యములగురించి, వారి వీరగాధలు గురించి ఎన్నాళ్లు అయినా మనం చెప్పుకొంటూనే ఉండవచ్చును ఈరోజున ప్రధానిగారు మన రాష్ట్రానికి వస్తున్నారు. చైనా పాకిస్తాన్ కలిసి మనపైన రెండువైపుల నుండి పిన్సర్‌మూవ్‌మెంట్ చేయటానికి ఆలోచనచేస్తున్నారేమోననే అనుమానం మన దేశంలో ఉన్నటువంటి సమయంలో మన ప్రెసిడెంట్‌గారు, మన ప్రధాని గారు మనం జాగ్రత్తగా ఉండవలసిందని పదే పదే చెబుతున్నారు. అటువంటి సమయంలో ఆంధ్రదేశంలో 20 జిల్లాలలో ఉన్న ప్రజలు, మన ప్రజలయొక్క ప్రభుత్వం యావన్మంది ఏకాభిప్రాయంతో గవర్నమెంట్ పక్షాన, మనదేశ రక్షణ కొరకు భారత ప్రభుత్వానికి అండదండలుగా ఉంటామని చెప్పటమన్నది సమంజసం

మైనది. ఈ సమయంలో ఇటువంటి తీర్మానము చేయుటము సమంజసము కాబట్టి, నేను దీనిని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— రష్యావారు మనకు సహాయంచేశారు కాబట్టి ఆ విషయాన్ని కూడ యీ తీర్మానంలో పొందుపరిస్తే బాగుంటుందని మీరు మీ సలహా చెప్పారు. కాని లచ్చన్నగారు ఒప్పుకోవటంలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— దీనిపై ఎవరికైనా డిస్ఎగ్రిమెంట్ ఉంటే, నా సూచన వదలివేయండి. రష్యావారు సహాయం చేశారు, అదే మన ప్రధాన మంత్రిగారు కూడ చెప్పారు కాబట్టి, అది చేరిస్తే బాగుంటుందని నేను అనుకొన్నాను.

మిస్టర్ స్పీకర్ .— ఈ రిజల్యూషన్‌లో ఆ విషయంకూడ ఇన్‌క్లూడ్ చేస్తే బాగుంటుందా అన్నదే పాయింట్.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ఎవరికి అనుమానంగా ఉన్నా సరే. అది చేరిస్తే బాగుంటుందని నాకు మనసులో విశ్వాసంగా ఉంది కాబట్టి నా అభిప్రాయం చెప్పాను.

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, మేము ఒప్పుకోవటంలేదని తమరు అభిప్రాయ పడుతున్నట్లు ఉన్నారు రిజల్యూషన్‌గురించి నేను మనవి చేస్తున్నాను. ముందు చైనావారు దండయాత్ర చేసినపుడు అమెరికావారు 24 గంటలలో మనకు చేసిన సహాయము ఆ నాడు మనం చెప్పుకొన్నాము. అదేవిధంగా యీనాడు మనకు ఎవరైనా సహాయంచేసిన వారినిగురించి చెప్పుకోకూడదు అనిగాని, చెప్పుకొంటే తప్పు అనిగాని మా భావం కాదు. చెప్పుకోవచ్చును. ఎవరు ఎప్పుడు మనకు సహాయముచేసినా, సహాయంచేసినవారిని సహాయంచేశారని చెబుతాము; ద్రోహం చేసినవారిని ద్రోహంచేశారని చెప్పుకొంటాము, అన్నదే స్వతంత్రపార్టీ ఉద్దేశ్యం కాని—పెద్దభార్య పతివ్రత అంటే —చిన్న భార్య సంగతి చెప్పనక్కరలేదు. అది వేరే సంగతి మనకు ఎవరు సహాయంచేసినా, వారు సహాయంచేశారని చెప్పుకోవటంలో తప్పులేదు.

మిస్టర్ స్పీకర్ :—ఆ పాయింట్‌కు సంబంధించి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఒక అమెండ్‌మెంట్ ఇచ్చారు. "This House places on record its deep sense of appreciation to the attitude taken by the Soviet Union during this period." అని వారు అమెండ్‌మెంట్ ఇచ్చారు. దానిని గురించి అభిప్రాయభేదం లేదనుకుంటాను. There is no difference of opinion; you agree ?

శ్రీ జి. లచ్చన్న :—మాకు ఏమీ అభ్యంతరంలేదు.

Mr. Speaker :—So far as the other thing is concerned, i.e., in the third paragrah, after the words "... ...agressive postures of Pakistan"

insert the words "aided and abettd by Anglo-American Imperialists who are still supplying Pakistan with modern arms" That is the amendment of Sri Pillalamarri Venkateshwarlu. There is another amendment of Sri Vavilala Gopalakrishnayya, Viz, "Quit Commonwealth" thereby indicating our indignation.

What is your view?

శ్రీ జి. లచ్చన్న —దానినిగురించిన సాక్ష్యం ఆయనదగ్గర ఏమిఉన్నదో. ఆయన ఏమి చెబుతారో నాకు తెలియదు కాని అది అనవసరమని నా అభిప్రాయము

Mr. Speaker —The point is whether you object to it or not.

శ్రీ పి రాజగోపాలనాయుడు —గోపాలకృష్ణయ్యగారి సవరణ మేము ఒప్పుకోవటములేదు Because it is not the intention.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ·—శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి సవరణ అసలు యీ రిజల్యూషన్‌లో ఫిట్ ఇన్ కాదు. కావాలంటే—వేరే వ్రాసు కొంటాం

ఒక గౌరవసభ్యుడు—అధ్యక్షా, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఇచ్చిన సవరణను అంగీకరించవచ్చును, తప్పులేదని అన్నారు. కాని చాలామంది అది అభ్యంతరకరమని అభిప్రాయపడుతున్నాము. ఒక్క రష్యాదేశమే కాదు, యుద్ధ సమయంలో చాలా దేశాలు మనకు సహాయంచేశాయి. అన్ని దేశాలుగురించి—ప్రత్యేకంగా ఒకటొకటి కేటాయించి చెప్పవలసివస్తుంది. ఇది అభ్యంతరకరమైన సవరణ కాబట్టి వారిసవరణ అంగీకరించకుండా, సవరణ లేకుండా యీ తీర్మానం పాస్ చేయటం సమంజసంగా ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం ·—ఎవరెవరు సహాయంచేశారో, ఆ దేశాల పేర్లుకూడ మలేసియాలాంటివి ఇందులో చేరిస్తే సరిపోతుంది.

పబ్లిక్ వర్క్స్ మంత్రి (శ్రీ టి. వి. రాఘవులు) ·— అధ్యక్షా, ఇప్పుడు యిక్కడ ప్రవేశపెట్టినటువంటి తీర్మానము యథాతథంగా ఐక్యకంఠంతో pass చేస్తే చాలా బాగా ఉంటుంది. ఈ తీర్మానమునకు సవరణలు ప్రతిపాదించినవారు భిన్నభిన్న దృక్పథములతో చేసినటువంటి వ్యవహారం యిది అందుచేత ఏ విధమైన సవరణకు తమరు చోటు యివ్వకుండా pass అయ్యేటట్లు చూడాలి. మన జవాన్‌లు వీరోచితంగా చూపించిన పాత్ర, దేశరక్షణకు వారు చూపించినటువంటి త్యాగము ప్రసంశాపాత్రంగా చెప్పడమే తీర్మానంయొక్క ఉద్దేశ్యము. జాతీయ అంతర్జాతీయ రాజకీయరంగాలు, లోకంలో ఉండే వ్యవహారాలన్ని తడుముతూ తీర్మానంలో జొనిపించడం మంచిది కాదు. అందుచేత ప్రభుత్వంప్రవేశ పెట్టిన తీర్మానాన్ని యథాతథంగా తమరు pass చేయించాలని, వీరు యిచ్చిన సవరణల గురించి మీరు press చేస్తారా లేదా అని అడగవలెనేతప్ప ఒకరి సవరణను

మరొకరిని అడగడముకూడ సబబుకాదేమో అనుకుంటున్నాను. మనకు సహాయం చేసిన వారిని గురించి కృతజ్ఞతాభావం ఉండడము మంచిదే. అయితే ఎప్పుడు సహాయం చేశారు. ఏమి సహాయం చేశారు. ఎంతవరకు సహాయం చేశారు. దీనిని గురించి అనేకమందికి, సభ్యులలోనే భిన్న భిన్న భావాలు ఉన్నాయి. ఇప్పుడు రష్యా గురించి చెప్పారు అది కాదనడానికి వీలులేదు. అయినప్పటికీ చైనా వాడు యుద్ధం చేసినప్పుడు రష్యా ఆయుధాలు మాత్రమే చైనా ఉపయోగించింది అనేది కూడా fact కాదు అనడానికి వీలులేదు. అందుచేత వీటన్నిటికికూడ సంఘర్షణ ఒక్క అమెరికా వాడే ఆల్సేషియన్ dog ను గొలుసు పుచ్చుకొని ఉసికొల్పి వెనక్కు లాగినాడా, లేకపోతే రష్యాకూడ అలా లాగుతుందా లేదా అనే సంగతి ఇదమిద్ధం అని నిర్ణయించే స్థాయిలో మనం లేము ఇది All Indiaకు సంబంధించినటువంటి వ్యవహారము. ఆంతరంగికంగా మన ప్రధాని శాస్త్రిగారు మొదలైనవారికి సంబంధించిన వ్యవహారము. కనుక జవాన్‌లు వీరోచితంగా చూపించిన పాత్రను ప్రశంసించడమే ఈ తీర్మానం ముఖ్యోద్దేశ్యము. కాబట్టి యథాతథంగా దీనిని pass చేయించాలని కోరుతున్నాను.

Sri Vanka Sathyanarayana. —On a point of order Sir.

మిస్టర్ స్పీకర్ —Resolution పైన కూడా point of order raise చేస్తే...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మీరు ఆ విధంగా చేయడము సబబు కాదని మిమ్మల్ని అన్నారు. అందువల్ల వచ్చింది. అది వారి ఉద్దేశ్యము కాకపోతే సరే ఒక చిన్న అనుమానంకూడ తీర్చండి. ఆల్సేషియన్ కుక్కను రష్యా కూడ ముందు పంపించింది. వెనక్కు లాక్కున్నది అనే అభిప్రాయం మంత్రి రాఘవులుగారికి ఏమైనా ఉన్నదా?

Mr. Speaker —Let us not enter into controversy about it. Members certainly can refer to the help. Let us avoid controversy, as far as possible. These things will gain publicity. Why should we enter into controversial subjects about which there is no difference of opinion.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అది బాగుండేది. నేనుకూడ అదే అభిప్రాయం పడుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అందుకనే నేను మొట్టమొదటే appeal చేసినది-for instance - Soviet Union ఉన్నది The Prime Minister has time and again declared at public meetings and other places of the assistance and attitude of Soviet Russia. Therefore, మనం మళ్ళీ దీనిలో పెట్టి అనవసరంగా [illegible] ఎందుకు? There may be grave repercussions which we cannot here envisage. This is a resolution intended to congratulate our jawans and congratulate our people for the unity shown, for the solidarity shown and also tell our people that it is not over yet.

Therefore we have to be further prepared and also give an assurance to the Prime Minister of India that the people and the Government are behind him. This is only confined to that.

కాబట్టి ఆ controversy లోకి మనం పోవలసిన పనిలేదు

Let us not enter into any controversy This is a resolution intended . While we know some facts, while we know the attitude of several other countries, we cannot in this assembly try to do this or that which may embarass he Government of India and which may lead to some other consequences which we do not wish I, therefore request the hon. Members to withdraw those amendments and pass this resolution unanimously.

శ్రీ వంకా సత్యనారాయణ —ముఖ్యమంత్రిగారు యింకొకటి clarify చేయవలసియున్నది, Cabinet Minister, 1962 సంవత్సరంలో చైనా మనమీద attack చేసినప్పుడు, యిప్పుడు అమెరికావాళ్లు యింగ్లీషువాళ్లు పాకిస్తాన్‌ను ముందు పంపించి వెనక్కు లాగినట్లుగా అప్పుడు సోవియట్ రష్యా చైనానుకూడ లాగిందేమోననే అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు. అప్పుడు సోవియట్ యూనియన్ స్పష్టంగా చైనా non interfering country మీద దాడి చేయడము తప్పు అని చెప్పడమే కాకుండా ఆ రోజులలో మనకు military help యివ్వడం కూడ జరిగింది. అప్పుడుకూడ మన ప్రభుత్వము appreciate చేసినది. అటువంటి position ముఖ్యమంత్రిగారు resolution చేసిన సందర్భంలో యిప్పుడు, అమెరికా ఇంగ్లీషు వాళ్ళు ఏదైతే చేశారో అదే సోవియట్ యూనియన్ చేసినదనే భావం Cabinet Minister రాఘవులుగారి ప్రవచనం ద్వారా బైటపడింది Is it the Government policy, Sir?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి.—Policy ఏమీలేదు. వారు ఏదో ధోరణిలో ఊరికే ఏదైనా జరిగి ఉంటుందేమోనని చెప్పి ఉంటారేమో!

Our idea is on behalf of the Government not at all to offend the feelings, more particularly of a country like Russia.

శ్రీ ఎన్. ప్రసాదరావు —అధ్యక్షా, మన resolution ను ఏకగ్రీవంగా pass చేయాలనే దానిలో అభ్యంతరము ఏమిలేదు. అందుకనే ఇక్కడ views వీలున్నంత ఎక్కువగా accommodate చేసుకోడానికి అవకాశం ఎంతవరకు ఉంటుంది అనేది మీరు చేస్తున్న ప్రయత్నము ఆ ప్రయత్నానికి మా సంపూర్ణ సహకారము ఉంటుంది అయితే ఇప్పుడు ఒక విషయంలో Soviet Union help యిచ్చినది. దానికి మన కృతజ్ఞతగా మన సంతోషాన్ని, లేక appreciation ను వెల్లడించాలని ఒక సవరణ ఉన్నది. ఈ సవరణ విషయంలో ముఖ్యమంత్రిగారు చెప్పేటప్పుడు స్పష్టంగా చెప్పారు. ప్రైమ్ మినిస్టరుగారు చెప్పారు ఇక్కడ చాలామంది సభ్యులుకూడ చెప్పారు. స్వతంత్ర పార్టీ నాయకులుకూడ దానికి మాకేమీ అభ్యంతరము లేదు అన్నారు శ్రీ విశ్వనాథంగారుకూడ దానివి

వరచారు, ఇంత major unanimity ఈ విషయంమీద ఉన్నది. పైగా యిది ఎవరినీ offend చేసేదికాదు. Even Government of India ను కూడా ముఖ్యమంత్రిగారు అన్నట్లు embarrassing position లో పెట్టడ సేదే నా ఉద్దేశ్యము. అందువల్ల Government of India ను embarassing position లో పెట్టనటువంటిది House లో major unanimity ఉన్నటువంటి విషయము. మనం simple గా appreciation అనేమాట వ్రాస్తే అది మన policy కి యిప్పుడు ఉన్నటువంటి పరిస్థితికి, జరిగిన వాస్తవానికి అనుగుణ్యంగానే ఉంటుంది కాబట్టి ఆ amendment విషయంలో అటువంటి అడ్డంకులు ఉండకూడదని నా ఉద్దేశ్యము. ఒక unanimity వచ్చిన దానిని మళ్ళీ reverse చేయకూడదని ముఖ్యమంత్రిగారు మరొకసారి దీనిని consider చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి:—ఇంకా కూడ చర్చ జరగవలసిఉన్నది. చర్చ అంతా అయినాక ఈ విషయం తేలిస్తే బాగా ఉంటుంది. స్వతంత్ర పార్టీ వారు ఒప్పుకున్నారని కమ్యూనిస్టు పార్టీ సభ్యులు చెప్తున్నారు. అది ఒప్పుకోనివాళ్లు యింకా కూడా opposition లో ఉన్నారు కనుక వారి views అన్నీ speeches ద్వారా విన్నాక ఏదైన నిర్ణయానికి వస్తే బాగాఉంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—దీనిలో యింకొక point కూడ తమకు మనవి చేస్తాను వారు యిచ్చిన సహాయానికి appreciation అనేది దేశం మొత్తంపైన ఉన్నది. కాదని ఎవరు అంటున్నారు, లేదు. మన resolutionలో ఒకరినిచెప్పి.యింకా కొన్ని సందర్భాలలో కొంతమంది ఉన్నారు వారిని చెప్పకపోతేనుళ్ళీ ఒక misleading impressionవస్తుంది. ఆ సందర్భంలోనే మనవి చేస్తున్నాను Soviet Union సహాయము చేసినది. All right we are all grateful Leader of the Swatantra Party, Mr Masani himself, on the floor of Lok Sabha said that the only party which is trying to say something has said that the Soviet Assistante was good and all that దీనిపైన బేధాభిప్రాయంగాని యింకొకటిగాని లేదు. ఇంకా కొన్ని ఉన్నాయి మీకు తెలియనివికావు. ఉన్న సంగతులు మనం mention చేయకపోతే mention చేయనందువల్ల offend చేసేటువంటి పరిస్థితులుకూడ arise అవుతాయి. After all as you know Sir, foreign policy is a Government of India ఇటువంటిది ఏదైన చర్చించినప్పుడు మనం మన limitations లో ఉండాలి మన సభ్యులయొక్క భావాలు వారి speechesలో చెప్పినప్పటికీ in the shape of resolution పోయినప్పుడు we should not do any thing either directly or indirectly to embarass the Government of india. అందుకు నేను మనవి చేశాను తప్ప appreciation లేదనికాదు I again request the House not to press for the amendments but pass thiss resolution unanimously.

*Sri R Dasarathа Rama Reddy* —Hon. Speaker, Sir I wholeheartedly support the resolution that has been moved by the Chief Minister. The intention of the Chief Minister in moving this resolution is to have it unanimously passed It is with that end the resolution is so drafted that it could be accepted by all sections of this House without any dissent As a matter of fact, every member that has spoken on this resolution has expressed appreciation and unanimous support for the resolution, but in their own turn they tried to add something to the resolution which again makes it controversial All aspects have been discussed by several members that have spoken before in the House. I do not therefore try to repeat what has been stated.

The three parts of the resolution are very clear. The first part of the resolution condemns the naked aggression made against our country by Pakisthan There is no difference of opinion on that matter The second part of the resolution places on record our deep sense of appreciation and gratitude to the armed forces of India who demonstrated their skill, bravery etc On that aspect also, we are all unanimous. The third part of the resolution wants us to understand that the cease-fire is not complete, that there has been any number of violations since the cease-fire has been imposed upon us which has been accepted by us and which we are trying to implement in good faith, but at the same time we find serious violations by the other party who is a party to the cease-fire Therefore, it wants the people of this State as well as the country that the cease-fire is not real, and, therefore, there is any amount of aggression that is likely to come from Pakistan aided by China. All aspects have been considered.

Some of the members have, however, stated that it is necessary for us at this stage to express our appreciation in regard to the countries which have been friendly and which have helped us during the recent aggression, while others have said that we must equally condemn certain countries which have not helped us. One aspect, I would like to bring before the House and it is this : we have not come out victorious completely The danger is still ahead ; we are not still in a position to fight the future danger by ourselves. It is absolutely necessary for us to secure the co-operation and sympathy and good understanding of those countries who could be friendly to us but who did not play their part in the manner in which we expected them to play in the recent aggression In the aggression that was made in 1962 by China, we did realise that America took a leading part ; it gave us some support. But, for its own reasons-whatever it might be, they did not play a notable part in the recent aggression in helping us. That does not mean that we should here pass a resolution stating we should condemn America If we have become victorious completely and out of danger, and there is no likelihood of any further aggression from Pakisthan, certainly we will be in a position to declare from this House " those people have helped us and they are our friends ; others did not help us , therefore, we condemn them outright " Are we in a position today to say that ? We are feeling the danger ahead , in this danger, can we say that we entirely rely upon the few people that supported us and condemn outright those friendly countries from whom

the help that we expected was not forthcoming? Why is it that, after the cessation of the war, our Prime Minister has been sending several important persons of the Parliament and other important persons to foreign countries, so that they may educate the people of those countries, so that they may understand our view-point and understand really the situation in which we are placed, and so that there may be a greater appreciation of our cause. Therefore, when such efforts are being made, for instance, Smt Vijaya Lakshmi Pandit has been sent to foreign countries and similarly others have been sent out and Parliamentary delegations have also been sent to foreign countries and we are trying to educate those people; we are trying to dispel the misunderstanding that they got, should we not try and see that they understand our cause, our motive, our non-alignment and all our policies in their true perspective? When that is the situation, is it just for us to say that X helped us and that Y did not helped us? Does it help us to say that, in future in the situation that we find we are placed in now? I would therefore submit humbly that however-much we may appreciate the help that has come from Russia, both during the time of the Chinese aggression and now also, it is also necessary for us to realise that America also has hepled us at one stage. It did not help us to that extent to which we expected it in the later stage. It may have its own reasons, and I am not saying that we justify them. They have got their own reasons as to why they were not able to help us to that extent, why they tried to help us on one occasion and why on another occasion they did not try to help us. It all depends upon the foreign policy, upon the world situation at a particular time, and other considerations. Therefore, it will not be proper for us to express our dissent against those persons, nor even against the British commonwealth So far as the Commonwealth is concerned, it does not consist of one country there are several countries who are sympathetic to us. If we walk out of the Commonwealth, as has been also stated in one of the articles reported by our ex Commander, it is not possible to say "because, I do not agree with you, I will walk out with you". It is not like the parties walking out of the Assembly at the end of a particular resolution and walking in again when the next subject comes up. Once we walkout means, we make a deliberate attempt to cut off all our association with them. It will not be so easily possible for us to walk in again the next morniug and say, "we associate with you in the discussion on the next subject". Therefore, my submission would be that the resolution, as it stands, is innocuous, is accepted by all sections of the people, and, therefore, it will be improper to add anything to it. I therefore suggest that the resolution as it is before the House may be accepted without any amendment. It does not mean that we do not appreciate the services that have been rendered by Russia; it does not mean that we do not accept the recent attitude of Britian or America in the recent conflict; it does not mean that we ignore or forget what America did to us earlier. Therefore, I would suggest that the resolution, as it stands, may be accepted.

శ్రీ వి. రామచంద్రరావు:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానమును యథాతథంగా మనం ఆమోదించాలని నా అభిప్రాయం.

దీనిలో ఎలాంటి మార్పుకూడ చేయవలసిన అవసరం లేదు. నేడు సోవియెట్ యూనియన్ మనకు సహాయం చేసినది. అది సత్యదూరమైన విషయం కాదు. నిర్వివాదమైన అంశం. కాని ప్రప్రథమంగా మన కాశ్మీర్ సమస్యను ఇంటర్ నేషనల్ ఆర్గనేజషన్ సమక్షానికి తీసుకువెళ్ళినప్పుడు మనకు యీ రష్యా సహాయపడినదా? ఆ విషయం మనం గుర్తించాలి చాలా తటస్థంగా వుండినది అప్పుడు మనకు సహాయపడలేదు. ఎప్పుడు సహాయపడినది ? 1949లో చైనా, రష్యాల నాన్-ఎగ్రిషన్ పాక్ట్ జరిగినది. ఆ పాక్ట్ అలా వుండగా, చైనా 1962లో మనపై దురాక్రమణ చేసినప్పుడు రష్యా మనకు ఎలాంటి సహాయం చేయలేదు. కాని 1949 తరువాత, క్రమేపీ చైనాయొక్క దృక్పథమును రష్యా కనుక్కొని, సౌత్ యీస్ట్ ఏషియన్ కంట్రీస్‌లో ఏ రాజ్యం చైనాకు వ్యతిరేకంగా, రష్యాకు అనుకూలంగా నిలబడుతుందో ఆలోచించి, ఒక నిర్ణయానికి వచ్చి మన భారత దేశంతో వారు యిప్పుడు సహకరిస్తున్నారు. గ్లోబల్ స్ట్రాటెజి ప్రకారం తమకు అనుకూలంగా వుండేందుకుగాను యిప్పుడు అవసరమని భావించి వారు మనకు సహాయం చేస్తున్నారు. 62లో అమెరికాగాని, ఇంగ్లండుగాని, అప్పటి గ్లోబల్ స్ట్రాటెజి ప్రకారం మనకు సహాయం చేశాయి. ఇప్పటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రష్యా మనకు సహాయం చేయడం అత్యవసరమని అనిపించి కాస్త మనకు అనుకూలంగా మాట్లాడుతున్నారు, ఈ సందర్భంలో యింకొక విషయంకూడా నేను స్పష్టం చేయదలచుకున్నాను. తాష్కెంట్‌లో మన ప్రధాని, మార్షల్ అయూబ్ యిద్దరూ కలిసి మాట్లాడాలట. ఏ విషయం మాట్లాడాలి ? కాశ్మీర్ విషయం మాట్లాడాలా ? కాశ్మీర్ విషయం 'నాట్ నెగోషియబుల్' అని మన ప్రధాని చెప్పారు. కాశ్మీర్ విషయంలో మన దృక్పథం ఏమిటో ముక్త కంఠంతో యిదివరకే చెప్పడం జరిగింది In one voice, it has declared itself as regards Kashmir. ఇలాంటప్పుడు యింక ఏ విషయం అక్కడ మాట్లాడాలి ? ఎందుకు అక్కడకు పోవాలి ? భుట్టో ఏమంటున్నాడు? ఒకసారి ఒకమాట యింకొకసారి యింకొకమాట మాట్లాడుతున్నాడు వాడు. తాష్కెంట్‌లో అయూబ్-శాస్త్రిగారు కలిసి మాట్లాడాలి అంటున్నారు. మన ప్రధాని ఎందుకు పోవాలి? ప్రధానమంత్రిగారు మద్రాసు స్పీచ్‌లో చెప్పినట్లుగా, కాశ్మీర్ విషయంలో యింక మాట్లాడవలసినది ఏమీ లేనప్పుడు, ప్రతిరోజూ సీజ్‌ఫైర్ వయొలెషన్స్ జరుగుతున్నప్పుడు యిప్పుడు మాట్లాడడం ఏమిటి ? దీనిలో రష్యా యొక్క ధోరణి ఏమిటి ? దీనివల్ల ఏమి స్పష్టం అవుతున్నది ? What are the implications of the suggestion of Russia that both the Prime Minister of India and the president of Pakisthan should go and meet in Tashkant? What is the implication? దీనిలో ఒకటి వుంది. ఏదోవిధంగా యిద్దరినీ కలిపేందుకు ప్రయత్నం చేద్దామని ధోరణిలో, చైనాకు వ్యతిరేకంగా .

Mr Speaker —We are not here discussing the foreign policy of our country or the foreign policies of other countries. Whatever the

reasons may be that weighed with Russia to give us help, the fact is there that Russia has been supporting us. Whatever reasons weighed with America in giving us aid when China committed aggression on our country, we do not—and let us not probe into these things the fact is there that it has helped us. Now to discuss the foreign policies of other countries or the foreign policy even of our own country in this resolution here is not proper. It is for him to consider.

వి. రామచంద్రరావు:—అయితే, ఆ విషయం చెప్పగ ఒక విషయం స్పష్ట పరచ దలచాను.

Mr. Speaker.—The fact is there that Russia helped us for whatever reasons it may be. Now the question is, whether to put on record our sense of appreciation for Russia? The fact is there that in the recent aggression by Pakistan, America, inspite of the agreement that arms which they supplied to Pakistan should not be used against our country and Pakistan violated that condition, did not take any action against Pakistan

The second thing is with regard to the attitude adopted by Britain. This is a very controversial affair. The resolution which is now before the House is only with regard to the appreciation of the fighting forces and paying homage to those who have laid down their lives for the defence of the country. Other things are all controversial matters. Better to avoid controversial matters. That is my opinion.

శ్రీ వి. రామచంద్రరావు:—మనకు సహాయం చేసినవాటిలో రష్యాతో పాటు యుగస్లావియా కూడ వుంది. ఒక లిస్టు యివ్వవలసివుంటుంది. కాంట్రవర్సిలోకి పోకుండా నా ఉద్దేశం చెబుతాను యీ రిజల్యూషను ఎట్లా వ్రాయబడ్డదో . . .

Mr. Speaker.—Naturally, every country will frame its foreign policies having in mind the circumstances that are existing in the world. It is not as though out of love that they will help us. Which ever country helps us will have its own reasons, not out of love for us. They lay down their foreign policy according to the circumstances existing in the world. So, why probe into those cases?

Sri V Ramachandra Rao.—What I wanted to impress upon now is. ..

Mr. Speaker.—Quite true.

శ్రీ వి. రామచంద్రరావు:—ఒకప్పుడు అమెరికా కూడ సహాయబడింది. ఇప్పుడు రష్యాకూడ సహాయపడుతోంది. అమెరికా మనకు వ్యతిరేకంగా......

Mr. Speaker:—When one country helps us we express our thanks. When one country tries to stab us in the back, we certainly are angry.

Sri V Ramachandra Rao :—We have today a long list of countries which are helpful to us in so far as Kashmir is concerned

Mr Speaker —So far as the main resolution is concerned, he is at liberty to speak, but if he enters into the foreign policy of our country and and other countries, we shall find ourselves in controversial matters. It is not as though I am preventing him but am only trying to say that we should not enter into controversial matters.

శ్రీ వి. రామచంద్రరావు — ఈ రిజల్యూషనులో నాలుగు అంశాలు వున్నాయి ఈ యుద్ధంలో వీరోచితంగా పోరాడిన మన జవానులగురించి ప్రశంసా వచనాలు వున్నాయి వారి వీరోచిత గాథలను నిరూపించడానికి వేరే తార్కాణం అవసరం లేదు నేను ఒక చిన్నమాటమాత్రం చెబుతాను. ప్రపంచంలో ఎక్కడ యుద్ధాలు జరిగినా—ప్రతి యుద్ధం జరిగినతర్వాత దాని ఎఫెక్ట్సు గురించి, అందులో జరిగిన విషయాలనుగూర్చి సమీక్షచేస్తే ప్రతి 60 సిపాయిలకు ఒక ఆఫీసరు చనిపోయినట్లు తేలుతోంది కాని మొన్న కాశ్మీరు విషయంలో జరిగిన యుద్ధంలో ప్రతి 14 జవానులకు ఒక ఆఫీసరు చనిపోవడం జరిగింది. మన జవానులయొక్క, ఆఫీసరులయొక్క సాహసాన్ని, త్యాగాన్ని నిరూపించడానికి యీ చిన్నవిషయమే చాలు. కాబట్టి దీనినిగురించి యింకా విశదంగా చెప్పడం అనవసరం అనుకుంటున్నాను. రెండవది, పాకిస్తాను ఇకమీదటకూడ మనపైన దురాక్రమణ చేయడానికి సంకల్పించుకున్నట్లు మన ప్రధాన నాయకులు చెబుతున్నారు మనదేశం జాగరూకతతో, మెలకువతో వుండాలని యీ తీర్మానం ద్వారా ఆదేశించబడింది. పాకిస్తాన్ యుద్ధవిరమణ అనంతరం మ సారి మనపై పెద్దెత్తున దండయాత్ర చేసే ఉద్దేశంతో ఇతరదేశాలకు పోవడమే గాక తమ సొంత దేశంలోకూడ అక్రమిత కాశ్మీరులోకూడ సైన్యాలను తయారుచేసే ప్రయత్నంలో వుంది ఇన్‌ఫిల్‌ట్రేటర్స్ వచ్చారు, వారు చేసిన దుష్కృత్యాల గురించి ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. నేను వాటిని పునరుద్ఘాటించడం అనవసరం వారు మరికొంతమంది ఇన్‌ఫిల్‌ట్రేటర్సును పంపించే ప్రయత్నంలో వున్నట్లు వార్తలు అందుతున్నాయి ఇన్‌ఫిల్‌ట్రేటర్స్, పాకిస్తానులోవుండే సైన్యం పెద్దెత్తున దురాక్రమణ చేయడానికి కావలసిన అస్త్రశస్త్రాలు ఇతరదేశాల నుంచి తెచ్చుకుంటూ వుండడం మనం చూస్తూ ఊరుకుండలేము. మన దేశం కూడ ఇతరదేశాలనుంచి ఆయుధాలు తెచ్చుకోడానికి ప్రయత్నాలు చేయాలి. రష్యా మనకు సబ్ మెరీన్స్ యిస్తానని చెప్పింది. చాలామంచిది వారికి హృదయపూర్వకంగా అభినందనలు తెలుదాము. మనం సబ్ మెరీన్స్ నిమిత్తం యునైటెడ్ కింగ్‌డం, అమెరకాల దగ్గరకు కూడ వెళ్లాము వారు సబ్ మెరీన్స్ యివ్వడానికి సంసిద్ధంగా లేరు రష్యా యిచ్చినది అంటే 1949 లో చైనాతో చేసిన నాన్ అగ్రెషన్ పాక్ట్‌కు వ్యతిరేకంగా కూడా యీ నిర్ణయానికి వచ్చి సహాయపడుతున్నారంటే రష్యా మనపట్ల చూపించే ధోరణి మనకు చాల అనుకూలంగా వుందని ఒప్పుకుంటాను. అందులో ఏమీ సందేహం లేదు. కాని యీ సహాయం కేవలం తమ స్వార్థం నిమిత్తం చేస్తూన్నారుకాని, మనదేశ హితానికి చేస్తున్నారు,

మనమీద ప్రేమ కలిగి చేస్తున్నారు అనేమాట మాత్రం అబద్ధం. ఏదేశమైనా ఫారిన్ పాలసీ నిర్ణయించేటప్పుడు తమ హితాన్ని గురించి ముందు ఆలోచించి చేస్తుంది కాబట్టి రష్యాకూడ అట్లాగే చేస్తోంది, ఇందులో ఆశ్చర్యం ఏమీలేదు. వారు సహాయం చేస్తునందుకు ధన్యవాదాలు యివ్వవలసిందే. అమెరికాలో కొంత మార్పు కనబడుతోందిఅన్నారు ముఖ్యమంత్రిగారు. యునైటెడ్ కింగ్‌డంలోకూడ కొంతమార్పు కనుపిస్తోంది అన్నారు. అమెరికాలో మార్పు కనపిస్తోందనడానికిమాత్రం తావులేదు. 1954 లో ఐసన్‌హోవర్ పాకిస్తానుకు పెద్దెత్తున యుద్ధసామగ్రిని యివ్వడానికి నిర్ణయించారు. అప్పుడు పండిత నెహ్రూగారు పాకిస్తానుకు యుద్ధసామాగ్రి యిస్తే అది చైనాకు వ్యతిరేకంగా ఉపయోగించబడదు, భారతదేశంమీదకే ఉపయోగించబడుతుందని స్పష్టపరచారు. అప్పుడు ఐసన్‌హోవరు, భారతదేశం తరఫునుంచి చెప్పిన యీ మాటను పురస్కరించుకొని, అట్లా జరిగితే మేము తప్పకుండా పాకిస్తానును అదుపులో వుంచుతామని అశ్వాసం యిచ్చారు. కాని అమెరికనుల మాటలలో బలంలేదు. వారు పాకిస్తానుకు యచ్చిన యుద్ధసామాగ్రి భారతదేశానికి వ్యతిరేకంగా ఉపయోగించే నిమిత్తమే పెద్దెత్తున యిచ్చారు అనడానికి నాదగ్గర నిదర్శనాలు వున్నాయి, చైనాకు వ్యతిరేకంగా పోరాడడానికి పాటం టాంక్స్ అనవసరం. హిమాలయ పర్వత పంక్తులలో హెవీ టాంక్స్ ఎప్పుడూ ఉపయోగించబడవు. అమెరికావారు యింత పెద్ద సంఖ్యలో పాటం టాంక్స్ యిచ్చారంటే చైనాతో పోరాడడానికి యివ్వలేదు, భారతదేశంపై పోరాడడానికి మాత్రమే యిచ్చారని చెప్పడానికి ఇది పెద్ద నిదర్శనం. అమెరికా మనకు వ్యతిరేకంగా వుండి, పాకిస్తానుకు సహాయపడడానికి కారణాలు ఏమిటి? దానికి కూడ కారణాలు వున్నాయి అమెరికన్ ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ బ్రెయిన్ టెక్సాస్ బ్రెయిన్. అతను ఎప్పుడు ఆలోచించినా—ఇంగ్లీషువారు ఏమి చెబుతున్నారు. ఇంగ్లీషువారి ధోరణి ఒక సమస్యపట్ల ఎట్లా వుంది, ఇదివరకు కాలోనియల్ కంట్రీస్‌గా వుండి ఇప్పుడు స్వతంత్రం పొందిన దేశాల సమస్యల గురించి, ఇంగ్లండువారు ఎటువంటి పాలసీలే డౌన్ చేస్తే అది అనుసరించడానికి సంసిద్ధంగా వుంటారు. ఇంగ్లండు పాలసీ ఇండియాకు వ్యతిరేకంగా ఉన్నది. విశ్వనాధంగారు చెప్పినట్లు, మనం స్వాతంత్ర్య సంగ్రామంలో హోరాహోరీగా వారితో పోరాడాము, వారిని మన దేశంనుంచి తరిమివేశాము. దానివల్లనే vindictive గా మనకు వ్యతిరేకంగా ప్రతిసారి ఏదో చర్య చేస్తూనే ఉంటారు, ఇంగ్లీషువారి ధోరణే అంత. వెయ్యి సంవత్సరాల వారి చరిత్రను అవలోకించి చూస్తే balance of power ను maintain చేయటమనేది వారి foreign policy కి ముఖ్యమైనది. ఆ పోలసీలో భాగంగానే పాకిస్థాన్ నిర్మించబడింది. మనదేశం అత్యధికంగా బలీయం కాకుండా మనకు బల్లెపు పోటుగా ప్రతిసారి అనుక్షణం ఉండేటట్లు చూడడానికే పాకిస్థానును నిర్మించారు. అటువంటప్పుడు పాకిస్థాన్ ప్రతిసారి ఏదోవిధంగా మనకు వ్యతిరేకంగా చర్యలు చేయడమనేది అలవాటు—దానిని నిర్మించిన జన్మదాతలయొక్క పాలసీకి అనుగుణంగా ఎప్పుడూ చేస్తూనే ఉంటారు. మొన్న మనపై ఆక్రమణ చేశారన్నా Rann of

Kutch లో దురాక్రమణ చేశారన్నా 1947 ఆగస్టులో మనకు స్వతంత్రం లభిస్తే సెప్టెంబరులోనే మనపై దురాక్రమణ జరిపారంటే అది అంతా బ్రిటిషువారి నీతే. అందుచేత బ్రిటిషువారుకాని, అమెరికనులుకాని ఎప్పుడూ మనకు పాకిస్థానుతో వచ్చే సమస్యలలో మనకు అనుకూలంగా కాని sympathetic గా కాని ఉంటారని ఎప్పుడూ మనస్సులోనికి అటువంటి అభిప్రాయం రాకూడదు. ఈ తీర్మానాన్ని నేను యథాతథంగా ఆమోదిస్తూ ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము. రామభద్రరాజుగారనే పేరు పత్రికలలో వినేఉంటారు. పోతరాజుగారు గుంటూరు జిల్లాకు చెందినవారు. రామభద్రరాజు గారు West Godavari కి—మా జిల్లాకు చెందినవారు మాకు చాలా గర్వంగా ఉన్నది. ఆయన అమృతసర్ వీరుడని పేరుపొందారు. 12 సేబర్ జెట్ విమానాలను పడగొట్టారు. ఆయన పాలు అమ్ముకునే పేదకుటుంబంనుంచి వచ్చారు. భార్యా బిడ్డలతో బ్రతకడం కష్టమై కుటుంబ పోషణార్థం అక్కడకు వెళ్ళి వీరుడు అయినాడు. ఈ గడ్డనుండి ఆంధ్రదేశంనుండి అటువంటి వీరులు చాలమంది వెళ్లారు వారి ధైర్య సాహసాలను పొగడుకుంటే వారికి ఉత్సాహం ఇవ్వడానికి ఈ తీర్మానం ఉపకరిస్తుందని భావిస్తున్నాను. మన దేశమును రక్షించి మన గౌరవాన్ని కాపాడిన ఈ వీరులు మరణించినది పాకిస్థాన్ శక్తివల్లమాత్రం కాదు, వారు పట్టన్ టాంకు గుండ్లవల్ల సేబర్ జెట్ల దాడులవల్ల ఆ వీరులు రక్తం చింది ప్రాణాలు కోల్పోయారు. దానిని ఎవరూ కాదనడానికి లేదు. అదే సందర్భములో అమెరికా చేసిన సహాయాన్ని కాదనడానికి లేదు మనం ప్రాజెక్టులు కట్టుకోడానికి సహాయము, పంటలు పండించుకోడానికి అమోనియం సల్ఫేటు యివన్నీ యిచ్చారు. అయితే వారికి తగలబెట్టడానికి వెయ్యి టన్నుల బాంబులు యిచ్చారు. నాపాం బాంబులుకూడా యిచ్చారు. ఈ dis inction ను మనం చూడకపోతే భవిష్యత్తులో ప్రమాదం అంచనా వేయడానికిలేదు. ఈ సందర్భంలో మనకు మిత్రులు ఎవరో, శత్రువులెవరో, భారత దేశవిదేశాంగ విధానం test కు వచ్చినపుడు మన దేశాన్ని ఆర్థికంగాను మిలటరీ రీత్యాను, ఇండస్ట్రియల్ రీత్యాను ఎవరు సహాయం చేసారో, ఎవరు చేయలేదో అనే విషయం controversial కానేకాదు. మిగ్ జెట్ విమానాల ఒప్పందం ఎప్పుడు కుదిరింది—చైనా దాడిచేసినప్పుడు, non-aligned country పై దండయాత్ర తప్పు అని చెప్పినవారు ఎవరు? ఇండోనీషియాకు, చైనాకు రష్యా ఆయుధాలు యిచ్చినప్పటికీ ఇండియా—పాక్ పోరాటంలో ఏ మూడవశక్తి ప్రవేశించడానికి వీలులేదని warning యిచ్చింది ఎవరు? సోవియట్ రష్యాయే అన్ని సందర్భాలలోను మనకు సహాయం చేసినదనే యథార్థాన్ని రామచంద్రరావుగారు కాని, లచ్చన్నగారుకాని, కొండయ్యగారుకాని కాదనడానికిలేదు, [illegible] షన్‌లో పెట్టడంలో చిక్కులు ఉన్నాయని అనుకుంటే జాగ్రత్తగా [illegible] వచ్చును. ఈ వాస్తవాన్ని గుర్తించకపోతేమాత్రం రేపు వచ్చే [illegible]

మిత్రులు ఎవరో, శత్రువులు ఎవరో చూడలేము పాటన్‌టాంకులను, సేబర్ జెట్లను మనవాళ్ళు త్యాగంచేసి పడగొడుతూంటే బాధపడింది ఎవరు ? పాకిస్తాన్ బాధ పడలేదు. అమెరికావారు, ఇంగ్లండువారు బాధపడ్డారు. ఆ ఆయుధాలు technical గా చాలా superior ఆయుధాలని అన్ని దేశాలకోను వారు చెప్పుకుం టున్నారు అటువంటివాటిని మనం defective ఆయుధాలతో పడగొట్టాము. అమెరికా అంచనా తల్లక్రిందులైనది వాటిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు, అవన్నీ మన జవానుల చేతులలో చిత్తు అయిపోయాయి. ట్రయినింగ్‌లోని లోటుకాని టెక్నికల్‌గా గొప్పవే అని వారి టెక్నీషియన్లు గోలపెట్టారు వాటిని మరల prepare చేస్తున్నారు, బాగుచేస్తున్నారు, ట్రయినింగ్ ఇస్తున్నారు. రామచంద్రరావుగారు చెప్పారు—చైనామీదకాని, రష్యామీదకాని దాడిచేయ డానికి పాటన్‌టాంకులు పనికిరావు అని, అంటే వాటిని ఎవరిపై ఉపయోగించ డానికి సప్లై చేశారన్నమాట—ఇండియాపైన ఇండియాయొక్క non-aligned policy మార్చడానికిమాత్రమే అమెరికా మనకు వ్యతిరేకంగా సహాయం చేసినది. యుద్ధం జరిగే రోజులలో భారతదేశంలోని అన్ని పార్టీలవెనుక ప్రజానీకం అమెరికా, బ్రిటన్ వ్యతిరేకతను దేశభక్తిని బ్రహ్మాండంగా ప్రదర్శించారు. ఎంతవాడయినా శత్రువును ఓడించటానికి తయారయినారు రాజకీయమైన షరతులు లేకుండా ఏదైనా సహాయంఇస్తే తీసుకోవడం, మన దేశంలో మిలటరీకి కావలసినవి స్వంతంగా డెవలప్ చేసుకోడం, జవానులవెనుక rear ను ప్రొడక్షన్‌ను ఎక్కువ చేసుకోడం—మనం చేయవలసిన పనులు. జై జవాన్, జై కిసాన్ అని ప్రైమ్ మినిస్టర్‌గారు ఒక నినాదం యిచ్చారు. దానిని దృష్టిలో పెట్టుకుని ఆర్థిక స్థోమతను పెంచే విధానం దృష్టిలో పెట్టుకోవాలి. యుద్ధ సందర్భంలో పెద్ద పెట్టుబడిదారులు పాకిస్తానుకు 25 లక్షలు చందాలు యిచ్చినవారున్నారు, యుద్ధ కాలంలో ప్రొడక్షన్‌ను దెబ్బకొట్టే యజమాను లున్నారు, ప్రొడక్షన్ పెంచడానికి యజమానులుకూడా దేశభక్తితో ముందుకు రావాలి, రైతులు, కార్మికులు ముందుకువచ్చారు, ఇక రావలసినది యజమానులే. మనమందరము ఒకే వ్యక్తిగా act చేస్తే మన దేశంపై ఎవరూ దాడిచేయలేరని దాడి చేసినా బుద్ధిచెప్పగలమని మనవిచేస్తూ సెలవు తీసుకుం టున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మన దేశంలో అనేకమంది వీరులయొక్క త్యాగంతో స్వాతంత్ర్యము సాధించాము. ఆ స్వాతంత్ర్యము కూడా మనం జాతీయ ఉద్యమం ప్రారంభిస్తే దానిని విధ్వంసము చేయడానికి బ్రిటిషు సామ్రాజ్యము భారతదేశంలో 1905లో ప్రారంభించింది. అదే బెంగాల్ విభజన, అదే మతతత్వంతో ప్రారంభమైనది. అదే జాతీయ ఉద్యమంతో విషాద ఘటన. 1947 నాటికి బెంగాల్ విభజన కాకుండా భారతదేశంకూడా మొత్తం రెండు ముక్కలుచేసి శాశ్వతమైన శతృత్వంచేసి బ్రిటిషు సామ్రాజ్యం అండదండలు వెనుకఉండి కాపలా కాస్తున్నది. దానిని ప్రతిఘటన చేయలేకపోయాం. అయితే ఒకటి ఉన్నది. మతాతీతమైన విశ్వాసంతో దేశ ప్రజానీకం తమ స్వాతం

త్రాన్ని మలచి, దిద్ది అభివృద్ధి కార్యక్రమాలు సోషలిస్టు పురోగమనంలో సాగిపోతున్నాం దీనిని ఇంగ్లీషువారు, అమెరికావారు సహించలేకపోయినారు. ఇంతపెద్ద దేశం ఎందువల్ల అభివృద్ధి కావాలి ఎప్పుడు ఏ కుట్ర పన్నుదామని ఆలోచించారు. పాకిస్తాన్‌కి ఆయుధాలు యిచ్చారు. జవహార్‌లాల్ నెహ్రూగారు అలీన విధానాన్ని అవలంభించారు. మనం శాంతి కాముకులము శాంతి, సహజీవనాన్ని అభిలషిస్తున్నామంటే దాని అర్థం ఎవరువచ్చి నెత్తిమీద కూర్చున్నా లొంగిపోయి సరెండరై బానిసలు కావడానికి తయారుగాలేము. అయితే నెహ్రుగారు చూపించిన ఉదారభావాన్ని అంతర్జాతీయ వ్యవహారాన్ని ప్రపంచ సమస్యలను ఉన్నతభావంతో ఆలోచిస్తున్నప్పుడు ఆమెరికా, ఇంగ్లండు కించగా చూచుకొని బలంలేదని అనుకున్నారు ఆయన కేకవేస్తే అంతకంటె ఎక్కువ జనం వచ్చి ఉండేది. ఆయన తమయొక్క నైతిక బలంతో ప్రపంచానికి జవాబు చెబుతామనుకున్నారు. ఆ విధముగా చెప్పారు. ఆ విధముగా మనం 15 సంవత్సరాలు లొసుగులుండ వచ్చు, ఆర్థిక విధానంలో పొరపాట్లు చేయవచ్చు ఇంటి తగాదాలు ఉన్నప్పటికి ప్రపంచ మొత్తంలో ఉన్నతంగా నిలబడినాము. మన అలీన విధానం వల్ల ఇంగ్లండుకి కోపంవచ్చింది అమెరికాకు కోపం వచ్చింది. "నా కాళ్ళక్రిందకి ఇండియా ఏవాడు వస్తుంది" అని ఆలోచించింది. ఇండియాను విభజించి పాకిస్తానును ఏర్పరిచినప్పుడు ఇండియా దాని కాళ్ళ క్రిందకి రాలేదు. కాని పాకిస్తాన్ వచ్చింది. మన అలీనా విధానం ముక్కలు చేయడానికి లీన విధానంలో వారిని కలుపుకొని మన మీద సాగించడానికి ప్రయత్నం చేసినది. దానియొక్క పరిణామము కచ్ బార్డరు తగాదా అంతర్జాతీయ సమితిలో జరుగుతున్న కుట్ర అమెరికా ఇంగ్లండు మనలను కించ పరచడానికి ప్రయత్నం చేస్తున్నారు. జవహార్‌లాల్ నెహ్రూ అలీన విధానం, శాంతియుత సహజీవనం ప్రపంచంలో నిలబడతుందని చూపించారు. కాని పాకిస్తానుతో కాశ్మీరు సమస్య వచ్చింది కాశ్మీరు సమస్య ప్రధానమైనది కాదు. కాశ్మీరు సమస్య ఎందుకు ప్రధానమైనదంటే కొరియాని విభజించినప్పుడు రెండు ముక్కలు చేసి ప్రపంచయుద్ధం ప్రారంభించారు. ఇండోచైనాను రెండుముక్కలు చేసి ప్రపంచ యుద్ధం ప్రారంభించారు. ఇండియాను రెండు ముక్కలుచేసి ప్రపంచ యుద్ధం ఎప్పుడు ప్రారంభిద్దామా అని ఆలోచిస్తున్నటువంటి పరిస్థితి. కాని మనది జాతీయ సిద్ధాంతం, వారిది జాతి సిద్ధాంతం. మనది అలీన విధానం వారిది లీన విధానం. ఈ రెండూ అమెరికా తీసుకొని దానిని కొట్టడానికి ప్రయత్నం చేస్తే మనం ఎన్ని కష్టాలువచ్చినా ఎదుర్కొన గలం కాని వారు పొరపాటుగా అర్థంచేసుకున్నారు. మన దేశానికి ఏదేశం చేసిన సహాయాన్నయినా దేశాభివృద్ధికి ఉపయోగపరుస్తాం అనుకొన్నప్పుడు ఆదేశాలు ఏమి అర్థం చేసుకున్నాయంటే డబ్బుయిస్తే లొంగుతారు డబ్బుయిస్తే ఏమయినా చేయగలం అనుకున్నారు. అది పొరపాటు దురాదృష్టవశాత్తు మన నెహ్రూ మన మధ్యలేరు, చైనా ఒక దురభిప్రాయంతో మన మీదికి వచ్చింది. ఆరోజు భారత దేశం ఏకంగా నిలబడింది ఎవరైనా [illegible] "నువ్వు సోషలిజం మీ దేశంతో తెచ్చుకుంటే అభ్యంతరంలేదు, మా దేశానికి [illegible]

సహించము'' అని నిలువబడగలిగాము ఆ రోజు. ఆదే అండచూసుకొని పాకిస్తాన్ కాశ్మీరు సమస్యను రావణాసురుని కాష్టంవలె తయారుచేయాలని ఆలోచించింది. అధ్యక్షా, కాశ్మీరు విషయంలో ప్లెబిసైటు సమస్య వస్తే ఏమి జరగబోతుందో మనవిచేస్తాను. పాకిస్థాన్ సమస్యలో వచ్చే హిందూ-మహమ్మదీయతగాదా రెండు జాతుల సిద్ధాంతం ఇండియాతోపోదు ఆశియాలో ఉండే అన్ని దేశములలో ప్రారంభమైనది ఇండోనీషియాలో ప్రారంభమైనది. మీరు చూస్తున్నారు. అది ఒకటే కాదు. దక్షిణాఫ్రికాలో చూస్తున్నాము. నలుపు తెలుపు సమస్య చూస్తున్నాము. రోడేషియాలో చూస్తున్నాము. ఆఫ్రికా చరిత్రలో చూస్తే మహమ్మదీయులు హెచ్చుగా ఉన్న రాజ్యాలున్నాయి. తక్కువగా ఉన్న రాజ్యాలున్నాయి. వాటితో emerging country ఆఫ్రికాను శాశ్వతంగా అగ్గిపుల్లగీసి తగులబెట్టడానికి బ్రిటీషు సామ్రాజ్యవాదులు కుట్ర పన్నుతన్నారు. దానిలో యిది ఒక భాగమని మనవిచేస్తున్నాను. కాశ్మీరు విషయంలో ప్లెబిసైటు అనడంలో ప్రమాదం ఉన్నది. అయితే ఏనాడో తేలిపోయినదానికి మరల ప్లెబిసైటు అని అడగటానికి వీలులేదు. పాకిస్తాన్ కన్న కలలు అయిదవ తారీఖున ప్రారంభిస్తే తొమ్మిదవ తారీఖున రెడ్‌కోట పట్టుకుంటున్నారనుకున్నారు. కాని సైన్యములో ఉన్నవారు బ్రిటిషు మర్సినరీలో చేరినవారు కారు. స్వరాజ్యం వచ్చినతరువాత సైన్యములో చేరినవారు. బానిసత్వంలో ఉన్ననాటి సైన్యంకాదు. అందరూ యువకులు. దేశాన్ని రక్షించుకోవాలని ముందుకు వచ్చినారు. మహానుభావుడు కమాండర్ పోవడానికి కారణం ఏమిటి ? పెద్దపోటీ వచ్చింది ఎవరు ముందు పోయి దేశాన్ని రక్షించుకుంటారనే పోటీ వచ్చింది మహానుభావులు ఆత్మార్పణ చేసి దేశాన్ని [illegible]ంచారు. వారికి జోహార్లు సమర్పిస్తున్నాము. మన దేశంలో మిలటిరీ వాతావరణం కోసంకాదు మనం చూసేది. అవతల దేశరక్షణకోసం సైనికులు కృషిచేస్తున్నారు. ఇవతల ప్రజాస్వామికాన్ని శాశ్వతంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నాము. అట్లీగారు పుస్తకం వ్రాస్తూ చెప్పారు, ''మీకు పార్లమెంటరీ డెమోక్రసీ అక్కరలేదు. పాకిస్థాన్‌కు మార్గరేన్ యిచ్చామని అనుకున్నారు కాని వారు తీసుకున్నది బట్టర్.'' అన్నారు కామన్వెల్తు సెక్రటరీగా ఉన్న ఆయన వ్రాశారు. వారి ఉద్దేశ్యంలో ఇండియాలో ఉన్న డెమొక్రసీ వారికి అక్కరలేదు, పాకిస్తాన్‌లో ఉన్న డెమొక్రసీ కావాలని చెబుతున్నారు మనందరికి ఇది పరీక్షా సమయము. ప్రజాస్వామికాన్ని సుస్థిరం చేయడానికి అడుగునుంచి పోవాలి. సోషలిజానికి ప్రతిన బూనాము. అడుగున ఉన్న మనిషికి సుఖము వచ్చేవరకు ప్రయత్నం చేయాలి సైనికులు నిలబడి పోట్లాడుతూఉంటే వారికి మన అండదండలు యివ్వాలి, చనిపోయినవారికి జోహార్లు, పనిచేస్తున్నవారికి ప్రసంశలు యివ్వాలి. ఒక మాటచెప్పి ముగిస్తాను. కామన్వెల్తు నుంచి మనం వైదొలగడం విషయంలో సైనికులను యువకులను అడగండి. ''నేను దేనితో పోట్లాడుతున్నాను ? ఇంగ్లీషు ఆర్మమెంటుతో, నా ప్రక్కవాడు ఇంగ్లీషు బుల్లెట్సుతో చనిపోయాడు'' అని ఎంతో indignant గా ఉన్నారు కామన్వెల్తులో ఉండడాన్ని వారు సహించరు.

అయితే ముఖ్యమంత్రిగారు చెప్పినది అంగీకరించాలి అదేమంటే foreign policy ని State Government చెప్పదు యుద్ధరంగంలో ఉన్న సైనికులను అడగండి. మన రాజుగారినిగాని. పోతరాజుగారిని,గాని వారిని ఒంటరిగా పిలిచి అడగండి. వారికి ఎంతో ఆవేశం ఉంది. ఎదురుగావస్తే తమ బలం అంతా ఉపయోగించి పాకిస్తాన్‌ని కొట్టినదానికంటె ఎక్కువగా కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు అంత ఆవేశం ఉంది కామన్వెల్త్‌నుంచి తొలగాలి, కేంద్ర ప్రభుత్వాన్ని ఎంబరాస్ చేసే ఉద్దేశ్యం మనకు లేదు. మహానుభావులకు జోహార్లు సమర్పిస్తున్నాను. ఆహారోత్పత్తి చేసి స్వయం సమృద్ధిసాధించుకోవాలి ఇతరదేశాలనుంచి ఎంత కాలం బిచ్చం ఎత్తుకుంటాము ? మన కాళ్లమీద మనం నిలబడాలి. తమరు చూచివచ్చారు సోవియట్ యూనియన్‌లో లెనిన్‌గ్రాడ్‌లో ఆరు లక్షల యాభై వేలమంది మృత వీరులకి పీస్ సెమిట్రీ ఉంది. లెనిన్‌గ్రాడ్‌ను రక్షించడానికి ఆరు లక్షల యాభై వేల మంది 900 రోజులు నిలబడి, శత్రువు లెనిన్‌గ్రాడ్‌ను Encircle చేస్తే అక్కడే ఉత్పత్తి చేసుకుని పంటపండించుకుని ఆయుధాలు తయారుచేసుకుని యుద్ధ వీరులుగా పోట్లాడి అవసరమైతే దేశంకోసం చచ్చిపోయిన ఆరు లక్షల యాభై వేల మంది సమాధి మీరు చూసినవె, అవసరమైతే దానికికూడా సిద్ధంకావలసివస్తుంది. ఇతరదేశాలు సహాయము యిస్తే పుచ్చుకోమా ? అయితే దానికి తాకట్టుపెట్టే పద్ధతి కాకుండా సది యిచ్చినప్పటికీ పుచ్చుకొంటాము మనం అట్టడుగున ఉన్నవారు క్షేమంగా ఉండడానికి వారు సుఖపడేవరకు ముందుకు వెళ్లడానికి ప్రతినపూనాలి. ప్రాణాలను సమర్పించిన వీరులకు జోహార్లు చెబుతున్న తీర్మానాన్ని బలపరుస్తున్నాను కామన్వెల్తునుంచి బయట పడడానికి ప్రయత్నంచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*Mr Speaker*—There are three members to speak and I have got 10 minutes now before me. I don't think I can give any time. I will request the hon. Chief Minister to give his reply now.

*Sri M. Ramgopal Reddy* :—The hon. Chief Minister can reply tomorrow, Sir.

*Mr. Speaker* :—If the hon. Chief Minister and others agree I have no objection.

*Sri K. Brahmananda Reddy* :—No, Sir, we can pass this resolution now before 1-30 p m.

శ్రీ వంకా సత్యనారాయణ —ఇప్పుడే ఇంకొక అరగంట కూర్చొని pass చేద్దాము అధ్యక్షా.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —ఇవాళే pass చేద్దాము అధ్యక్షా, ఇంకొక అరగంట extend చేస్తే ఆ ఇద్దరు మాట్లాడిన తరువాత శ్రీ కృష్ణగారు winding up చేస్తారు.

*Mr. Speaker* :—Does he want the House to sit till 2 O'clock ?

*Sri Pillalamarri Venkateswarlu.*—Yes, Sir. This much the hon. Chief Minister may concede.

*Sri K. Brahmananda Reddy*. Personally I am prepared to sit, Sir; if the House wants I have no objection personally.

*Sri Pillalamarri Venkateswarlu*.—Thank you, Sir He is the leader of the House and if he has no objection, the House will have no objection.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి:—అధ్యక్షా, స్వతంత్రం సంపాదించడం ఎంత కష్టమో దానిని నిలబెట్టుకొనడము అంతకన్న కష్టమని మనకు ఈ రెండు యుద్ధాలవల్ల తేలిపోయినది. 90 సంవత్సరాలు కష్టపడిన తరువాత స్వాతంత్ర్యము వచ్చినది. దానిని నిలబెట్టడానికి ఎన్ని సంవత్సరాలు కావాలంటే సూర్యచంద్రాదులు ఎన్నిసంవత్సరాలు వుంటారో అన్నిసంవత్సరాలు నిరంతరం కృషి చేయవలసి వుంటుంది అని ప్రతి ఒక్కరు జ్ఞాపకము వుంచుకోవాలి. కర్నల్ తారాపూర్, పోతరాజుల విషయము చెప్పారు. కరీంనగర్ జిల్లాకు చెందిన విజయ రఘునందనరావు అనే అతను కెప్టెన్‌గా వుండి, వారు కూడా చాంబ్ సెక్టారులో మరణించినారు. యువకుడు 24 సంవత్సరాలు వయస్సు. మన శాసన సభ్యులు లక్ష్మీనరసింహారావుగారి బంధువు. Academic qulifications చూస్తే first class qualifications, ఏ I. P. S కో, ఏ I. A. S పరీక్షకో కూర్చుని వున్నట్లయితే సుఖంగా బ్రతికివుండేవారు. కాని వారి కుటుంబమంతా పౌరషముతో మూర్తీభవించినది కనుక మిలిటరీలోకి పోయి, 2 సంవత్సరాల లోపలనే కెప్టెన్ అయి చాంబ్ సెక్టారులో మరణించడము జరిగింది. కరీంనగర్ జిల్లా ప్రజల తరఫున, మనశాసనసభ తరఫున జోహార్లు అర్పిస్తున్నాను. పాకిస్తాను, హిందుస్తాన్ సంఘర్షణకు కారణము తెలుసుకోవాలంటే దానికి జన్మయిచ్చిన ముస్లీమ్‌లీగ్ పాలసీలు తెలుసుకోవాలి. పాలిటిక్సు తెలుసుకోవాలి. 60 సంవత్సరాల క్రితము మనకు స్వరాజ్యము వస్తుందనుకుంటే అడ్డు పుల్ల వేస్తూవచ్చినది. అడ్డుపుల్ల పెట్టకపోతే 1930 లోనే మనకు స్వాతంత్రము వచ్చియుండేది. పాకిస్తాను ఏర్పడినప్పటినుంచి నిరంతరం దానికృషిఏమంటె "తాను థరడ్ రేటు దేశము, భారతదేశము సెకండ్ క్లాసు దేశము first rate power కాబోతున్నది, దానిని ఏవిధముగా అయినా అడ్డగించి నాస్థితికి తీసుకొనిరావాలి" అనే దురుద్దేశ్యముతో పాకిస్తాను ఎప్పుడూ కృషిచేస్తూవచ్చినది. పాకిస్తాను దొంగలను కాశ్మీరునుంచి వెళ్లగొట్టునని U. N. O కి వెళ్లాము కాని కాశ్మీరు ఎవరిదనే సమస్యపై పోలేదు. కాని ప్రపంచ రాజకీయ స్వార్థముతో కూడినరాజకీయాలు కనుక ఆ విధముగా మెలగుతున్నారు. ఇవాళ ఈ దేశాన్ని రక్షించుకోవాలంటే, పాకిస్తాన్‌ను ప్రతిఘటించాలంటే దేశములో ఐకమత్యముకావాలి ఏ విధంగాఅయితే జవానులు కష్టపడుతున్నారో ఆ విధంగా ప్రజలు కష్టపడాలి. ఎండఎక్కువగా ఉంటే, వర్షాలు ఎక్కువగా పడితే, తుఫానులువస్తే సాధారణ జనము ఇండ్లలో కూర్చుని తలుపులుపెట్టుకొని వుంటారు. కానిసరిహద్దులలో సైనికులు ఎండఅనక, చలిఅనక

నిలబడి పోట్లాడవలసి ఉంటుంది. తిండిలేదు. ఒక్కొక్క సైనికునికి ఒక్కొక్క గాలనునీరు సప్లై చేసిన ప్రదేశాలు వున్నవి. ముందడుగు వేస్తే ప్రాణాలు పోతాయని తెలిసికూడా ముందడుగు వేశారు కాని వెనకడుగు వేయలేదు. ఇవాళ్ల మనదేశానికి ఏదైతే ప్రతిష్టవచ్చినదో అదంతా మన సైనికులకేపోతుంది. ఎవరైతే మృతవీరులున్నారో వారందరిని మన కళ్లనీళ్లతో అభిషేకము చేయాలి. ఎవరైతే మనసైనికులు బాహాటముగా పోరాడుతున్నారో వారికి ప్రోత్సాహము ఇవ్వాలి. నేను నస్తున్నపుడు ఒక మేజరు నావెంబడివచ్చారు యుద్ధకాలములో దేశములో మంచి అన్యోన్నత వుందని, శాంతిభద్రతలు కాపాడారని ఆ విధముగా వారికి ప్రోత్సాహము దొరికినదని, యుద్ధము చేస్తున్నసైనికుల భార్య, పిల్లలను దేశప్రజలు రక్షిస్తారనే నమ్మకంవారికి వున్నదని ఆయన నాతోచెప్పారు. వీరోచితముగా పోట్లాడారు. ప్రభుత్వము అదేరీతిగా ఇకముందయినా మెలగాలి. మనఆఫీసర్సు duty లోపల ప్రాణత్యాగాలు ఎక్కువచేశారని ముఖ్యమంత్రిగారు చెప్పారు మీదవున్న వర్గాలు ఎక్కువ త్యాగాలు చేసిన వన్నట్లు ఆ విధంగా సంఘములో మీదవున్నవర్గాలు వారు చాలాతక్కువ త్యాగాలు చేస్తున్నారు. ప్రభుత్వము ప్రత్యేకమైన శ్రద్ధవహించి వారినుంచి ధనము, బంగారము తీసుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

شری محمد کمال الدین احمد ( جیریال ).— جناب اسپیکر صاحب ـ معزز قائد ایوان کی پیشکردہ قرارداد کی میں لفط بہ لفط تائید کرتے ہوئے کچھہ باتیں عرض کرونگا ـ قرار داد کے پہلے جرو کے تعلق سے عرض کرونگا کہ گذشتہ اگست و سپٹمبر میں پاکستان نے کشمیر کے مسئلہ کو بہانہ بناکر ہمارے ملک پر جو حملہ کیا اسکے بعد ہمارے بہادر نوجوانوں نے اسکا جو جواب دیا وہ یقیناً تاریخ کا ایک روشن باب رہیگا ـ کشمیر کے تعلق سے ایک بات صاف ہے وہ یہ ہیکہ جس انسٹرومنٹ آف پارٹیشن Instrument of parti-tion) کے نتیجہ کے طور پر پاکستان کا وجود عمل میں آیا آج اسی انسٹرومنٹ کے کانٹنٹس (contents) کو پاکستان کونٹسچن کررہا ہے اور ایک ایسے عذر کے ساتھ کہ کشمیر کی اکثریت مسلمانوں پر مشتمل ہے اسلئے اسکو پاکستان میں شامل ہونا چاہئے لیکن میں یہہ عرض کرونگا کہ اس نے جن جن دلیلوں سے دنیا کو دھوکا دینے کی کوشش کی یقیناً کشمیر کی حکومت اور کشمیر کے عوام قابل تعریف ہیں کہ انھوں نے اسکے جھوٹے پروپیگنڈے کی لفظ بہ لفظ تردید کی اور یہ ثابت کردیا کہ اسکا تمام پروپیگنڈہ گمراہ کن تھا ـ اس سے ہم واقف ہیں کہ گذشتہ سترہ اٹھارہ سال سے جب سے کہ پاکستان کا وجود عمل میں آیا اور کشمیر کا جھگڑا کھڑا ہوا اسوقت سے پاکستان کا طرزعمل انتہائی معاندانہ اور انتہائی نفرت انگیز رہا ہے ـ جہانتک اس جنگ کا تعلق ہے چونکہ یہ جنگ بھرپور جنگ تھی اور اس جنگ میں ہمیں جہاں چند

فائدے اور حد نقصانات ہوئے ایک سب سے بڑا فائدہ جو نظر آتا ہے وہ یہ ہیکہ پوری بھارتی قوم ایک مضبوط قوم کی طرح نمودار ہوئی۔ اس میں بھارت کے سارے رہنے والے کوہ ہمالیہ سے کنیا کماری تک اور کشمیر سے کنیا کماری تک رہنے والے خواہ وہ کسی مذہب کے ہوں کوئی زبان بولتے ہوں کسی حصہ میں رہنے ہوں وہ پوری قوم ایک طاقتور قوم ہے۔ دشمن کیسا بھی طاقتور ہو اسکا بھرپور طریقہ سے ہم مقابلہ کرسکتے ہیں۔ اسکو ہم شکست دے سکتے ہیں۔ ان جذبات کا ہم نے بحیثیت ایک مضبوط قوم کے اظہار کیا اور ابھر آئے۔ خصوصاً ہمارے جوان قابل تعریف ہیں جوان تمام مصیبتوں کو اٹھاتے ہوئے ملک کی سالمیت اور حفاظت کیلئے انتہائی جذبہ حب الوطنی کے ساتھ ہمارے ملک کی حفاظت کی اور اسمیں یقیناً ہمارے آندھرا پردیس کے بھی جوان ہیں جو آندھرا پردیس کے مختلف حصوں کے رہنے والے ہیں انھوں نے بھی بڑھ چڑھکر حصہ لیا اور اپنے پاٹریاٹیزم کا مظاہرہ کیا یقیناً وہ قابل تعریف ہیں۔ اسکے ساتھ ساتھ چونکہ ہمکو معلوم ہے ہم اخبارات میں روز دیکھتے رہتے ہیں کہ سیزفائر (Cease Fire) کے باجود وہ واقعاً سیزفائر نہیں ہے بلکہ روزانہ اسکے وائیلیشنس (Violations) ہو رہے ہیں اس لحاظ سے ابھی وہ جنگی ماحول باقی ہے یہ صاف ظاہر ہے اسکے لئے جیسا کہ قرارداد کے تیسرے جزو میں فائد ایوان نے حکومت ہند پر یہ ظاہر کرنے کیلئے تیقن دلایا ہے کہ آندھرا پردیش کی گورنمنٹ دفاعی سرگرمیوں میں حکومت ہند کے ساتھ ہے اور اس جذبہ کے ساتھ ہم پورے آندھرا پردیش کے رہنے والے بلا لحاظ مذہب و ملت یقیناً حکومت کے ساتھ ہیں اور ہمارے ملک کی حفاظت کیلئے اور ایک ایک انچ زمین کی حفاظت کیلئے آخری قطرہ خون بھی بہانے کیلئے تیار ہیں یہ ظاہر کرنے کیلئے یہ قرارداد پیش کیگئی ہے۔ میں عرض کرونگا کہ یہ قرار داد بغیر کسی ترمیم کے جوں کی توں یونانیمسلی منظور فرمائیجائے۔

శ్రీ ఎన్. ప్రసాదరావు — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వేంకటేశ్వర్లుగారు, గోపాలకృష్ణయ్యగారు ప్రవేశపెట్టిన సవరణలనుకూడ ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు పాకిస్థాను మన దేశంమీద దాడిచేసిన సందర్భంలో ఆ దాడిని ఎదుర్కోటానికి మన జవానులు ఎంతో వీరోచితంగా పోరాడటం, అనేకమంది తమ నిండు ప్రాణాలు కోల్పోవటం కూడా జరిగింది. మన దేశ సరిహద్దులను, దేశ సమగ్రతను, మన స్వాతంత్ర్యాన్ని కాపాడు కొనటంలో, మన దేశంయొక్క ఆశయాలను సాధించటంలో మన సైనికులు సాగించిన వీరోచిత పోరాటం తీర్మానంలో వున్నట్లుగా ఇది కలకాలం వుంటుంది. అయితే ఇప్పట్లో మన దేశప్రజలు, మన జవానులు అనేక రూపాల్లో

జరిపిన త్యాగాలు-కొందరు ఆర్థికంగా జరిపి వుండవచ్చు, కొందరు తమ ప్రాణాలు కోల్పోవటంద్వారా జరిపి వుండవచ్చు. ఎన్ని జరిపినప్పటికీ మన దేశానికి ప్రమాదం తొలగిపోయింది, మళ్లీ పాకిస్థానువైపునుండి కాని, చైనా వైపునుండికాని ఎటువంటి ప్రమాదమురాదు అని అనుకోటానికి వీలులేని పరిస్థితిలో మనం వున్నాము. అందుచేత మన దేశాన్ని అభివృద్ధిచేసుకోటానికి ప్రయత్నం చేసుకోవాల్సివున్నప్పటికి మన కొంత బాధ్యతను దేశరక్షణవైపు, దానిని పటిష్టం చేసుకోవటంవైపు మళ్లించటాన్ని మనం అంగీకరించవలసి వస్తున్నది ఇది ఎంతకాలం కొనసాగుతుందో తెలియదు అందుచేత మన దేశానికి వస్తున్న ప్రమాదమునుండి కాపాడుకోవటంలో, మన పొరుగునవున్న దేశాలను మనతోపాటు శాంతియుతంగా జీవించేటట్లు చేయటానికిగాను కొంతవరకు మనకు బాధలు తప్పవని అందరకూ తెలిసిందే అయితే దేశమునకు వస్తున్న ఈ ప్రమాదాన్ని ఎలా ఎదుర్కోవటం అన్న విషయంలో ఒక్క విషయంలో అందరకూ ఏకాభిప్రాయం వుంది మన దేశాన్ని మనమే రక్షించుకోవాలి అన్న దానిలో ఎవరికీ అభ్యంతరంలేదు మన దేశాన్ని ఎవరో వచ్చి రక్షిస్తారనుకోవటం పొరబాటు. ఎవరి దేశాన్ని వారు కాపాడుకోలేకపోతే మరొకరు వచ్చి కాపాడలేరని చరిత్ర చెబుతున్నది, ఇతర దేశాల భూభాగాన్ని ఆక్రమించుకోవాలని మనకు ఏ కోశానా లేదు మన కోర్కె న్యాయసమ్మతమైన దానిని సాధించుకోడానికి మన ప్రజలు, మన జవానులు అందరూ కలిసి సమిష్టిగా త్యాగాలు చేయవలసివుంది. అయితే ఈ సందర్భంలో శాసన సభ్యులుకాని, బయట వారుకాని ఒక అభిప్రాయానికి రాలేనివికూడా కొన్ని వున్నాయి మన దేశ రక్షణ బాధ్యత మనది అనుకొన్నప్పటికీ కూడా మనం ఈ ప్రపంచంలో వున్నాము. ప్రపంచంలో అనేక దేశాలు వున్నాయి. వాటిలో మిత్రుత్వంతో వున్న దేశాలు వున్నాయి, శత్రుత్వంతోవున్న దేశాలు వున్నాయి మన దేశపు విధానం తమకు అనుకూలంగా మళ్లించుకోవాలనే దేశాలుకూడా వున్నాయి అయినా మన దేశాన్ని కాపాడుకోవటంలో, మన దేశ ప్రజలను ఉత్తేజపర్చటానికి, శత్రువుల దోపిడినుండి విముక్తులుగ చేయటానికి, మన జవానులకు కావలసిన రక్షణ సామగ్రిని అందచేయటానికి మనం కష్టపడడంతోపాటు మనం మిత్రదేశాలయొక్క సహాయం తీసుకోవటం కూడ తప్పనిసరిగ అవసరం. పైగా కష్ట కాలంలో మిత్రుల అవసరం ఎల్లప్పుడూ చాలా ఎక్కువగా వుంటుంది అందువల్ల ఎవరు సహాయం చేసినప్పటికీ తీసుకుంటాము అదే విధంగా సోవియట్ యూనియన్ కాని, తూర్పు యూరప్ దేశాలుకాని, ఆశియా ఆఫ్రికా దేశాలుకాని కొందరు సైనికంగా చేయవచ్చు, కొందరు ఆర్థికంగా చేయవచ్చు, కొందరు తటస్థంగా వుండటం ద్వారా చేయవచ్చు కొందరు సాయుధ సామగ్రిద్వారా చేయవచ్చు, కొందరు నైతికంగా చేయవచ్చు, ఏ రూపంలో చేసినా మనకు శత్రువైఖరి తీసుకోకుండా చేసిన సహాయం మనందరకూ మంచిది అలాగే మనకు వ్యతిరేకమైన వైఖరిని అవలంబించిన వారూ వున్నారు. అమెరికావారు, ఇంగ్లండువారు, అదేవిధంగా పాకిస్థాను, చైనా మొదలైన దేశాలవారు—వారి వారి కారణాలు వేరైనప్పటికీ భారత దేశంలో ఏదో రూపంతో వైరాన్ని కలిగివున్నారు. వ్యవ

వున్న చిక్కల్లా శత్రువులెవరో మిత్రులెవరో తెలుసుకోవటమే ఒక శత్రువును సకాలంలో కనిపెట్టకపోతే మనకు పక్కలో బల్లెం మాదిరి తయారవుతుంది. అలాగే సకాలంలో మిత్రునికూడ సక్రమంగా అర్థం చేసుకొని సహాయం తీసుకోలేకపోతే మన దేశాన్ని బలపర్చుకోలేకపోతాము అవతలి పక్షంలో మాట్లాడిన వారియు, ప్రతిపక్షంలో కొందరు మాట్లాడినవారియు ధోరణిని అర్థం చేసుకొంటే స్పష్టమైన దానిని అర్థం చేసుకొనటంలో తికమక పడుతున్నట్లు అర్థమవుతున్నది కొందరు రాజకీయంగా వారి వారికి వుండే అభిమానాలబట్టి అర్థం చేసుకోలేక పోవచ్చు. కొందరు ఇతర కారణాలవల్ల అర్థం చేసుకోలేక పోవచ్చు. అయితే ఈ సమయంలో మనకు ఎవరైతే అన్యాయం చేశారో వారిని ఖండించటంలో కాంగ్రెసు పార్టిలోనీ పాలకవర్గంలోని వారికి ఎందుకు సంకోచం వుండాలో అర్థం కావటంలేదు. అదే విధంగా మనకు అనుకూలంగావున్న వారి యొక్క సహాయాన్నిగురించి అంగీకరించటంలో ఎందుకు వెనుకాడాలో, దానిని నిస్సంకోచంగా ఎందుకు అంగీకరించకూడదో అర్థం కావటంలేదు. ఈ విషయాన్ని అంగీకరించి తీర్మానాన్ని ఆ రూపంలో ఆమోదిస్తే ఎక్కువ ఉపయుక్తంగా వుంటుందని భావిస్తున్నాను

*Sri C D Naidu* —Mr Speaker, Sir, I whole-heartedly support the resolution moved by the Chief Minister For our sake, and for the sake of the freedom of our country and to protect the democratic principles that exist in our country many Jawans and many officers have sacrificed their lives in the recent struggle with Pakistan To them we pay our homage and the whole nation will follow them and they now occupy a prominent position in the modern Indian history. The Indian Jawan to-day is the light of our country, he inspires the hidden patriotism in us and during the struggle in those 30 or 35 days the hidden patriotism in our country from all parts of the country from every man, woman and child of this country is stimulated and our oneness and solidarity was exhibited not only to Pakistan but to the rest of the whole world What we are seeming to lose all these years was regained and we have attained what is called international status by exhibiting our oneness and solidarity, and the bravery and chivalry and the valour exhibited in the recent conflict by our Jawans. We are all proud of them With regard to the amendment and in addition to the amendment, I would only mention one word After all the country is facing a very serious situation and we are still in that serious situation and it is a matter relating to the foreign affairs of our country. At this juncture every word and every step we take and every word we use in an official resolution must be carefully chosen- We must proceed with care and caution The efore it is now a dilemma for us whether to mention our gratitude or thanks to some countries of the world or not In such a situation it is better to avoid mentioning any such additions, but if we are very anxious to express our gratitude and thanks, we may express that we are grateful and thankful to all the nations that have extended their help in the struggle to us We all know history repeatedly reminds us that due to certain circumstances in 1947 the country was divided though we never

relished it, but still we do not have ambition or avarice or prejudice against Pakistan but circumstances have been such that recently on October, 24th 1947 there was aggression by Pakistan on Jammu and Kashmir Then the Maharaja appealed to India and then on 26th October we sent our troops and helped that Maharaja, there was an agreement, clear-cut agreement It has got a legal binding, the world knows it, the Security Council to-day also knows that But I am sorry I am constrained to-remark that the political international standard is so low that they are not able to say which is right and which is wrong and who is right and who is wrong, who is the aggressor and who is not, who is defending his own country That is the political international standard to-day For that every Indian is feeling sorry, every Indian is very unhappy about it Therefore indirectly every Indian expresses to the world that there must be a world organisation like U N A. responsible body like the Security Council shoud be able to decide a small issue, a meagre dispute between two nations like India and Pakistan Therefore in these circumstances we are very unhappy that this struggle still exists between Pakistan and India Therefore we have to be very careful even in future Therefore all our leaders and political parties in our country, irrespective of their ideologies are appealing to the people and we are responding to the appeal by way of sacrifices and donations, every section of the people and every class of the society in India is contributing to the national development and to the national defence.

At this juncture I have to mention that it is very essential also, in addition to our defence efforts, we must develop our economic tendencies All these past 18 years we have been developing due to various causes-political or otherwise a sort of theoretical planning, resulting in wastage and all that Therefore it is up to us when we have oneness and unanimity that we must realise and visualise our defects and make this planning also practical so that it will bear fruits and give us some economic returns

శ్రీ టి. కె ఆర్. శర్మ :— అధ్యక్షా ! ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిగారి అభిప్రాయాలు చాలా సమంజసంగా వున్నాయి. కాని యిందులో మొన్న జరిగిన సంఘర్షణగాని, అంతకు ముందు చైనాతో జరిగిన సంఘర్షణగాని మనకు ఒక విషయం వ్యక్తపరిచింది. అది ఏమిటంటే భారత దేశాన్ని పాలించేవారు తమబాధ్యతలను సక్రమంగా నిర్వహించ లేక పోవడం; దానితో ఏర్పడిన పరిస్థితులు, ఈనాడు మనకు కలిగిన రాజకీయ విధానాలలోని లోపాలన్నిటినీ, దానివల్ల కలిగిన పరిణామాలను, అందువల్ల ఏర్పడిన ఒక చిన్న పరిస్థితిని, ఈనాడు మన సైనికులు ఈ యుద్ధంలో పోట్లాడి మన గౌరవాన్ని మర్యాదను పెంచినారనే ఒక ముఖ్యమైన విషయం—యివన్నీ నిరూపింప బడినాయి. రాజకీయ విధానాలు పరిపాలనా వ్యవస్థలోనూ యుద్ధ పరిస్థితులు ఏర్పడినప్పుడు యుద్ధ తంత్రాలకు ఆటంకంగా వుంటూ వచ్చాయన్న విషయాన్ని మనం దృష్టిలో వుంచుకోవాలి. అప్పుడు చైనాతో యుద్ధం జరిగిన సందర్భంలోనూ, మొన్న పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధం సందర్భంలోనూ అదే జరిగింది 1952 నుంచి వాళ్లు

Borders లో యుద్ధ ప్రయత్నాలు జరుపుతున్నట్లు తెలుసు. అయినా మనం జాగ్రత్తలు తీసుకోలేదు మొన్న సెప్టెంబరు ఒకటవ తేదీన పాకిస్తాన్ మనమీద చాంబ్ జోరి సెక్టరులో దండయాత్ర ప్రారంభించిననాడు తక్షణం మనం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని వున్నట్లయితే యుద్ధం యిన్నాళ్లు జరిగి వుండేది కాదు. యుద్ధం ఈ పరిస్థితుల్లో వుండేది కాదు, ఇంతనష్టం మనకు కలిగి వుండేది కాదు అనేవిషయాన్ని గుర్తుంచుకోవాలి. ఇదినేను ఎందుకు చెబుతున్నానంటే ఒకటవ తేదీన చాంబ్ జోరి రంగంలో పాకిస్తాన్ దండయాత్ర జరిపితే 6 వ తేదీ సాయంత్రం వరకూ మనం లాహోర్, సియాల్ కోట్ రంగాలలో ప్రవేశించడానికి పూనుకోక పోవడం అనేది మన మిలిటరీ తంత్రానికీ రాజకీయాలకు మధ్యవచ్చిన సంఘర్షణ ద్వారా కలిగిన ఒక అవాంతర పరిస్థితి. ఆ పరిస్థితి ద్వారా మనకు యింతనష్టం కలిగింది అనేవిషయం కూడా దృష్టిలో వుంచుకోవాలి అటువంటి పరిస్థితులలో మన సైనికులు చేసిన చర్యలూ చాలా ప్రశంసింప దగినవే. కాని ప్రశంసించే విషయంలో కూడ ఒక హద్దు వుండాలని నేను మనవిచేస్తున్నాను. 'అతి సర్వత్ర వర్జయేత్' అన్నారు ఈ civil receptions సందర్భంలో కొన్ని చెప్పరాని విషయాలను కూడా ఈ సైనికులు చెబుతున్నారు. కనుక సైనికులకు వుండే discipline కు లోపం కలిగే విధంగా మాత్రం మనం ఏమీ చేయకూడదు. వారుచేసిన ఘన కార్యాలను మనం పొగడవలసిందే, మెచ్చుకోవలసిందే, కాని అది అతిగా చేయడం వల్ల కొన్ని ప్రమాదాలకు దారి తీస్తుందనే విషయం గుర్తుంచుకోవాలి. తరువాత మరో విషయం ఏమిటంటె ఈనాడు వున్నటువంటి పరిస్థితి యిప్పట్లో నిలిచిపోయేది కాదు ఇది దేశంలో కొంతకాలం పాటు వుండేటటువంటి తీవ్రమైన ఆందోళనకరమైన పరిస్థితి, ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే దేశంలోవున్న అన్ని వర్గాలు, అన్ని పక్షాలు ప్రజలందరియొక్క సహకారాన్ని సమీకరించి, దాన్ని ఒక రాస్తాలో తీసుకపోయే పద్ధతిలో నడుచుకోవలసిన బాధ్యత ప్రభుత్వాన్ని నడిపించే పక్షంమీదవుంది ఇది దృష్టిలో వుంచుకొని, ప్రజలు చూపించే సహకారాన్ని, ప్రతి పక్షాలు అందిచే సహకారాన్ని ప్రభుత్వం చూరగొనె విధంగా కార్యక్రమాన్ని రూపొందించు కోవాలని మనవిచేస్తూ ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను

శ్రీ బి. శ్రీకృష్ణ — అధ్యక్షా, మన జవానులకు వారి త్యాగాలను ప్రశంసిస్తూ తెచ్చిన ఈ తీర్మానంలో కొన్ని యితర విషయాలను కూడా మనం ఉల్లేఖించాం. మన అనుభవంలో భవిష్యత్తుకూడా మనకు మార్గదర్శకంగా వుండాలి. యిలాంటి క్లిష్టపరిస్థితులను ఎదుర్కోవలసివచ్చినపుడు దేశం యేయే జాగ్రత్తలు వహించాలో మనకు 23 రోజులలో వచ్చినటువంటి అనుభవం చాలాగొప్ప అనుభవం ఎవరుదాడి చేశారంటే పాకిస్తాన్ మనమీద దాడిచేసింది, మరి పాకిస్తాన్ మనమీద దాడిచేసేటటువంటి శక్తి ఎంతో అనేది ఆలోచిస్తే దానివెనకవున్న శక్తి ఏమిటో మనకు అర్థం అయింది, యిప్పుడు ఆయుధాలన్ని అమెరికావే. మరి వెనుక రాజకీయనైతిక బలంయిచ్చింది ఇగ్లండు, ఒకప్పుడు వీళ్ళంతాకలిసి

కమ్యూనిస్టు దేశాలమీద పోట్లాడిపోతారు అనుకున్నారు కాని యిప్పుడు మన మీదకువచ్చింది, మరి ఏమిచేస్తారు చేయలేకపోయారు అనేటటువంటి సంతృప్తి పడితే ప్రమాదంవుంది, వాళ్ళు నిజంగా ఆయుధాలుయిచ్చింది చైనామీదకు అయితే పేటాన్‌టాంకులు చైనామీదకు, రష్యామీదకుపోవు. వాళ్ళు యిచ్చిన ఆయుధ సంపత్తి అంతా అటుఅని అనుకుంటే ఈ వేళ యుద్ధంలో బయటపడ్డ కొన్ని ఆయుధాలుచూస్తే, కాదుఅది pre-planned చాలా దీర్ఘకాలంగా సమాయత్తంచేసినదని స్పష్టంగా ఈ యుద్ధంలో అర్థం అయింది, లాహోరు ప్రక్కన సర్గోదా విమానాశ్రయం ఎవరి మీదకుకట్టారండి ? యితర విమానాశ్రయాలకు వుండేటటువంటి రోడ్డు మందంకన్నా 6 రెట్లు మందంతో సిమ్మెంటు కాంక్రీటుతో ఎవరి కోసం కట్టారండి ఈ సర్గోదా విమానాశ్రయం, లాహోరు ప్రక్కనవున్న యిచ్చోగిల్ కాలువను 100 మీటర్లు వెడల్పుపెట్టి సిమ్మెంటు కాంక్రీటుచేసి దానికి underground లారీలు జీపులు పోయేటటువంటి త్రోవలుపెట్టి మనవైపు ఎత్తు తక్కువపెట్టి ఆవైపు కాలువగట్టు ఎత్తు ఎక్కువపెట్టి అవతలిఒడ్డున pinboxes పెట్టి మనసైన్యం అక్కడికివెళ్ళేటప్పటికల్లా మాడువగిలేటటువంటి యేర్పాట్లు అయిచ్చోగిల్ కాలువ ఎవరివల్ల, ఎవరిడబ్బువల్ల ఎన్ని సంవత్సరాలు ప్రయత్నంచేసి మనకు 16 మైళ్ళ దూరంలో కట్టగలిగారండి ? కాబట్టి ఎవరిమీద prepare అయ్యారు, ఈ preparation దేనికి ? కాబట్టి మనం ఎంత జాగ్రత్తలోవుండా లనేటటువంటి విషయం మాత్రం మనం కొంచెం జాగ్రత్తవహించిన అది భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతుంది, ఎవరివల్ల జవాన్లు చచ్చిపోతున్నారు ? ఎవరివల్ల ప్రాణత్యాగం అయింది ? మన అమృతసర్, జలంధర్ పట్టణాలపై ఎవరివల్ల బాంబింగ్ జరిగింది ? ఎవరి విమానాలువచ్చి పడ్డాయని పరిశీలించినట్లయితే కొంచెం యిది ఒక pre-planned, చాలా దీర్ఘకాలం కుట్ర అని అర్థం అవుతుంది. భారతదేశం దాని విధానాలను లొంగగొట్టే ప్రయత్నం చెబితే వినే మనిషికాబట్టి చేశారు, చెప్పడానికి కొంచెం వెనకాడుతున్నా విసడంలేదు కాబట్టి మరి మిలిటరీ కూటములలో లేము తటస్థ విదేశాంగ విధానం అమలు జరుపుతున్నాం, వియత్నాంలో వారు తప్పుచేస్తే ఖండించాం కాబట్టి మనల్ని లొంగగొట్టడానికి చేసిన కుట్రలో ఒక భాగంఅని గమనిస్తే మనం ఒక రకంగా మన జవాన్లకు యిటువంటి త్యాగాలు [illegible]కూడా అనవసరమైనటువంటి త్యాగాలకు బలిచేయనటువంటి పరిస్థితుల్లో మనం కొన్ని జాగ్రత్తలు వహిస్తాము అనేటటువంటిది ముఖ్యమైనది, మరి చైనా గురించిచెప్పాలి, అమెరికన్ పేటాన్‌టాంకులు, Saberjets, F 104 Super sonic విమానాలు మనమీద దాడిచేస్తుంటే, సామ్రాజ్యవాదుల కుట్ర భారతదేశంమీద జరుగుతుంటే ఒకఅలీన విదేశాంగవిధానం, సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా, మిలిటరీకూటమికి వ్యతిరేకంగా వున్నటువంటి భారతదేశంమీద దాడిచేస్తుంటే చైనా కమ్యూనిస్టుదేశం అని చెప్పి రెండో వైపున అమెరికాతోడ్పడుతుంటే యింత అవకాశవాదులు, జాతీయ దురహంకార విధానంతో మనకు గొర్రెలకు, మేకలకు వివాదం పెట్టుకుని చేసినటువంటి కొచ్చరిక చాలాతప్పు అని ఖండించాం, భారత కమ్యూనిస్టుపార్టీ ఖండించింది, భారతదేశం ఖండించింది,

అది కూడా మన దృష్టిలో వుంచుకోవాలి. ఇలాంటి పరిస్థితులలో మన దేశాన్ని రక్షించింది ఎవరు ? ఈ యుద్ధంలో ఇండియన్ oil Company నూనె, Soviet Russia నుంచి వచ్చిన నూనె తప్పితే ESSO, CALTEX, Burma Shell నూనెను వాడవద్దని మిలిటరీ instruction ఎందుకు యిచ్చారండి, ఫ్రెంచి విమానం తెచ్చి ఉపయోగిస్తుంటే ఆ విమానాలు సరిగ్గా పనిచేయలేకపోతే ఫ్రెంచి experts వచ్చి మా engine లో ఏమీ లోపంలేదు, యీ నూనె adulterate అయింది దాంట్లో sulphur కలిసింది అని చెప్పి report యిస్తే తరువాత instructions యిచ్చారు. ఎవరు చేశారండి ఈ కుట్ర మన దేశంలో టీ తోటలు పెట్టి మన భూమిని మన labour ను exploit చేసి లాభాలను పట్టుకుపోతే ఆ టీ యజమానులు యిద్దరు యీ వేళ మన రహస్యాలను శత్రువులకు అందించే వారు ఎవరండి ? ఇంగ్లీషు వ్యాపారస్తులు, అస్సాం టీ gardens లో వచ్చేటటువంటి ప్రమాదాలను దృష్టిలో పెట్టుకోకపోతే భవిష్యత్తులో దేశానికి ప్రమాదం వుందని వ్యక్తం చేయడానికి మాత్రం యిక్కడ మేము చెప్పాము తప్ప యింకొకటి కాదు. ఇదే సందర్భంలో political గా మనకు అనేక సందర్భాలలో U N O లో ప్రతి అడుగడుగునా సామ్రాజ్యవాదులు వేసేటటువంటి కుట్రను భగ్నం చేస్తూ తన వీటో power తో మనకు సహాయం చేసిన వాళ్ళకు కృతజ్ఞత తెలుపవలసి వుంది కాబట్టి మేము దాన్ని ప్రతిపాదించడం జరిగింది. మనకు జమ్మూకు 8, 9 మైళ్ళు ఎచ్చేవరకు నోరు ఎత్తలేదు కాని మనం సియాల్‌కోట రంగంలో defence కోసం మనం ఎదురు దాడి చేసి సరిహద్దుదాటేప్పటికి ఇండియా దురాక్రమణ చేసింది అంటూ అంటాడు బ్రిటిషు Prime Minister యిది ఎక్కడనీతి. ఆపదలో మనకు నష్టం కలిగించి, Common Wealth లో వుండి మన వాదనను నీరు కార్చి, ప్రపంచం మొత్తం మీద మనకు దెబ్బ కొట్టేటటువంటి వైఖరి తీసుకున్నప్పుడు దానిని కొంచెం మనస్సులో పెట్టుకోమని తప్ప ఈ తీర్మానంలో పెట్టాలని కాదు. భవిష్యత్తులో, మన జవాన్లు చేసినటువంటి త్యాగాలు అన్నింటిని దృష్టిలో పెట్టుకోడానికి చెప్పినటువంటి విషయాలు, తరువాత మన దేశరక్షణకు ప్రధాన కారణాలు వున్నాయి, మొట్ట మొదటిది తీవ్రమైనటువంటి పెద్ద ఆయుధ సంపత్తితో వచ్చినటువంటి దేశాన్ని ఢీకొన్నటువంటి మన జవాన్లు చేసినటువంటి త్యాగాలను దేశభక్తిని శ్లాఘించాలి. మన నాట్ విమానాలు, మన hand grenades తో ప్రాణాలకు తెగించి మన జవాన్లు officers వీరోచితమైన పోరాటాలు చేశారని చెప్పారు, దాన్ని మనం మొట్ట మొదట ప్రశంసించాలి. నిన్న యిచ్చిన సన్మానంలో మరల పాకిస్తాన్ వాళ్ళు ఎప్పుడు వస్తారు అని కూర్చున్నాం మా త్యాగాలు చూపించడానికి అని అన్నాడు మన పోతరాజు, అలాంటి పనులను మనం ప్రశంసించాలి. రెండవది మన దేశంలో మనం ఉత్పత్తి చేసినటువంటి రక్షణ పరిశ్రమలను మరిచి పోకూడదు. ఇదివరకు కృష్ణమీనన్ రక్షణ మంత్రిగా వున్నప్పుడు రక్షణ పరిశ్రమల నిర్మాణానికి ప్రత్యేకంగా కేటాయించాలంటే దాన్ని వ్యతిరేకించి కృష్ణమీనన్‌కు వ్యతిరేకంగా పార్లమెంటులో వాదించి

నటువంటి వాదనలు వున్నాయి. వాటిని ఆత్మపరిశీలన చేసుకోవాలి ఈ వేళ బలపరిస్తే కాదు, ఆ నాడు వాళ్ళను ధిక్కరించి బెంగుళూరులో టాంకులుగాని, యితర చోట్ల నాట్స్ గాని ఉత్పత్తి చేసినటువంటివి ఈ వేళ మనల్ని కాపాడినవి మన రక్షణ పరిశ్రమలను మనం అభివృద్ధి చేసుకోడానికి యితరుల మీద ఆధారపడకుండా self-reliance గా potential defence పెంచడానికి చేసినటువంటి ప్రయత్నం రెండోది. దాన్నికూడా మరచిపోకూడదు, మూడవది మన national unity. ఎన్ని భేదాభిప్రాయాలువున్నా మతంకాని ప్రాంతీయము కాని లేకుండా దేశరక్షణ కోసం జాతీయ సమైక్యత, నాల్గవది మనకు ఆపదలో ఆదుకున్నటువంటి వాళ్ళను కూడా మరచి పోకూడదు. ఈ 4 factors మన దేశాన్ని రక్షించడంలో మనం ఎప్పుడు మరచిపోకూడదు. మనకు ఆపదలో సహాయం చేయడానికి సిద్ధంగా వున్నప్పుడు సహాయం తీసుకోవాలని, రాజకీయంగా, నైతికంగా మిలిటరీ రీత్యా, ఆర్థికంగా మనం స్వయం సిద్ధంగా నిలబడేటటువంటి ప్రయత్నం మీద, మనకు సహాయ పడేటటువంటి సహాయాన్ని అభ్యర్థిస్తూ దాన్ని వ్యతిరేకించేటటువంటి వారిని ఖండిస్తూ చేసేటటువంటి ప్రయత్నం మీద మనం వుండాలి. ఈ నాల్గు మరచిపోకుండా మన దృష్టిలో వుంచుకోడానికి ఈ తీర్మానంలో పెట్టడం జరిగింది. ఇంకో విషయం ఏమిటి అంటే యీ వేళ ఆహార స్వయంపోషకత్వంలో సంవత్సరానికి గాక నెలనెలకు నేను contract యిస్తానన్నప్పుడు శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రిగారు నేను ఆకలితో చస్తానుగాని డాలర్లకు నా దేశాన్ని తాకట్టు పెట్టనని చెప్పారు, అలాంటి దాన్ని దృష్టిలో పెట్టుకొని మిలిటరీ రీత్యా మన కాళ్ళ మీద మనం నిలబడే టటువంటి పద్ధతిలో వ్యవహరిస్తూ వుండటం, మన జవాన్లు చేసిన త్యాగాలను మనం దృష్టిలో పెట్టుకోవడం లేక రక్షణ పరిశ్రమలను, జాతీయ సమైక్యతను పెంపొందించుకోవలసిన కృషి చేయవలసి వుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — అధ్యక్షా, అధికార తీర్మానంగా ప్రవేశ పెట్టబడినటువంటి ఈ తీర్మానానికి గౌరవ సభ్యులందరు సంపూర్ణమైనటువంటి బలం యిచ్చినందుకు కృతజ్ఞతను తెలుపుచున్నాను. నిజంగా ఏదైన చర్చ సందర్భం వచ్చినప్పుడు సహజంగా కొన్ని దేశాల యొక్క foreign policy కి సంబంధించినటువంటి విషయాలు మన శాసనసభ అధికారాలలో లేకపోయి నప్పటికీ స్నేహితులు వారి వారి యొక్క దృక్పథాలను అనుసరించి కొన్ని మాటలు చెప్పడంలో కూడా తప్పు ఏమీ లేదు. ఇది ఒక foreign policy debate లాగా వచ్చింది. ఏమైన మనం ఒక సంగతి జ్ఞాపకం వుంచుకోవాలి. జవానులను congratulate చేయడమేగాక ముఖ్యమైనటువంటి విషయం ఏది అయితే సంపూర్ణమైనటువంటి ఐక్యత దేశం ప్రదర్శించిందో అది army కి చాలా బలం, కాబట్టి మనం ఎట్టి పరిస్థితులలోనైనా ఐక్యతను, సామరస్యాన్ని మనం కాపాడుకుంటూ పెంపొందించుకుంటూ ఆర్థిక సంపదను ఎక్కువ చేసుకుంటూ వుండాలనేదే తప్ప యింకొక మార్గం లేదు. This is a difficult world. ఈ ప్రపంచంలో ఇందులో ప్రతి ఒక్కరూ మనం చూసేటటువంటి దృష్టితో

దృక్పథంతోనే చూస్తారు, చూడవలెనని ఆశపడడం కూడా పొరపాటు. వాళ్ళ యొక్క strategy ని global s rategy ని వాళ్ళ దేశంయొక్క పరిస్థితులను వాళ్ళయొక్క ambitions కు అనేక రకాలుగా అనుగుణ్యంగా వుంటుంది కాబట్టి మనం మన attitude ను లేకపోతే మనం తీసుకునేటటువంటి చర్యలను సంపూర్ణంగా బలపర్చక పోయినంతమాత్రాన మనం other aspects కు పోయి ఖండించడం కూడా మన దేశానికి మంచిది కాదనే నా భావం యిక్కడ కృష్ణగారు చెప్పినట్టు యితర స్నేహితులు చెప్పినట్టు పాకిస్తాన్ దేశాన్ని ఎందుకు బలపరిచినారు? యింకొకరికోసము, మనకోసము బ్రిటిష్ ప్రధాని ఏమిచెప్పినారు? వారి పత్రికలు ఏమి చెప్పినవి? యితరులు తీసుకునేటటువంటి attitude ఏమిటి? యివన్ని గుర్తుకు రాకుండా వుంటాయి లేకపోతే మరచిపోతారు అని అనుకోవడం పొరపాటు. అవన్నీ గుర్తులో వుంటాయి, గమనంలో ఉంటాయి There are all lessons, Sir ఈ సందర్భంలో యెవరు యేమిచేసినారు? Who is a friend in need? Who is not a friend in need? what attitude did they take అనేవి మరచిపోము అంతమాత్రాన మనం ఒకరిని condemn చేయడం కాని లేదు. అందులో దేశంలో వున్నటువంటి పరిస్థితులకు, మన కార్యక్రమాలకు భంగం కలుగకుండా ప్రదర్శించాలి తప్ప, వారినీ వీరినీ condemn చేయకూడదని నాభావం. మీకు తెలియనిదికాదు. మొదట నేను మనవి చేసినట్లు attitudes వుంటాయి ఎప్పటికప్పుడు గమనించుకొంటూ, దేశ పరిస్థితులను అర్థం చేసుకొని ఆమాదిరిగా పోతూవుండాలి. అయితే fundamental fact, nation యొక్క honour కానివ్వండి, integrity కానటువంటివి compromise చేసుకొంటూ మనం నడుచుకోవాలి యీ ప్రపంచములో. ఈ సందర్భంలో ముఖ్యంగా పేర్కొన్నది మన సాధనసంపత్తి. అంతా ప్రధానమంత్రిగారికి యిస్తామని చెప్పాము. దాని అర్థం మనం గుర్తుంచుకోవాలి. ఎంత military preparedness for defence దేశంలో వున్నప్పటికీ, economy కి, economic growth కి disturbance లేకుండా చేసుకోవలసిన బాధ్యతవుంది ఇతరులిచ్చే సహాయంతోపాటు మనపై ప్రత్యేకంగా పూర్తి బాధ్యత వుందనేది కూడా జ్ఞాపకం వుంచుకోవాలి. కేవలం ఉపన్యాసాలు చేసినంతమాత్రం చేత గాని, లేకపోతే ధైర్యసాహసాలు ప్రదర్శించినంత మాత్రంచేతగాని సరిపోదు. Economy ని అంతా కలిసి ఆలోచించుకొని strengthen చేయడానికి దేశంలో విపరీత పరిస్థితులు రాకుండా చేసుకొనడానికి ప్రయత్నం చేస్తాము దానిపై strength of the country or the state will depend. దేశంలో Industrial truce వుండాలి. Managements సక్రమంగా ప్రవర్తించాలి, చీటికి, మాటికి లాభం రాలేదు, నష్టం వచ్చింది కనుక మూసివేస్తానంటే అది పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. దేశంలో Industrial truce maintain చేసుకోవాలన్నప్పుడు, మంచి relations maintain చేసుకోవాలన్నప్పుడు workers, management పరిస్థితులను అవగాహన చేసుకొని దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలి తప్ప యింకో రకంగా చేస్తే అది ప్రమాదానికి దారి తీస్తుంది. నేను ప్రత్యేకంగా ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను.

మనం శాయ శక్తులా కృషి చేయాలి ఉత్పత్తిని పెంచాలి వర్షాభావం వల్ల కలిగిన విపరీత పరిస్థితులకు, అందులో మనకున్నంత తిండిలో maximum efforts in the shape of production చేయాలి. దానికి అందరి సహకారం కావాలి. ఈ సందర్భంలో Collec ion అనేది మొదలుపెడితే, చిన్నలు, పెద్దలు అందరూ కూడా voluntary గా contribute చేస్తున్నారు. ఇంక gold bonds ప్రత్యేకత చెప్పనవసరం లేదు ఇవన్నీ మనం చూసినప్పుడు, యీ తీర్మానాన్ని మనం మనస్ఫూర్తిగా బలపరచినట్లు అవుతుంది Jawans ను మనం తప్పకుండా congratulate చేయాలి వారి వెనుక మనమందరం మున్నామని చెప్పి వారికి ఉత్సాహం కలిగించాలి ఇంకా యెక్కువ ధైర్య సాహసాలు అవసరమైనపుడు ప్రదర్శించాలని ప్రోత్సహించాలి ఈ e onomy ని, ఈ పరిస్థితులను strengthen చేసుకొంటేనే తప్ప మనం వారికి సహాయం చేసినవారము కామని చెబుతున్నాను. Last sentence లో ఏవైతే దేశాన్ని బలపరిచే కార్యక్రమాలలో in addition to unity and int grity, అది చాలా ముఖ్యమని చెప్పి ప్రత్యేకంగా గౌరవ సభ్యులందరూ శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ సందర్భములో ప్రభుత్వానికి సంబంధించినంతవరకు గౌరవ సభ్యుల సలహా తీసుకోడానికి, వారిని సంప్రదించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవి చేస్తున్నాను. ఇది National praoblem కనుక అందరి సహకారం తీసుకోవాలి. ఈ తీర్మానాన్ని అందరూ చక్కగా బలపరచినందుకు, వారందరికి కృతజ్ఞత చెపుతూ శెలవు తీసుకొంటున్నాను. I request all my friends to withdraw all the amendments.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు .— అధ్యక్షా, House లో జరిగిన ఉపన్యాసాల తరువాత, వాటి విశిష్టతను గుర్తించి, యిచ్చినటువంటి amendments ను w thdraw చేస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ సందర్భంలో నేనుకూడ నా amendment ను pres చేయడం లేదు. ఇంకోసారి చూసుకొందాము.

( The amendments were by leave of the House withdrawn )

*Mr Speaker* —Hon'ble Members, I heartily endorse the sentiments expressed by the Chief Minister, other Leaders of the Parties, various other Members on the main resolution With regard to the sentiments expressed by the other Members, I do not propose to say anything about it We are performing the very sacred duty of paying homage to those martyrs who had laid down their lives for the cause of the country and set an example for the people to follow in their footsteps The present generation and the future generations will always remember their services to our country with gratitude and memory By their heroic deeds and valour and duties perhaps they have created a glorious chapter in the history of our country. It is only this morning I heard the Radio that Pakistan National Assembly has sanctioned Rs 150 crores of budget towards military expenditure That only shows that they are again preparing themselves for another major onslaught. I need not stress the importance

of eternal vigilence on the part of the Nation and the people I do not propose to make a lengthy speech While pledging our support to our Prime Minister for the defence of our freedom and integrity, I would only say that let the world and all the Nations which are supporting Pakistan or China know that this Nation of ours is prepared to fight to the last man in the defence and integrity and freedom of our country and that we will not part with an inch of our soil at the cost of our prestige, dignity and honour

Now, before we pass this resolution I would request the hon Members to stand in their seats and observe two minutes silence as a mark of respect to those who have laid down their lives for our country

*(All the Members Stood in Silence for Two Minutes)*

Mr Speaker :— The question is —

"This House condemns the naked and wanton aggression committed by Pakistan on India in August-September, 1965, in a b d to annex by force the State of Jammu and Kashmir which is an integral part of the Indian Union The spontaneous unity exhibited by the people of India in order to meet the designs of the aggressor will ever remain a glorious chapter of National Solidarity in the history of the Country.

This House places on record its deep sense of appreciation and gratitude to the Armed Forces of India who demonstrated the acme of skill, bravery, sacrifice and patriotism in the confrontation where our cherished democtratic way of life, sovereignty and territorial integrity were at stake To all the jawans who laid down their lives at the altar of freedom, this House pays its Homage They are the pride of the Nation and their name and example shall ever remain immortal

While there is an uneasy cease-fire along the Indo-Pak Western Border, the continued aggressive postures of Pakistan, coupled with the provocative attitude of China, clearly indicate that the clouds of armed conflict are still hovering as ominously as ever This House therefore pleadges the support of the people and the Government of Andhra Pradesh to the Prime Minister of India in the task of repelling the aggressor and defending the Country's territorial integrity."

The Resolution was adopted unanimously.

The House then adjourned till Half Past Eight of the clock on Wednesday, the 24th November 1965.

